ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విశాఖపట్నం

16

మంగళవారం 2 జనవరి 2018

నేటి నుంచే జన్మభూమి

జన్మభూమి - మా ఊరు

సాధించిన ప్రగతి, లక్ష్యాలపై గ్రామ సభల్లో చర్చ



- 30 వేల మందికి పింఛన్లు
- 32 వేల మందికి రేషన్ కార్డులు
- 10.5 లక్షల మందికి చంద్రన్న సంక్రాంతి కానుకలు
- అర్హులకు అక్కడికక్కడే ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు



నక్కపల్లిలో జన్మభూమి సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రారంభం కానున్నది. సంక్రాంతి పెద్ద పండుగ అయితే 11 రోజులు సాగే అతి పెద్ద పండుగ జన్మభూమి అని సీఎం చంద్రబాబునాయుడు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాల నిర్వహణకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ సృజన ఆధ్వర్యంలో పక్కాగా ఏర్పాట్లు పూర్తిచేశారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్ని మండలాల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జన్మభూమిలో ప్రతిఒక్కరూ పాల్గొనేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులను సభలకు ఆహ్వానిం చాలని సూచించారు.

జన్మభూమి-మావూరు ... మిగతా 6వ పేజీలో

- సమస్యలపై వినతుల స్వీకారం
- అందరూ భాగస్వాములు కావాలి
- అధికారులు, జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపు

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

- జమాదులపాలెంలో షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన పూరిపాక
- మంటల్లో వృద్ధురాలు సజీవదహనం
- గరుడగూడలో కరెంట్ షాక్‌తో గిరిజనుడి మృతి 10



మృతిచెందిన వంతల మోహనరావు

అనకాపల్లిలో అగ్ని ప్రమాదం

- కూరగాయల మార్కెట్ సమీపంలో ఏడు షాపులు ఆహుతి
- రూ.10 లక్షల ఆస్తి నష్టం 10



కాలిపోయిన దుకాణాలు

రూ.12 కోట్లు తాగేశారు

మద్యం అమ్మకాలకు న్యూ ఇయర్ కిక్



- డిసెంబర్ 31న రికార్డు స్థాయిలో విక్రయాలు
- ఒక్కరోజే సుమారు రూ.12 కోట్ల అమ్మకం
- సాధారణ రోజుల్లో కంటే రెండు రెట్లు ఎక్కువ

జిల్లాలో మందుబాబులు కొత్తసంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి పార్టీల పేరుతో సుమారు రూ.12 కోట్ల విలువైన మద్యం తాగేశారు. సాధారణ రోజులతో పోల్చితే ఈ ఏడాది డిసెంబర్ 31 రాత్రి విక్రయాలు దాదాపు రెండు రెట్లు ఎక్కువని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. 6

పర్యాటక ప్రదేశాలకు.. ప్లాస్టిక్ ముప్పు

సందర్శనీయ ప్రాంతాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం

- ఎక్కడపడితే అక్కడ కుప్పలుతెప్పలుగా వ్యర్థాలు

ఆంధ్రజ్యోతి పరిశీలన



అరకులోయలో మెయిన్‌రోడ్డు పక్కనే కొండలా పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు



లంబసింగి అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద రోడ్డు పక్కన చెత్తాచెదారం

- కాలుష్య కాసారంగా మారుతున్న వైనం
- ప్లాస్టిక్ వ్యర్థాలతో పంట పొలాలు నిర్జీవంగా మారే ప్రమాదం
- ఆహార వ్యర్థాలతో పశువులకూ ముప్పు
- శ్రుతిమించుతున్న మందుబాబుల ఆగడాలు
- బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం.... అక్కడే సీసాలు పారవేత
- అధ్వానంగా తయారవున్న పర్యాటక ప్రదేశాలు
- పట్టించుకోని పర్యాటకులు, అవగాహన కల్పించని అధికారులు
- నివారణ చర్యలు చేపట్టకపోతే పరిస్థితి విషమించే అవకాశం
- సీపీవోల ఏర్పాటుతో సమస్యలకు పరిష్కారం
- స్థానిక గిరిజన యువతకు ఉపాధి సదుపాయం

... సెంటర్‌స్ప్రెడ్‌లో

స్ఫూర్తి



బోధిస్తున్న చినదేముడు

విశ్రాంతి ఉపాధ్యాయుడి ఔదార్యం

- జన్మభూమి రుణం తీర్చుకుంటున్న చినదేముడు
- కొత్తపెంట పాఠశాలలో స్వచ్ఛంద బోధన

కొత్త పెంట (దేవరాపల్లి): ఉద్యోగ విరమణ చేసినా ఎటువంటి పారితోషికాన్ని ఆశించకుండా దేవరాపల్లి మండలం కొత్త పెంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న గుమ్మాల చినదేముడు సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు. తాను జన్మించిన కొత్తపెంట గ్రామ రుణం తీర్చుకోవడం కోసం ఇలా సేవలందిస్తున్నట్లు దేముడు చెప్పారు. కొత్త పెంట గ్రామానికి చెం దిన గుమ్మాల చినదేముడు తండ్రి సముద్రం వ్యవసాయ కూలీ. చదువుకోవాలన్న కోరిక ఉన్న తండ్రికి స్తోమత లేకపోవడంతో గ్రామానికి చెందిన కొత్తలి అప్పలనాయుడు, రొంగలి చిట్టినాయుడుదేముడు చదువు బాధ్యత తీసుకున్నారు. 1990లో కొత్తపెంట సమీపాన ఉన్న ఎన్.గజపతి నగరం ఉపాధ్యాయుడుగా విధుల్లో చేరారు. రెండేళ్లు అక్కడ పనిచేసి ములకలాపల్లి గ్రామానికి బదిలీపై వెళ్లారు. అక్కడ ఏడు సంవత్సరాలు పనిచేశారు. ఎక్కడైతే చదువుకున్నారో అక్కడే 2008లో ఉద్యోగ విరమణ పొందారు. ఎనిమిదేళ్లు పాటు ప్రైవేటులు చెప్పేవారు. కొత్తపెంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉండడంతో అక్కడ స్వచ్ఛందంగా బోధన చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేముడు మాట్లాడుతూ తన జన్మస్థలంలో ఎందరికో విద్య నేర్పిస్తూ రుణం ఇలా తీర్చుకుంటానని ఆనందం వ్యక్తం చేశారు.

పింఛన్...విశ్రాంత ఉద్యోగికి జీవనాధారం. సర్వీస్‌లో ఉన్నంత కాలం చేసిన సేవలకు బహుమతిగా ప్రభుత్వం ఇచ్చే పారితోషికం. అంతాబాగానే ఉన్నా పింఛన్ పొందేందుకు ఉన్న సాదకబాధలతోనే సమస్య. పింఛన్ ప్రతిపాదనలు పంపేందుకు ప్రత్యేక విభాగం ఉంటుంది. పదవీ విరమణకు నెలరోజుల ముందు ఉద్యోగులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి వెళ్లేలా చూసుకునేవారు. వీరు ప్రతిపాదనల్లో తప్పులు రాసినా, అవసరమైన వివరాలు జతచేయలేకపోయినా అవి తిరుగుటపాలో వచ్చేసేవి. ఈ సమస్యకు పరిష్కారంగా ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆర్థిక శాఖ జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఉద్యోగి తన పింఛన్ ప్రతిపాదనలను మార్గదర్శకాల మేరకు తానే ఆన్‌లైన్‌లో పంపుకోవచ్చు.

రిటైర్ అవుతున్నారా?

ఉద్యోగపర్వం

- పింఛన్ ప్రతిపాదనలపై ఆందోళన వద్దు
- ఆన్‌లైన్‌లో ఉద్యోగే నేరుగా పంపుకోవచ్చు
- ఈ నెల నుంచి అన్ని విభాగాలకు వర్తింపు

విశాఖపట్నం, జనవరి 1 : పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులు తమ పింఛన్ ప్రతిపాదనలు ఇకపై ఆన్‌లైన్‌లోనే పంపించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఉన్న విధానంలో పంపితే అంగీకరించరు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఈ విధానం వల్ల రిటైర్ కాబోతున్న ఉద్యోగులు దీన్ని పాటించాల్సి ఉంటుంది. అందరి ప్రతిపాదనలు దాదాపు ఒకేలా ఉండాలి. ముందస్తుగా వీటిని తయారుచేసి నాలుగు సెట్లు అకౌంటు జనరల్ కార్యాలయానికి పంపించాలి. అక్కడి నుంచి ఆమోదం లభించిన తర్వాత ఆ ఉద్యోగికి, అతను పనిచేసిన శాఖాధిపతికి మంజూరు ఉత్తర్వులు అందుతాయి. ఆ తర్వాత పింఛన్ అమల్లోకి వస్తుంది.

ఆసక్తి కనబరుస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వ విభాగాలు 38 ఉన్నాయి. అనుబంధంగా మరో 54 ఉప విభాగాలు ఉన్నాయి. వీటితోపాటు కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. ఈ విభాగాల్లో పనిచేసే వారెవరికైనా ఇదే విధానం. కాకపోతే ప్రయోగాత్మకంగా తొలుత విద్య, వ్యవసాయం, ఖజానా శాఖల్లో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. మిగిలిన విభాగాల్లో జనవరి ఒకటి నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. పదవీ విరమణ చేయడానికి ఆరు నెలల ముందు ఆయా శాఖాధిపతులు ఉద్యోగ విరమణ చేసే ఉద్యోగులకు ముందస్తు నోటీసును జారీ చేస్తుంది. ఆ తర్వాత ఉద్యోగి తన ప్రతిపాదనలు పంపించుకోవచ్చు. ఒకసారి ప్రతిపాదనలు పంపించిన తర్వాత అప్పటి వరకు నెలనెలా జీతం నుంచి జరిగే మినహాయింపులు నిలిపివేయాలన్న నిబంధన కూడా కొత్త విధానంలో మార్చారు. ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన ఈ విధానం పట్ల ఉద్యోగులు ఆసక్తి చూపుతున్నారు.

ఏం చేయాలి

❖ ఆన్‌లైన్‌లో మొత్తం వివరాలు నమోదు చేసిన తర్వత (ముందుగా పేపర్‌పై రాసుకుని ఆన్‌లైన్‌లో నింపడం మంచిది) సబ్‌మిట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఓకే అయ్యాక మీ వివరాల కాపీని ప్రింట్ తీసుకోవాలి.

❖ ఈ కాపీతోపాటు ఆన్‌లైన్‌లో ఏపే వివరాలు అందించావో అందుకు సంబంధించిన ఆధారాలను జత చేసి ఎక్కడ పదవీ విరమణ చేస్తున్నారో ఆ శాఖాధిపతి ద్వారా అకౌంట్ జనరల్ కార్యాలయానికి పంపాలి.

❖ ఈ వివరాలన్నీ సరైనవని తేలాక పింఛన్ మంజూరవు తుంది. వివరాల్లో తేడా ఉంటే రిజెక్ట్ అవుతుంది.

❖ పింఛన్ మంజూరు పత్రాలు మూడు కాపీలు అందుతాయి. ఒకటి ఉద్యోగికి, రెండు శాఖాధిపతికి, మూడోది ట్రెజరీకి. ఆ మరుసటి నెల నుంచి ఉద్యోగి బ్యాంక్ ఖాతాకు పించన్ జమవుతుంది.



ఆన్‌లైన్‌లో దరఖాస్తు విధానం

❖ ట్రెజరీ కార్యాలయం వెబ్‌సైట్‌లో పింఛన్ ప్రతిపాదనల ఆప్షన్‌పై క్లిక్ చేస్తే ఫారం ఓపెన్ అవుతుంది.

❖ ఒక్కోదాన్ని జాగ్రత్తగా చదివి వివరాలు నమోదుచేసి సబ్‌మిట్ కొట్టాలి.

❖ ఇది రాష్ట్ర ఏజీ కార్యాలయానికి అందుతుంది. దీన్ని వారు పదిహేను రోజుల్లోపు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

❖ వివరాలు సరిపోతే మంజూరు చేస్తారు, తప్పయితే వాటిని పేర్కొని తిప్పిపంపుతారు. మళ్లీ వివరాలు నమోదు చేసి పంపాల్సి ఉంటుంది.

ఇవీ నిబంధనలు..

❖ పదవీ విరమణ చేసే ఉద్యోగులు, 60 ఏళ్లలోపు చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు పంపవచ్చు.

❖ప్రతిపాదనలు పంపేముందు సర్వీస్ రిజిస్టర్‌లోని అన్ని వివరాలు సక్రమంగా ఉన్నదీ లేనిదీ సరిచూసుకోవాలి. తప్పులు ఉంటే సవరించుకునే అవకాశం కూడా కల్పించారు కావున వాటిని సవరించుకున్న తర్వాతే ప్రతిపాదనలు పంపాలి.

❖పదవీ విరమణ చేసే సమయానికి పేస్కేల్ ఎంత, ఎంత వేతనంతో రిటైర్ అవుతున్నదీ పేర్కొనాలి. సర్వీస్‌లో చేరిన సంవత్సరం, ఎన్నేళ్ల సర్వీస్ వివరాలు నమోదు చేయాలి.

❖పింఛన్ పొందేందుకు అర్హులా కాదా అన్నది ముందు నిర్ధారించుకోవాలి. ఎందుకంటే కొందరు ఉద్యోగంలో చేరిన అతి తక్కువ కాలంలోనే చనిపోతుంటారు. మరికొందరు ఆలస్యంగా ఉద్యోగం రావడం వల్ల 25 ఏళ్ల సర్వీస్ పూర్తికాదు. వీరి విషయంలో ప్రత్యేకంగా వివరాలు నమోదు చేయాలి.

❖పింఛన్ పొందే వ్యక్తి ప్రభుత్వం నుంచి పొందే ఆర్థిక ప్రయోజనాల విషయంలో సరైన లెక్కలు చూపాలి. ఎన్ని సెలవులు వినియోగించారు, సంపాదిత సెలవులు ఎన్ని మిగిలి ఉన్నాయి, ఎన్ని సెలవులు నగదుగా మార్చుకున్నారో నమోదు చేయాలి.

❖పెన్షనర్ వేలి ముద్రలు నమోదు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాలు (భార్య/భర్త) పేర్కొనాలి. నామినీ వివరాలు తెలపాలి.

❖పింఛన్ మొత్తంలో ఎంత శాతం అమ్ముకోవాలనుకుంటున్నదీ (కముటేషన్) స్పష్టంగా తెలపాలి.

❖గ్రాట్యుటీగా చెల్లించాల్సి మొత్తం ఎంతన్నది సర్వీస్ ఆధారంగా లెక్కవేసి పేర్కొనాలి. ఈ మొత్తం రూ.12 లక్షలకు మించకుండా ఉండేలా చూసుకోవాలి.

❖పీఎఫ్, జీవిత బీమా పాలసీ చెల్లింపులు, ట్యాక్స్ చెల్లింపులు క్లియర్ అయి ఉండాలి.

వృత్తి-ప్రవృత్తి

నర్సీపట్నం ప్రాంతంలో ఏ కార్యక్రమం జరిగినా గుర్తుకొచ్చేది బాబిమాస్టర్. ఆయన సన్మానపత్రం రాసినా... వ్యాఖ్యాతగా వ్యవహరించినా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నారు. చిత్రలేఖనం, వీణా నాదంతో పలువుర్ని ఆకర్షిస్తున్నారు. వృత్తిలోనూ రాణిస్తున్న ఆయనకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు కూడా అందుకున్నారు.



బాబి వేసిన చిత్రలేఖనం

స్వీయరచనలతో ఆకట్టుకుంటున్న బాబీమాస్టర్

- 300 మందికి సన్మాన పత్రాలు
- వ్యాఖ్యాతగా గుర్తింపు
- చిత్రలేఖనంపై మక్కువ
- సంగీత కచేరీలో వీణానాదం

నర్సీపట్నం టౌన్, డిసెంబర్ 31 : విశాఖ జిల్లా భీమునిపట్నానికి చెందిన గొర్తి శ్రీనివాస రవిశంకర్ కుమార్ (బాబీ మాస్టర్) 1995లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. 2002లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం పెద బొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఒకవైపు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూనే మరోవైపు ప్రవృత్తిగా స్వీయ రచనలు చేస్తూ 300 సన్మాన పత్రాలు రాయడం, పలు కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. నర్సీపట్నంలో ఏ కార్యక్రమం నిర్వహించినా మొదట గుర్తుకొచ్చేది బాబి మాస్టరే. తండ్రి గొర్తి సత్యనారాయణ డ్రాయింగ్ టీచర్ కావడం వల్ల ఆయన చిన్నప్పటి నుంచి కళాఖండాలపై ఆసక్తి పెంచుకున్నారు.

❖ 14 ఏళ్ల పాటు నర్సీపట్నంలో అడపా చిత్ర కళాకమిటీకి కార్యదర్శిగా, మాతృభాషా సమితి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.

❖ చిత్రలేఖనంతో పాటు వీణ మృదంగంలో నైపుణ్యత ఉండడంతో పలు సంగీత కచేరీలు నిర్వహించారు.

❖ పట్టణంలో ప్రతి ఏటా సంక్రాంతి రోజున ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే మకరజ్యోతి మహోత్సవాలతోపాటు పలు కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా వ్యవరిస్తున్నారు.

❖ 2011లో జిల్లాస్థాయిలోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అప్పటి మంత్రి బాలరాజు, అప్పటి జిల్లా కలెక్టర్ లవ్అగర్వాల్ ప్రదానం చేశారు.

అన్నిరంగాలపై ఆసక్తి



ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకున్నాను. కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతోపాటు సినీనటులకు స్వీయ రచనతో సన్మానపత్రం అందించాను. మాతృదినోత్సవం సందర్భంగా అమ్మప్రాధాన్యతను తెలిపే చిత్రాలు గీయడం, సంగీత కచేరీలో వీణనాదం చేశాను.వ్యాఖ్యాతగా మంచి గుర్తింపు రావడం సంతోషంగా ఉంది.

-గొర్తి శ్రీనివాస రవిశంకర్‌కుమార్



సన్మానపత్రం చదివి వినిపిస్తున్న ఉపాధ్యాయుడు బాబీ

డీఎడ్ విద్యార్థుల ఏకాగ్రతకు పరీక్ష

» నేడు కళాశాల మైదానంలో జన్మభూమి సభ » పరీక్షా కేంద్రం వద్ద మైకెల హోరు » ఆందోళన చెందుతున్న విద్యార్థులు

ఏ కార్యమైనా దిగ్విజయంగా పూర్తిచేయాలంటే ఏకాగ్రత అవసరం... ప్రశాంత వాతావరణంతోనే అది సాధ్యం... దానికి భంగం కలిగితే అంతా గందరగోళం... మంగళవారం డీఎడ్ విద్యార్థులకు ఇదే 'పరీక్ష' ఎదురుకాబోతుంది. జీవితాన్ని నిర్దేశించే చివరి పరీక్షలు రాస్తున్న వారికి జన్మభూమి సభ పుణ్యమా ఈ దుస్థితి దాపురించింది.

నక్కపల్లి, జనవరి 1: నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎడ్ పరీక్షలు జరుగుతున్నాయి. సుమారు 150 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. ఈ పరీక్షా కేంద్రానికి ఆనుకునే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వుంది. ఈ కళాశాల మైదానంలో మంగళవారం జన్మభూమి సభను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకు భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమెల్యే అనిత సహా పలువురు జిల్లా నాయకులు హాజరవుతున్నారు. విశాలమైన వేదిక, టెంట్లు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి ఉదయం నుంచి మైక్‌సెట్ల హోరు వుంటుంది. సరిగ్గా డీఎడ్ పరీక్షలు కూడా రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ జరుగుతున్నాయి. ఇదే సమయంలో జన్మభూమి సభ, మైకెల హోరు, ప్రసంగాల జోరు వుంటుందని, దీనివల్ల తాము పరీక్షలు ఎలా రాయగలమని పలువురు డీఎడ్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. డీఎడ్ పరీక్షలు జరుగుతున్న విషయాన్ని గుర్తించకుండా అధికారులు పరీక్షా కేంద్రానికి సమీపంలో ఇటువంటి సభ ఏర్పాటు చేయడం భావ్యమా? అని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావును సంప్రదించగా, డీఎడ్ పరీక్షలు మంగళవారంతో ముగుస్తాయని, మంగళవారం కూడా పరీక్ష వున్నందున హైస్కూల్ మైదానంలో కాకుండా జూనియర్ కళాశాల మైదానంలోనే జన్మభూమి సభకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

6న ప్రధానమంత్రిని కలుస్తాం

రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ఒత్తిడి తెస్తాం

ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎంపీ

అనకాపల్లి టౌన్, జనవరి 1: రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా ఈ నెల 6న ఢిల్లీలో ప్రధానమంత్రిని కలుస్తామని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. తన కార్యాలయంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సిన వివిధ ప్రాజెక్టులపై ప్రధానిని కలిసి నిధుల మంజూరుకు ఒత్తిడి తెస్తామన్నారు. అలాగే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. కొత్త సంవత్సరంలో పెండింగ్ అంశాలు, విభజన హామీలు, రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు నిధులు, రాజధాని నిర్మాణ విషయమై ప్రధానితో చర్చిస్తామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అనకాపల్లి-ఆనందపురం రోడ్డు విస్తరణ, విశాఖ రైల్వే జోన్, తుని-కొత్తవలస వయా నర్సీపట్నం రైల్వే లైన్ సర్వేపై ప్రస్తావించడం జరిగిందన్నారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థను ప్రైవేటుపరం కానివ్వకుండా చూడాలని కోరినట్టు చెప్పారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల వద్దకే నేరుగా పరిపాలన అందించే దిశగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు తాకాశి ఉమామహేశ్వరరావు, గుత్తా ప్రభాకర్‌చౌదరి, తాడి రామకృష్ణ ఉన్నారు.

అందరి జీవితాల్లో ఆనందం నిండాలి

జడ్పీ చైర్‌పర్సన్ లాలం భావానీ

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రతి కుటుంబంలో ఆనందం నిండాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్టు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం పలువురు అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ సభ్యులు ఆమెకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో మంగళవారం నుంచి ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి-మావూరు గ్రామ సభలను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఐదో విడత సభలకు అధికారులు, అనధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు విధిగా హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అర్హులందరికీ పింఛన్‌లు, రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందన్నారు. కొత్తగా 30 వేల మందికి పింఛన్‌లు అందజేసేందుకు సీఎం అంగీకారం తెలిపారన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ క్రమ పద్ధతిన అందించనున్నట్టు తెలిపారు. సభల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు చైర్‌పర్సన్ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఈవో జయప్రకాష్‌నారాయణ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, చిన్న నీటిపారుదల శాఖ ఉద్యోగులు, టీడీపీ సీనియర్ నాయకుడు లాలం భాస్కరరావు పాల్గొన్నారు.

జన్మభూమిని జయప్రదం చేయాలి: బండారు

జిల్లాలో మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమిని జయప్రదం చేయాలని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో ఆయన మాట్లాడారు. పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించాలన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన చెప్పారు.

బలరాముడిగా దర్శనమిచ్చిన అప్పన్న

సింహాచలం, జనవరి 1: వరాహ లక్ష్మీనృసింహ స్వామి సోమవారం సాయంత్రం బలరాముడిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాపత్తు ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని రెండు చేతుల్లో శంఖు, చక్రాలు, మరో రెండు చేతుల్లో హలం, గధాయుధాలతో అలంకరించారు. ఉత్సవంలో భాగంగా స్వామివారిని పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించిన ముత్యాల పల్లకిలో, ఆళ్వార్లను వేరొక పల్లకిలో ఉంచి సింహగిరి మాడవీధుల్లో ఆస్థాన విద్యాంసుల మంగళ వాయిద్యాలు, చతుర్వేద పఠనాలు, భక్తుల హరినామ స్మరణలతో వైభవంగా తిరువీధి నిర్వహించారు. తిరువీధిలో దిక్పాలకులకు పూజలు చేసి ప్రత్యేక ఫలహారాలను నివేదనలు జరపగా, మార్గం పొడవునా భక్తులు నీరాజనాలు సమర్పించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని గిరిజనుడి దుర్మరణం



చిన్నయ్యపడాల్ మృతదేహం

బయలుకించంగి (చింతపల్లి) డిసెంబర్ 1: మండలంలోని చింతపల్లి-చెరుకుంపాకలు ప్రధాన రహదారిలో బయలకించంగి గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గిరిజనుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా వున్నాయి. సోమవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో బయలుకించంగి గ్రామానికి చెందిన సాగిన చిన్నయ్యపడాల్ (55) సరుకులు కొనేందుకు గృహం నుంచి దుకాణానికి వెళ్లాడు. సరుకులు కొనుక్కున్న అనంతరం దుకాణం నుంచి ప్రధాన రహదారి మీదుగా నడిచి గృహానికి తిరిగి వస్తుండగా చింతపల్లి నుంచి లోతుగెడ్డ వెళుతున్న బాబీ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ బలంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయనపడిన చిన్నయ్యపడాల్‌ను స్థానికులు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగానే మరణించారు. ఈ ఘటనపై చింతపల్లి పోలీసులకు సమాచారం అందడంతో విచారణ నిర్వహిస్తున్నారు.

బాలుడి ఆరోగ్యం విషమం

కేజీహెచ్‌కు తరలింపు

పాడేరు రూరల్, జనవరి 1: ఊపిరి సమస్య, కడుపు ఉబ్బుతో పరిస్థితి విషమంగా మారిన ఓ గిరిజన బాలుడ్ని కేజీహెచ్‌కు తరలించామని ఏరియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మండలంలోని చింతలవీధి గ్రామానికి చెందిన గుంటా గురు, శ్రావణిల 11 నెలల కుమారుడు కృష్ణమూర్తి ఊపిరి సమస్య, కడుపు పొంగి ఆదివారం ఉదయం ఇబ్బంది పడుతున్నాడు. దీంతో ఏరియా ఆస్పత్రికి తరలించగా సోమవారం మధ్యాహ్నం వరకు వైద్య సేవలు అందించారు. అయినప్పటికీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో మెరుగైన వైద్య సేవల కోసం కేజీహెచ్‌కు తరలించామని ఏరియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

అరకులోయ నియోజకవర్గం

అరకులోయ - ముంచంగిపుట్టు - అనంతగిరి - హుకుంపేట - డుంబ్రిగుడ - పెదబయలు

పోలీసులు విస్తృత తనిఖీలు

ముంచంగిపుట్టు, జనవరి 1: మండల కేంద్రంలో గత రెండు రోజులుగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లగేజీలను క్షుణంగా పరిశీలించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణిస్తున్నారన్న వివరాలను సేకరిస్తునారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిపై పోలీసు గస్తీ నిర్వహిస్తున్నారు.


కిడారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అధికారులు


డుంబ్రిగుడ చర్చిలో పాస్టర్ సందేశం

వేడుకగా ఆంగ్ల సంవత్సరాది ఆగమనం

ఆంగ్ల సంత్సరాదిని ఏజెన్సీలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి నుంచే వివిధ ప్రాంతాలలో సందడి నెలకొనగా.. అర్దరాత్రి 12 గంటలయ్యే సరికి హేపీ న్యూయర్ అంటూ కేరింతలు కొట్టారు.

అరకురూరల్, జనవరి 1: మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నూతన శుభాకాంక్షలు వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు పలవురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, అధికారులు, పార్టీ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక నాయకులు, ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పలు శాఖ అధికారులు ఉన్నారు.

అరకు మండల కేంద్రంలోని డీకాలనీ వద్ద ఉన్న పెరాకా చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎన్.స్టీఫెన్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.


అరకు చర్చిలో ప్రార్ధనలు

అనంతగిరి పరిసరాలలో..

అనంతగిరిరూరల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను మండల వాసులతో పాటు పర్యాటకులు ఘనంగా నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు స్నేహితులు, బంధువులతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. ప్రైవేటు రిసార్ట్‌లతో పాటు భీంపోలులో అబ్రిఇన్‌ఫ్రా ఫ్రీక్‌నైట్ పేరిట ఉత్సవాలను ఘణంగా నిర్వహించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి ఈవేడుకలలో పర్యాటకులు పాల్గొన్నారు. సినీ నేపథ్య గాయకుడు అనుదీప్ పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతగిరిలో యువకులు ఉత్సాహంగా గడిపారు. చర్చిలు, దేవాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. డిసెంబరు 31 రాత్రి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారంల లేకుండా పోలీసులు అప్రమత్తం అయ్యారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

డుంబ్రిగుడ పరిసరాలలో..

డుంబ్రిగుడ, జనవరి 1: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2017 ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, 2018 నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. సోమవారం ఉదయం నుంచి గిరిజనులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందంగా గడిపారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆదివారం అర్ధరాత్రి చాపరాయిలో కొందరు పర్యాటకులు చేరి ధింసా నృత్యాలతో ఆనందించారు.

ముంచంగిపుట్టు పరిసరాలలో..

ముంచంగిపుట్టు, జనవరి 1: మండల పరిధిలో న్యూయర్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అర్దరాత్రి 12 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్‌తో పాటు పలు చోట్లా కేక్ కట్ చేశారు.

సంక్షిప్తం

పెదబయలులో రెవెన్యూ స్టాంపుల కొరత

పెదబయలు, జనవరి 1: మండల కేంద్రంలోని ఉప తపాలా కార్యాలయం పెదయబలు శాఖ వద్ద రెవెన్యూ స్టాంపులు గత కొన్నాళ్లుగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చిన్న చిన్న అవసరాలకు బ్యాంకు తదితర పనులకు రెవెన్యూ స్టాంపులు తప్పనిసరి కావాల్సి వస్తుంది. అయితే బ్రాంచి కార్యాలయంలో రెవెన్యూ స్టాంపులు అందుబాటులో లేవు. గ్రామాల్లో ఉన్న కార్యాలయాల్లో సైతం లేకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇతర దుకాణాల వద్ద రూ. 1 స్టాంపులు, రూ.5 నుంచి రూ.10 ఇచ్చి కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. సంబంధిత శాఖాధికారులు రెవెన్యూ స్టాంపులను అందుబాటులో ఉంచాల్సిన అవసరంఎంతైనా ఉంది. ఈ విషయమై పోస్టు మాస్టర్ భాస్కర్‌రావును వివరణ కోరగా.. కొన్నాళ్లు కార్యాలయానికి స్టాంపులు సరఫరా కావడం లేదన్నారు.

మొరాయించిన ఎస్‌బీఐ ఏటీఎం

పెదబయలులో ఖాతాదారుల అవస్థలు


లింక్ ఫెయిల్ అంటూ ఏర్పాటు చేసిన బోర్డు

పెదబయలు, జనవరి 1: మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంకు ఏటీఎం సోమవారం మొరాయించింది. లింక్ ఫెయిల్ కారణంగా ఎటీఎం పనిచేయడం లేదని బోర్డు తగిలించారు. దీంతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు రకాల సరుకులు, సామాగ్రి కొనుగోలు చేసేందుకు ఏటీఎంను ఆశ్రయించిన వారంతా నిరాశ చెందారు. దీంతో సరుకులు కొనుగోలు చేసుకోలేక ఇబ్బందులు పడ్డామని పలువురు వాపోయారు. ఏటీఎం వినియోగంలోకి తీసుకురావాని కోరుతున్నారు.

అయ్యన్నకు జిల్లా ఎస్‌టీసెల్ కమిటీ నూతన సంవత్సర శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్టీ సభ్యులు

డుంబ్రిగుడ, జనవరి1 : రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడి జిల్లా ఎస్‌టీ సెల్ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సెల్ అధ్యక్షుడు బొర్రా నాగరాజు, ప్రధాన కార్యదర్శి వంతల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం మన్యంలోని గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశామన్నారు. అయ్యన్నను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుద్ధు, సుబ్బారావు తదితరులున్నారు.

డుంబ్రిగుడలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

డుంబ్రిగుడ, జనవరి 1: మండలంలోని పీర్‌టీయూ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కుజ్జమ్మ మాట్లాడుతూ.. నూతన సంవత్సరం ప్రారంభంలోనే క్యాలండర్‌లను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాగా సీపీఎస్ విధానం రద్దు చేయాలని, రెండు డీఏలు విడుదల చేయాలన్నారు. అదే విధంగా పీఆర్‌సీ ఏరియర్స్ తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఈవో వి.త్రినాథరావు, ఆంధ్రాబ్యాంకు మేనేజర్ జి.శ్రావణ్‌కుమార్, పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి వి.రాందాసు, సీపీఎస్ అధ్యక్షుడు కె.లక్ష్మయ్య, నాయకులు ఎం.శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, కామరాజు, కె.సుబ్బారావు, ఎస్.సింహాద్రి, ఎస్.రాజు పాల్గొన్నారు. కాగా త్వరలోనే పీఆర్‌టీయూ డైరీలను కూడా త్వరలోనే ఆవిష్కరిస్తామన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ కుజ్జమ్మ తదితరులు

జన్మభూమిని విజయవంతం చేయండి

పాడేరు, జనవరి 1: సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. తన క్యాంప్ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పల్లెల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ కార్యక్రమం వేదిక అవుతుందన్నారు.

ఏవోబీలో తగ్గిన చలి తీవ్రత

ముంచంగిపుట్టు, జనవరి 1: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలితీవ్రత కాస్తా తగ్గుముఖం పట్టింది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మబ్బులు కమ్ముకున్నాయి. దీంతో చలి తీవ్రత తగ్గుముఖం పట్టింది. గత కొద్ది రోజులుగా చలికి సరిహద్దు ప్రజలు గజగజలాడి పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వాతావరణంలో మార్పులతె చలి తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఉపసమనం పొందుతున్నారు.

స్మార్ట్‌గా అంగన్‌వాడీల రూపాంతరం

అంగన్‌వాడీలకు ఫోన్‌లు పంపిణీ ● 17 నుంచి 11కు తగ్గుతున్న రికార్డుల నిర్వహణ
రియల్‌టైమ్ మోనిటరింగ్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ



స్మార్ట్ ఫోన్‌లతో వినియోగంపై శిక్షణ పొందుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అనంతగిరి, జనవరి1: స్మార్ట్‌దిశగా అంగన్‌వాడీ కేంద్రాలు రూపు దిద్దుకుంటున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ వాటి పనితీరు వివరాలను జాతీయ స్థాయిలో పర్యవేక్షించేందుకు జాతీయపౌష్టికాహార మిషన్ కొత్త యాప్ ను అంగన్‌వాడీ కార్యకర్తలకు,సూపర్‌వైజర్లకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతీ అంగన్‌వాడీ కార్యకర్త రోజువారీ సేవల వివరాలను వారికి ఇచ్చిన సెల్‌ఫోన్‌లోనే నమోదు చేసేలా ఈ యాప్ రూపొందించారు. అలాగే వారు నమోదు చేసే సేవలు సరైనవ? కాదా? అని కూడా గుర్తించే విధంగా తీర్చిదిద్దారు. బోగస్ లబ్దిదారుల ఏరివేతకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకునే చర్యల్లో భాగంగా లబ్దిదారుల ఆధార్‌ను కూడా ఈ యాప్‌కు అనుసంధానం చేశారు.

సిగ్నల్స్ లేక పోయినా పనిచేస్తుంది:

అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించిన ఈ స్మార్ట్ ఫోన్‌లలో వారి అంగన్‌వాడీ కేంద్రంలో ఉంటేనే వారి హాజరు, చిన్నారుల హాజరు నమోదు అవుతుంది. మన్యంలో గల 11 మండలాల్లో సెల్ సిగ్నల్స్ సక్రమంగా లేకపోవడంతో నెట్‌వర్క్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆఫ్‌లైన్‌లో కూడా ఈ అప్లికేషన్ పనిచేసే విధంగా రూపొందించారు. 17 రికార్డులు నిర్వహించాల్సి ఉన్న కార్యకర్తలు యాప్ వినియోగంద్వారా ఎనిమిదికి తగ్గించారు. ప్రస్తుతం పాడేరు డివిజన్ 11 మండలాల్లో 2,268 అంగన్‌వాడీ సెంటర్లు, 1146మినీ అంగన్‌వాడీలు ఉన్నాయి. వీరు విధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఒకేసారి పర్యవేక్షించ వచ్చు. ప్రతీరోజు అంగన్‌వాడీల పనితీరు ముఖ్యమంత్రి డాష్ బోర్డు కు కూడా అనుసంధానం చేసి ఉంటుంది. సిగ్నల్స్ లేని గ్రామాల కార్యకర్తలు ప్రతీ మూడు లేదా ఐదు రోజులకు ఒక సారి డేటా ను సిగ్నల్ ప్రాంతానికి వచ్చి సింక్ చేయాలి.

సరియైన సమయానికి సేవలు

అంగన్‌వాడీ సేవలు ఖచ్చితమైన సమయానికి అందేలా ఈ యాప్ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల గ్రోత్ మోనిటరింగ్ తదితర అంశాలు హెచ్చుతగ్గులను సూచించి పర్యవేక్షకులకు ముందుగా సమాచారం అందిస్తుంది. వారు తగిన సమయంలో ఆ సమస్యను పరిష్కరించకపోతే వెంటనే ప్రాజెక్టు అధికారి, జిల్లా అధికారులకు సమాచారం చేరడంతో సేవలు సక్రమంగా అందుతాయి.

నిర్వహణ, పర్యవేక్షణ సులభం



శివారు గ్రామాల పర్యవేక్షణ సులభతరం అవుతుంది. అలాగే ఈ స్మార్ట్ ఫోన్‌లతో పర్యవేక్షణ వల్ల విధులు సక్రమంగా నిర్వహిస్తారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే సమాచారం అందుతుంది. ప్రస్తుతం గ్రామాలలో కుటుంబాల సర్వే చేయిస్తున్నాం. మరో విషయం ఏమంటే.. వివరాలను వాయిస్ మెసేజ్‌ల ద్వారా కూడా సులభంగా రికార్డు చేసే చేసే విధంగా యాప్ రూపకల్పన చేశారు.

- కొల్లూరి శారద (పీవో ఐసీడీఎస్), అనంతగిరి

కొనసాగుతున్న హెల్త్ అసిస్టెంట్ల దీక్షలు

పాడేరు, జనవరి 1: సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌పై ఐటీడీఏ ఎదుట హెల్త్ అసిస్టెంట్లు చేపడుతున్న నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం నాటికి ఈ దీక్షలు 13వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ, పల్లెలను సందర్శిస్తూ గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్న వారిపై అధికారులు వివక్ష చూపడం దారుణమన్నారు. నూతన సంవత్సరం రోజు సైతం దీక్షలు చేపట్టాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. పల్లెల్లో గిరిజనుల ప్రాణాలను కాపాడుతున్న తమను ఏడాది పాటు కొనసాఇగించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సీహెచ్.నాగరాజు, బాలయ్య, సుందరరావు, నర్సయ్య, మద్దతుదారులు పాల్గొన్నారు.

బోయలను ఎస్టీలో చేర్చొద్దని జన్మభూమిలో తీర్మానం

జి.మాడుగుల, జనవరి 1: బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ జన్మభూమి సభలో తీర్మానం చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు దీనబంధు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, బోయవాల్మీకులను ఎస్టీల్లో చేరిస్తే, అసలైన గిరిజనులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అలాగే కొండకుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఆయన వెంట మండల కార్యదర్శి సాగిన ధర్మన్నపడాల్ ఉన్నారు.

వారపు సంతలో వస్త్ర దుకాణాలు కళకళ

పెదబయలు, జనవరి 1:
మండల కేంద్రంలో సోమవారం వారపు సంతలోని వస్త్రదుకాణాలు జనాలతో కళకళలాడాయి. నూతన సంవత్సరం ఆగమనంతో పాటు మరికొద్ది రోజుల్లోనే సంక్రాంతి పండగ వస్తుండడంతో మండల ప్రజలతో పాటు ఒడిశా ప్రాంత ప్రజలు సైతం పెదబయలు వారపుసంతకే వస్తారు. ప్రతీ కుటుంబీకులు చిన్నారులతో పాటు పెద్దలంతా నూతన వస్త్రాలు తీసుకునేందుకు వారపుసంతను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారపుసంతలోని వస్త్ర దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఇదే పరిస్థితి మరికొద్ది వారాలు కొనసాగుతుంది.



రద్దీగా ఉన్న వస్త్ర సముదాయం

సీపీవోలపై గిరిజన యువత ఆసక్తి

తీవ్రంగా పెరిగిన పోటీ
తలలు పట్టుకుంటున్న అధికారులు

తాజంగి (చింతపల్లి), జనవరి 1: పర్యాటక ప్రాంతాల్లో సీపీవోగా పని చేసేందుకు యువత ఆసక్తి చూపుతోంది. ఈ పోస్టుల కోసం తాజంగి, లంబసింగి నిరుద్యోగ యువత భారీగా పోటీపడుతున్నారు. ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి, చింతపల్లి డీఎస్పీ పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపర్చడంతో పాటు ట్రాఫిక్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నియంత్రించేందుకు లంబసింగి, తాజంగి సర్పంచ్‌లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కమిటీలో సభ్యులందరినీ సీపీవోలుగా నియమించాలనేది పోలీసుల లక్ష్యం. దీంతో రెండు రోజుల క్రితం పది మంది ఉత్సాహవంతమైన యువకులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని వివరాలు అందజేయాలని డీఎస్పీ రెండు పంచాయతీల సర్పంచ్‌లు రఘునాథ్, రామస్వామికి తెలిపారు. దీంతో తాజంగి, లంబసింగి సర్పంచ్‌లు గ్రామ సభ ఏర్పాటు చేశారు.

లంబసింగిలో కమిటీలో సభ్యులుగా చేరేందుకు 30 మంది యువకులు ముందుకు వచ్చారు. అయితే తాజంగిలో దాదాపు 71 మంది యువకులు కమిటీలో చేరేందుకు ఆసక్తిచూపుతున్నారు. తాజంగి పంచాయతీ కేంద్రం దాదాపు 11 వీధులు కలిగిన అతి పెద్ద గ్రామం. దీంతో ఇక్కడ యువకులు కూడా అధికంగానేవున్నారు. తొలి విడతగా పది మందితో కమిటీని ఏర్పాటు చేయాలని డీఎస్పీ చెప్పడంతో ఎవరి ఎంపిక చేయాలో తెలియక పంచాయతీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అయితే స్వచ్ఛదంగా పని చేసేందుకు యువకులు ఆసక్తి చూపుతున్నారు.

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదాలలో ముగ్గురికి గాయాలు



గాయాలపాలైన ఆటో ప్రయాణికుడు

అనంతగిరిరూరల్, జనవరి 1: మండలంలో నూతన సంవత్సరం రోజున సంభవించిన రెండు రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. చిలకలగెడ్డ ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలో సోమవారం ఉదయం అరకులోయకు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి.. ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టారు. దీంతో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న బాబూరావు అనే వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. ప్రమాదానికి కారణమైన యువకులకు స్వల్పగాయాలు కాగా.. అక్కడి నుంచి పరారీ అయ్యారు.

మరోవైపు బొర్రా రహదారిలో బగ్మారవలస సమీపంలో మలుపువద్ద జీపు అదుపుతప్పి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో అనంతగిరి బొడ్డ చెట్టు కాలనీకి చెందిన.. జీపు డ్రైవర్ వరుణ్ చేయి విరిగిపోయింది. క్షతగాత్రుడిని విజయనగరం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదాలపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

● డీటీఎఫ్ డిమాండ్

ముంచంగిపుట్టు, జనవరి 1: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రామక్రిష్ట డిమాండ్ చేశారు. ఆ సంఘం నూతన 2018 డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేయాలని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపజేయాలన్నారు. అదే విధంగా గిరిజన ప్రాంతంలో ఏకోపాధ్యాయ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, ఐటీడీఏలో ఖాగా ఉన్న ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు ఆర్ కామేష్, ఆర్ చంద్రశేఖర్, కె.సన్యాసిరావు, ఆర్. రామకృష్ణ, ఎస్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

అవీ.... ఇవీ...



ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ

జన్మభూమి సభలకు పోలీసు బందోబస్తు

ఏజెన్సీలో ప్రత్యేకంగా నిఘా

ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జన్మభూమి-మావూరు సభల వద్ద ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడారు. ఏజెన్సీలోని కొన్ని మండలాల్లో జన్మభూమి సభలకు సంఘ విద్రోహశక్తులు ఆటంకాలు కల్పించే అవకాశాలున్నాయని, ఇటువంటిచోట్ల స్పెషల్ పోలీసులు వుంటారని చెప్పారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా మంత్రులు హాజరయ్యే సభలకు సీఐ స్థాయి అధికారి, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యే సభలకు ఎస్‌ఐ విధిగా హాజరవుతారని తెలిపారు. ఇతర నేతలు హాజరయ్యే వాటికి ఏఎస్‌ఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది హాజరవుతారన్నారు.

భూగర్భ విద్యుత్తుకు అనుమతులు అవసరం

ఈపీడీసీఎల్ సీఎండీ దొర



సింహాచలం, జనవరి 1 : ప్రకృతి విపత్తుల వల్ల కలిగే నష్టాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన భూగర్భ విద్యుత్తు కేబుల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు లభించాల్సి ఉందని ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర అన్నారు. ఆయన సతీసమేతంగా సోమవారం ఉదయం వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి భూగర్భ విద్యుత్తు వ్యవస్థ సంబంధించిన ప్రతిపాదనలు అందజేశామని, అనుమతులు మంజూరైతే పనులు ప్రణాళికాబద్ధంగా చేపడతామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు అవసరం అన్నారు. అనుమతులు అందిన వెంటనే ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాలో సుమారు 50 వాహనాలను రోడ్లపైకి తీసుకువచ్చేందుకు తమ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఐదు జిల్లాల్లో మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు.

తప్పుడు పనులు చేస్తే లైసెన్స్‌లు రద్దు



- మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు మంత్రి అయ్యన్న హెచ్చరిక
- పెన్షన్ల కోసం ఆధార్ కార్డుల్లో వయసును మారుస్తున్నారని ఆరోపణ
- క్రిమినల్ చర్యల కోసం జేసీకి ఆదేశాలు
- ఎన్నికల ముందే నర్సీపట్నం రహదారి విస్తరణ
- రూ.160 కోట్లతో ప్రతిపాదనలు.... సీఎం వద్ద ఫైల్
- నర్సీపట్నంలో 4,080 మంది పేదలకు పక్కా గృహాలు
- 5వ తేదీన నర్సీపట్నంలో సదరం శిబిరం



మంత్రి అయ్యన్నపాత్రుడుకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

నర్సీపట్నం టౌన్, జనవరి 1: పింఛన్ల కోసం అడ్డదారులు తొక్కితే సహించేది లేదని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల కొంతమంది సంక్షేమ పెన్షన్ కోసం ఆధార్‌కార్డుల్లో వయసుని మార్చేసుకుని దరఖాస్తు చేశారని చెప్పారు. ఇటువంటి తప్పుడు పనులు చేసిన మీ-సేవా కేంద్రాల నిర్వాహకుల లైసెన్సులు రద్దుచేసి, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సృజనను ఆదేశించామని, రెండు రోజుల్లో విచారణ చేస్తామని ఆమె చెప్పారని మంత్రి తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లకు సంబంధించి రెండు వేల మంది అర్హులు వున్నట్టు ఇంటింటికీ టీడీపీ సర్వే ద్వారా గుర్తించామని, కానీ పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆదివారం ఆరాతీయగా 5,019 వచ్చినట్టు అధికారులు చెప్పారన్నారు. దీనిపై లోతుగా పరిశీలన చేయగా, చాలా మంది ఆధార్ కార్డుల్లో వయసు తక్కువగా నమోదు అయ్యిందంటూ, మీ-సేవా కేంద్రాలకు వెళ్లి, పెన్షన్ కోసం ఎక్కువ వయసు నమోదు చేయించుకున్నట్టు తేలిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల మంది పెన్షన్లు పొందుతున్నారని, మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమంతో మరో ఐదు లక్షల మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్టు సీఎం వెల్లడించారని మంత్రి అయ్యన్న గుర్తు చేశారు.

ఎన్నికల ముందే రహదారి విస్తరణ

నర్సీపట్నం ప్రధాన రహదారిని 100 అడుగుల మేర విస్తరించాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యాయని మంత్రి అయ్యన్న చెప్పారు. రూ.160 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనల ఫైలుపై తాను, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు సంతకాలు చేశామని, ఆ ఫైలు ప్రస్తుతం సీఎం చంద్రబాబు వద్ద ఉందన్నారు. వచ్చే ఎన్నికల కంటే ముందే రహదారి విస్తరణ పనులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. తొలివిడతగా రూ.60 కోట్లు ఇవ్వడానికి సీఎం సంసిద్ధత వ్యక్తం చేశారని, భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో పెదబొడ్డేపల్లి బాలుర గురుకుల పాఠశాల అప్‌గ్రేడ్ మినహా మిగిలిన వాటిన్నింటినీ నెరవేర్చారని, ఇండోర్ స్టేడియం, సీలేరు నుంచి తుని వరకు నేషనల్ హైవే, నర్సీపట్నంలో ఆయుష్ ఆస్పత్రి, వీజీ కళాశాల, డంపింగ్ యార్డు, అర్బన్ హౌసింగ్ పథకాలు వంటి ఇవ్వని హామీలను కూడా అమలు చేశానని చెప్పారు. నర్సీపట్నంలో 4,080 మంది పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేశామని, టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందని, ఫిబ్రవరిలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు.

5న సదరం శిబిరం

దివ్యాంగుల్లో పలువురికి పింఛన్లు అందడం లేదని, దీనిపై ఆరాతీయగా సదరం ధ్రువపత్రం లేకపోవడమే కారణమని తెలిసిందని, దీంతో ఈ నెల ఐదో తేదీన నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో సదరం శిబిరాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్టు మంత్రి అయ్యన్న చెప్పారు. నర్సీపట్నం, కోటవురట్ల, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాలకు చెందిన దివ్యాంగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తలసీమియా బాధితులకు నెలకు రూ.1500 పింఛన్ ఇవ్వాలని కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చాయని, నర్సీపట్నంలో బాధితులను గుర్తించాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. నర్సీపట్నం ఆస్పత్రికి అరకు ఎంపీ కొత్తపల్లి గీత రూ.20 లక్షలు మంజూరు చేశారని, ఈ నిధులతో ఎముకలకు సంబంధించిన ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి చెప్పారు.

మంత్రికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు

మంత్రి అయ్యన్నపాత్రుడు స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు ఆయనను కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచే జన్మభూమి

... మొదటి పేజీ తరువాయి

సభలు నోడల్ అధికారి అధ్యక్షతన జరగనున్నాయి. ప్రతి సభకు అధికారుల బృందం ఈసారి ఒక కంప్యూటర్, ప్రింటర్ తీసుకువెళ్లి వుంటుంది. సభల్లో అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించడం లేదా నిర్దేశిత గడువును పేర్కొంటూ రశీదు అందజేయాలి. ఈసారి సభల్లో ప్రధానంగా అధికారుల బృందం గ్రామీణ అభివృద్ధి, ఇప్పటివరకు కల్పించిన మౌలిక వసతులపై అంశాల వారీగా చర్చించనున్నది. 2014కు ముందు గ్రామాల్లో ఏ మేరకు అంతర్గత సిమెంట్ రహదారులు వుండేవి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయా గ్రామాల్లో కొత్తగా ఎన్ని కిలోమీటర్ల రహదారులు వేశారు, వ్యర్థాల నుంచి సంపద సృష్టి, భూగర్భ డ్రైనేజీల ప్రతిపాదన, నీటి సంరక్షణ ఆవశ్యకత, ఎల్‌ఈడీ బల్బుల ఏర్పాటులో పంచాయతీల ప్రగతి వంటి అనేక అంశాలను ప్రజలకు చెప్పేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లుచేశారు. అంతేకాకుండా ప్రజా సమస్యలపై వినతులు స్వీకరిస్తారు. వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల వినియోగం ప్రగతిపై చర్చిస్తారు. జిల్లాలో ముఖ్యంగా సంక్షేమం, గృహ నిర్మాణాల తీరు, సంపూర్ణ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేదుకు చేపడుతున్న చర్యలు, విద్యారంగ ప్రగతి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామ ఆర్థిక పరిస్థితి మెరుగుకు చేపడుతున్న కార్యక్రమాలు, సహజసిద్ధమైన వనరులు ఇసుక, నల్లరాయి, ఇతరత్రా ఆదాయ మార్గాల సద్వినియోగం, అభివృద్ధికి ప్రాధమికంగా చేపడుతున్న చర్యలు, ఆర్థిక వృద్ధి, విజన్-2022 తదితర అంశాలపై చర్చిస్తారు. వివరిరోజున వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన గ్రామాలకు బహుమతుల ప్రదానం ఉంటుంది.

పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ

ఆయా గ్రామాల్లో ఇప్పటికే ఎంపికచేసిన అర్హులకు జన్మభూమి సభల్లో పింఛన్లు, రేషన్‌కార్డుల ఐడీ నంబర్లు అందజేయనున్నారు. జిల్లాలో గత ఏడాది వివిధ మండలాల్లో 39,435 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన 32 వేల మందికి కార్డులు అందజేయనున్నారు. వీరితో పాటు అర్హతలు వుండి వేర్వేరు కారణాలతో కార్డులు పొందలేని వారికి కమిటీలతో చర్చించి కార్డులు అందజేసే ఏర్పాట్లు చేశారు. అక్కడికక్కడే కార్డులపై నిర్ణయం తీసుకునేలా ప్రతి నోడల్ అధికారికి వంద చొప్పున రేషన్ కార్డులు కేటాయించారు. అదేవిధంగా వివిధ రకాల పింఛన్ల కోసం దాదాపు 37,632 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నియోజకవర్గానికి రెండు వేల మందికి చొప్పున కొత్తగా పింఛన్లు అందించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో 15 నియోజకవర్గాల్లో 30 వేల మందికి పింఛన్లు జన్మభూమి సభల్లో అందనున్నాయి. అలాగే అన్ని అర్హతలుంటే సభల్లో వెంటనే ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద గృహాలు మంజూరుచేస్తారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా జన్మభూమి సభల్లో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 10.5 లక్షల మంది లబ్ధిదారులకు ఆరు రకాల సరుకులతో కూడిన చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు.

వివాదాలకు అవకాశం లేకుండా...

జన్మభూమి గ్రామ సభల్లో ప్రతిపక్షాలు వివాదాలు సృష్టించే అవకాశం వుందని భావిస్తున్న అధికారులు అవసరమైతే పోలీసులను మోహరించేందుకు ఏర్పాట్లు చేశారు. ఏజెన్సీ 11 మండలాల్లోని మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఈసారి జన్మభూమి సభలు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రూ.12 కోట్లు తాగేశారు!

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

విశాఖ నగరంతోపాటు జిల్లాలో 397 మద్యం దుకాణాలు, 124 బార్‌లు వున్నాయి. వీటిలో 67 మద్యం దుకాణాలు, 87 బార్లు నగరంలో వుండగా, మిగిలినవి రూరల్ పరిధిలో వున్నాయి. వీటన్నింటికీ ఆనందపురం (డిపో-1), జెర్రిపోతులపాలెం (డిపో-2) ఐఎంఎల్ డిపోల ద్వారా మద్యం సరఫరా జరుగుతుంది. నగరంతోపాటు తగరపువలస, భీమిలి ప్రాంతాల్లోని దుకాణాలకు డిపో-1 ద్వారా, మధురవాడ, పెందుర్తి సర్కిల్‌తోపాటు రూరల్‌లోని దుకాణాలన్నింటికీ డిపో-2 ద్వారా మద్యం సరఫరా అవుతోంది. సాధారణ రోజుల్లో రెండు డిపోలు కలిపి ప్రతిరోజూ నాలుగు కోట్ల రూపాయల విలువైన మద్యం, బీరు విక్రయాలు జరుగుతుంటాయి. అయితే కొత్త సంవత్సరం ఆరంభం సందర్భంగా డిసెంబర్ 31న వీటి విక్రయాలు ఒక్కసారి రెండు రెట్లు పెరిగిపోయాయి. 31న డిపో-1 నుంచి రూ.2.9 కోట్ల విలువైన 4,397 కేసుల లిక్కర్, 3,106 కేసుల బీర్లు, డిపో-2 నుంచి రూ.2.1 కోట్ల విలువైన 3,500 కేసుల లిక్కర్, మూడు వేల కేసుల బీర్లు మద్యం దుకాణాలకు తరలిపోయాయి. వీటితోపాటు డిసెంబర్ 31న మద్యం విక్రయాలు భారీస్థాయిలో వుంటాయి కాబట్టి మద్యం వ్యాపారులు ముందుగానే సరుకును డిపోల నుంచి విడిపించి తమ గోడౌన్లలో స్టాకు పెట్టుకున్నారు. డిసెంబర్ 28 నుంచి 30 తేదీల వరకూ డిపో-1 నుంచి ప్రతిరోజూ సగటున నాలుగు కోట్ల రూపాయల విలువైన సరుకును మద్యం వ్యాపారులు విడిపించుకుని వెళ్లారు. డిపో-2 నుంచి కూడా ఆ మూడు రోజుల్లో సగటున మూడు కోట్ల విలువైన సరుకుని తీసుకువెళ్లి నట్టు అంచనా. దీనిప్రకారం డిపో-1 నుంచి డిసెంబర్ 28 నుంచి 31 వరకు సుమారు రూ.15 కోట్ల విలువైన సరుకు, డిపో-2 నుంచి రూ.11 కోట్ల విలువైన సరుకుని వ్యాపారులు తీసుకువెళ్లారు. ఈ సరుకులో 40 శాతం సరుకుని డిసెంబర్ 28 నుంచి 30 వరకూ విక్రయించగా మిగిలిన సరుకుని 31న విక్రయించినట్టు వ్యాపారులు పేర్కొంటున్నారు. దీనిప్రకారం ఆదివారం ఒక్కరోజే సుమారు రూ.12 కోట్ల విలువైన మద్యం అమ్ముడైనట్టు లెక్క. సాధారణ రోజుల్లోని విక్రయాలతో పోల్చితే ఇది సుమారు రెండు రెట్లు ఎక్కువగా అని చెప్పుకోవచ్చు. డిసెంబర్ 31న రూరల్ జిల్లా కంటే నగర పరిధిలోనే ఎక్కువగా జరగడం గమనార్హం.



'పోలవరం' పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే

మాజీ మంత్రి కొణతాల

అనకాపల్లి టౌన్, జనవరి 1: జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన పోలవరాన్ని పూర్తిస్థాయిలో నిర్మించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. 2014 నాటి రేట్లు ఆధారంగానే ప్రాజెక్టు నిర్మాణ ఖర్చును భరిస్తామని కేంద్రం ప్రకటన చేయడం సమంజసం కాదన్నారు. ప్రాజెక్టు త్వరగా పూర్తికానప్పుడు ఏటా రేట్లు పెరుగుతాయన్నారు. అందుకు బాధ్యత కేంద్రమే వహించాలని పేర్కొన్నారు.

విభజన చట్టంలో హామీ అమలు చేయాలి

విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు అన్ని రాయితీలు రాష్ట్రానికి ఇచ్చి కేంద్ర సహకరించాలని కొణతాల కోరారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా కడపలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఉత్తరాంధ్రలో గిరిజనులు అధికంగా ఉన్నా విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం హామీ అమలు కాలేదన్నారు. ముఖ్యమంత్రి కూడా విభజన హామీలు అమలుకు అన్ని రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. వచ్చే బడ్జెట్‌లోనైనా నిధుల కేటాయింపులో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరారు.

పురుషోత్తపట్నం, పట్టిసీమలతో రైతుకు మేలు

పురుషోత్తపట్నం వద్ద ఎత్తిపోతల పథకం అందుబాటులోకి వస్తే విశాఖ తాగునీటి అవసరాలకు భారీగా నీరు అందుబాటులో ఉంటుందన్నారు. అప్పటి నుంచి రైవాడ నీటిని విశాఖకు మళ్లించకుండా ఆయా ప్రాంతాల రైతాంగ సాగుకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పురుషోత్తపట్నం, పట్టిసీమ నిర్మాణాల వలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. పోలవరం కుడి కాలువ నుంచి పట్టిసీమ ద్వారా 12 లక్షల ఎకరాలకు సాగునీరందడంతో ఆ ప్రాంత రైతులు వ్యవసాయాన్ని ఆనందంగా చేసుకుంటున్నారన్నారు. మార్చి నాటికి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పూర్తవుతుందని, దీనివలన రెండు లక్షల ఎకరాలకు సాగునీరందే అవకాశాలున్నాయన్నారు. రైవాడ నీటిని రైవాడ ప్రాంతానికే వదిలినట్లయితే ఆరువేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు. ఈ సమావేశంలో మలసాల కిశోర్, పి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

కళాభిమానులకు పండుగ

నేటి నుంచి మునగపాకలో సురభి నాటకోత్సవాలు



సురభి నాటకాలకు సిద్ధమవుతున్న వేదిక

మునగపాక, జనవరి 1 : సురభి నాటకోత్సవాలు మంగళవారం నుంచి మునగపాకలో ప్రారంభం కానున్నాయి. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 61వ జన్మదినం సందర్భంగా ఏర్పాటైన ఈ కార్యక్రమాలకు మొయిన్‌రోడ్డు పక్కనగల పెంటకోట వెంకటరావు స్థలం వేదిక కానుంది. రోజూ రాత్రి ఏడు గంటల నుంచి ప్రదర్శనలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా తొలిరోజు మంగళవారం రాత్రి శ్రీకృష్ణలీలలు, బుధవారం రాత్రి జై పాతాళభైరవి, గురువారం రాత్రి మాయాబజార్ నాటకాలు ప్రదర్శితం కానున్నాయని నిర్వాహకులు తెలిపారు.

132 ఏళ్ల చరిత్ర గల సురభినాటక సమాజం

సురభి నాటక సమాజానికి 132 ఏళ్ల చరిత్ర ఉందని ఈ నాటక సమాజంలో నటుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్.నాగేశ్వరరావు తెలిపారు. కడప జిల్లాలో 1885లో 'కీచకవధ' నాటకంతో సురభి గ్రామంలో ప్రదర్శన ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ నాటక సమాజం పేరు సురభిగా మారిపోయింది. ఈ నాటక సమాజంలో కుటుంబంలోని ప్రతి ఒక్కరూ నటులుగానే కొనసాగుతున్నారు. పుట్టిన పిల్లవాడి నుంచి మొదలుకొని చనిపోయే వరకు నాటక రంగమే వీరి జీవితం.

70 బృందాలకు ప్రదర్శనలు ఇచ్చేది నాలుగే..

సురభి నాటక బృందాలు 70 వరకు ఏర్పడ్డాయి. క్రమంగా నాటకాలకు ఆదరణ తగ్గడంతో ప్రస్తుతం సురభి నాటక బృందాలు నాలుగు మాత్రమే తమ ప్రదర్శనలను కొనసాగిస్తున్నాయి. మారుమూల ప్రాంతమైన మునగపాకలో గతంలో రెండు దఫాలు ప్రదర్శించి, ప్రస్తుతం మూడోసారి అవకాశం లభించడం చాలా అనందంగా ఉందని సురభి కళాకారుడు నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2013లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందని వివరించారు.

రహదారి భద్రతపై బైక్ యాత్ర

హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహనకు యువకుని సంకల్పం

విశాఖపట్నం, జనవరి 1: రోడ్డు ప్రమాదంలో ప్రాణ స్నేహితుడు మృతి చెందడాన్ని విశాఖ నేవల్ డాక్‌యార్డు ఉద్యోగి ధర్మేంద్ర జీర్ణించు కోలేకపోయాడు. ఏ ఒక్క యువకుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందకూడదని భావించాడు. రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సంకల్పించాడు. శ్రీహరిపురం నుంచి హైదరాబాద్ వరకు బైక్‌పై వెళుతూ దారి పొడుగునా ద్విచక్ర వాహనచోదకులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించాలని నిర్ణయించాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఈ యాత్రను ప్రారంభించాడు. తన ప్రాణ స్నేహితుడు సాల్మన్‌రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని, యువకులు రోడ్డు ప్రమాదాల్లో బలికాకూడదనే ఉద్దేశంతో ఈ అవగాహన యాత్ర చేపడుతున్నట్టు తెలిపాడు. ఈ యాత్రలో ప్రధాన జంక్షన్లు, సిగ్నల్ పాయింట్ల వద్ద ద్విచక్ర వాహనచోదకులకు అవగాహన కల్పిస్తానని వెల్లడించాడు.



ప్రాణాలు తీసిన కరెంట్

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి... ఒకరు కశింకోటలో.. మరొకరు అరకులో..

అగ్నిప్రమాదంలో వృద్ధురాలి సజీవదహనం

పూరిల్లు దగ్ధం... వృద్ధురాలికి దృష్టి లోపం... విద్యుత్ షార్టు సర్క్యూటే కారణం

కశింకోట,జనవరి 1 : మండలంలోని జమాదులపాలెంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో వృద్ధురాలు సజీవ దహనమయ్యింది. ఈ విషాదకరమైన సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జమాదులపాలెం గ్రామానికి చెందిన కరక రాజులమ్మ (80) పూరిపాకకు నిప్పంటుకోవడంతో సజీవ దహనమైంది. రాజులమ్మ వయస్సు మీద పడడంతో దృష్టి కూడా లోపించింది. దీంతో పూరింటికి నిప్పంటుకున్న సంగతి రాజులమ్మ గమనించలేకపోయింది. విద్యుత్ షార్టుసర్క్యూట్ కారణంగా పూరిపాకకు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదం సంభవించింది. దీంతో మంచంపై ఉన్న రాజులమ్మ మంటల్లో చిక్కుకొని సజీవంగా కాలి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. పూరిపాక నుంచి మంటలు చెలరేగి పైకి రావడంతో స్థానికులు ప్రమాదం జరిగినట్టు గుర్తించారు. స్థానికులు పాకలో ఉన్న రాజులమ్మను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే రాజులమ్మ అప్పటికే అగ్నికి అహుతయ్యింది. ఈ సంఘటనతో జమాదులపాలెంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతురాలి శరీరం గుర్తుపట్టలేని విధంగా కాలిపోయింది. మృతురాలికి కొడుకు అప్పలనాయుడు, మనుమడు ఉన్నారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కశింకోట పోలీసులు చెప్పారు.


జమాదులపాలెంలో పూరిపాకలో అగ్నిప్రమాదం జరిగిన దృశ్యం

విద్యుదాఘాతంతో గిరిజన యువకుడి మృతి

అరకురూరల్, జనవరి 1: మండలంలోని పెదలబుడు పంచాయతీ పరిధిలోని గరుడగూడ గ్రామంలో నీటి పథకం మోటారు వేయడానికి వెళ్లిన వంతల మోహనరావు(24) అనే గిరిజనుడు విద్యుదాఘాతానికి గురై సోమవారం మృతి చెందాడు. గ్రామస్థులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గరుడగూడ పంచాయతీలో కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా అవుతుంది. సోమవారం ఉదయం కొళాయిల నీరు వేయడానికి మోహనరావు వెళ్లాడు. ఫీజ్ పెట్టే సమయంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్టు గ్రామస్థులు తెలిపారు. మృతుడికి భార్య ఒక పాప ఉన్నారు.

ఏడు దుకాణాలు ఆహుతి

రూ.10 లక్షల ఆస్తి నష్టం


ఎగిసిపడుతున్న మంటలు

అనకాపల్లిటౌన్, జనవరి 1: స్థానిక బండిగాడివీధిలోని కూరగాయల చిల్లర వర్తకుల దుకాణాలు సోమవారం వేకువజామున అగ్నిప్రమాదానికి గురయ్యాయి. ఏడు దుకాణాలు కాలి బూడిద కాగా, కూరగాయలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వేకువజామున రెండున్నర గంటల సమయంలో మళ్ల చినఅప్పారావు దుకాణం నుంచి మంటలు ప్రారంభమయ్యాయని అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆడారి మల్లేశ్వరరావు, ఆళ్ల జగదీష్, ఎస్.అప్పారావు, పైడమ్మ, కాంతమ్మ, దాడి జగన్నాథం దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆస్తినష్టం సుమారు రూ.పది లక్షలు ఉంటుందని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. విద్యుత్ షార్టుసర్క్యూట్ వలనే ప్రమాదం జరిగిందని వారు భావిస్తున్నారు. అనకాపల్లితోపాటు చోడవరం అగ్నిమాపక శకటాన్ని కూడా అధికారులు రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

సంక్షిప్తం


పైకి లేచిన ఆటోను సరిచేస్తున్న దృశ్యం

గాలిలో లేచిన ఆటో

కృష్ణాదేవిపేట, జనవరి 1: అధిక లోడుతో వెళుతున్న ఆటో గాలిలో తేలియాడింది. ఈసంఘటన గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేటలో జరిగింది. ఆటోలో వేసిన లోడు వెనుకభాగంలో వేయడంతో ముందుకు తేలిపోయింది. డ్రైవర్ చాకచక్యంలో వ్యవహించడంతో ఎవరికీ ప్రమాదం జరగలేదు.

ఆటో బోల్తా: ఒకరి మృతి

రామన్నపాలెం(మాకవరపాలెం), జనవరి1: ఆటో బోల్తా పడిన సంఘటనలో సోమవారం ఒకరు మృతి చెందినట్టు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. రాచపల్లి గ్రామానికి చెందిన పట్నాల గోవింద (43) కూలీలను తీసుకొని జి.వెంటాపురం వదిలి పెట్టి తిరిగి వస్తుండగా.. రామన్నపాలెం రోడ్డులో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సమయంలో డ్రైవర్‌పై ఆటో పడిపోవడంతో అతడు మృతి చెందాడు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మాకవరపాలెం, జనవరి 1: మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టరపై కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎ.విజయ్‌కుమార్ తెలిపారు. కొండలఅగ్రహారంలో సర్పానది నుంచి ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. ఇసుక తరలింపునకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో కేసులు నమోదు చేశామన్నారు.

వైద్య సిబ్బందితో ఘర్షణపై ఫిర్యాదు

చోడవరంటౌన్, జనవరి 1: పట్టణంలోని అన్నవరం ప్రాంతానికి చెందిన గొన్నాబత్తుల రమేష్, మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్‌కు వైద్యం పొందేందుకు వచ్చారు. ఆ సమయంలో వైద్యుడు అందుబాటులో లేరు. డాక్టర్ వచ్చేంతవరకూ ఉండాలని ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న దాకమర్రి జానకి వారికి తెలిపింది. అయితే వెంటనే వైద్యం అందించాలని కోరడంతో సిబ్బంది నిరాకరించారు. డాక్టర్ వచ్చేంతవరకూ వేచి ఉండాలని కోరారు. దీంతో వారి మధ్య వాదోపవాదాలు జరిగి దుర్భాషలాడడంపై ఆమె చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్ఐ కె.మల్లేశ్వరరావు తెలిపారు.

స్కూల్ బస్సు ఢీకొని ఐదేళ్ల బాలుడి మృతి


మృతి చెందిన విద్యార్థి విశదీప్


రోదిస్తున్న తల్లి రేవతి

గుల్లేపల్లి(కె.కోటపాడు), జనవరి 1: మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో ప్రైవేట్ స్కూల్ బస్సు కింద పడి ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. కె.కోటపాడు ఎస్ఐ ఎంవీ రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుల్లేపల్లి గ్రామానికి చెందిన చుక్క విశదీప్(5) కె.కోటపాడులో శ్రీవేణు విద్యానికేతన్‌లో నర్సరీ చదవుతున్నాడు. ప్రతి రోజూ స్కూల్‌బస్సులో కోటపాడు స్కూల్‌కి వెళ్లి వస్తుంటాడు. సోమవారం కూడా స్కూల్ నుంచి 5.30 గంటల సమయంలో బస్సు దిగి మేనమామ, మేనత్తలైన కామిరెడ్డి నాయుడు, రాజుల ఇంటికి వెళుతుండగా ముందు నుంచి బస్సు ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలపాలైన విశదీప్‌ను కుటుంబ సభ్యులు, స్థానికులు కోటపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు శ్రీనివాస్, రేవతిలు భోరున విలపించారు.


విలపిస్తున్న తండ్రి శ్రీనివాస్

డ్రైవర్ నిర్లక్ష్యం వలనే తమ కుమారుడు మృతిచెందాడని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎస్ఐ ఎంవీ రమణ కోటపాడు ఆస్పత్రికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడు తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాస్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన కింతాడ గ్రామానికి చెందిన బస్ డ్రైవర్ గొంప అక్కునాయుడు పోలీసులు అదుపులో ఉన్నాడు.

రౌడీషీటర్ హత్య

ఘర్షణ ముసుగులో దాడి..

తలపై రాయితో కొట్టిన గుర్తుతెలియని వ్యక్తి

కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి


హత్యకు గురైన షేక్ కుమార్ (ఫైల్)

అక్కిరెడ్డిపాలెం, జనవరి 1: నూతన సంవత్సరం వేడుకల వేళ అక్కిరెడ్డిపాలెంలో రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో ఘర్షణకు దిగిన అతడి తలపై గుర్తుతెలియని వ్యక్తి బలంగా రాయితో కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.

షేక్ కుమార్ (24) కొంతకాలంగా అక్కిరెడ్డిపాలెం అప్పన్న కాలనీలో ఒంటరిగా నివసిస్తున్నాడు. కొంతమంది రౌడీలు, కిరాయిగూండాలతో సహవాసం చేసే కుమార్‌పై కంచరపాలెం, గాజువాక, న్యూపోర్టు పోలీస్ స్టేషన్లలో హత్యానేరంతో పాటు రౌడీషీటర్‌గా పలు కేసులు ఉన్నాయి. ఆదివారం రాత్రి కుమార్ మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై తిరుగుతుండగా పాత గాజువాక వద్ద పోలీసులు డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో కాలినడకన అక్కిరెడ్డిపాలెం చేరుకున్న కుమార్ స్థానిక మల్లమ్మ పేరంటాలు ఆలయం సమీపంలో కొందరితో కలసి అర్ధరాత్రి దాకా మద్యం తాగాడు. అదే సమయంలో అటుగా వెళుతున్న ఒక ద్విచక్ర వాహనదారుడిని కుమార్ దూషించాడు. దీంతో


పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

అతను వాహనాన్ని నిలిపి కుమార్‌తో గొడవ పడ్డాడు. ఈ నేపథ్యంలో స్థానికులు కొందరు అక్కడకు చేరుకున్నారు. అక్కడ ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో ఎవరో కుమార్ తలకుపై రాయితో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. కుమార్ స్పృహ తప్పిపడిపోగా స్థానిక ఆటో డ్రైవర్ ఒకరు తన ఆటోలో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ కుమార్ సోమవారం ఉదయం కేజీహెచ్‌లో మృతిచెందాడు. గాజువాక సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు, సీఐ ఇమ్మాన్యుయల్ రాజు, ఎస్ఐ మన్మథరావు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. ఈ వివాదంతో సంబంధం వుందన్న అనుమానంతో ముగ్గురు వ్యక్తులను గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిబద్ధతే పోలీసు బలం: ఎస్పీ రాహుల్‌దేవ్



పోలీసు సంఘం డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

విశాఖపట్నం, జనవరి 1: నిబద్ధతే పోలీసుల బలమని, పరిస్థితులేవైనా ఆత్మస్థైర్యంతో ముందడుగువేసే వారు పోలీసులని రూరల్ జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. కైలాసగిరి పాదాల వద్ద ఉన్న విశాలాక్షినగర్ ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన హాజరయ్యారు. జిల్లా పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఆర్మ్‌డ్ రిజర్వ్, రిజర్వ్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, అధికారులతో కలిసి వేడుకల్లో పాలుపంచుకున్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, వారి అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో కఠినమైన పరిస్థితులకు ఎదురీది చిత్తశుద్ధితో వ్యవహరించిన పోలీసులు జిల్లాకు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు.

విపత్కర పరిస్థితుల్లోనూ నిత్యం శ్రమించే స్పెషల్ పార్టీ పోలీసుల సేవలు అమూల్యమైనవన్నారు. అనంతరం అలాగే ఏపీ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం, జిల్లా పోలీసు శాఖ ముద్రించిన డైరీని ఆవిష్కరించి సిబ్బందికి అందజేశారు.

అలాగే, వేడుకల్లో భాగంగా సిబ్బంది ఒక్కొక్కరికీ స్పోర్ట్స్ షూ (బూట్లు) కానుకగా అందించారు. రూరల్ జిల్లాలోని పోలీసులందరికీ డైరీలు త్వరలో అందజేయనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

రైలు ప్రయాణికురాలికి అస్వస్థత

అనకాపల్లి స్టేషన్‌లో దించివేత ● ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలింపు



చికిత్స పొందుతున్న స్వర్ణలత

నెహ్రూచౌక్, జనవరి 1: విజయవాడ ప్యాసింజర్‌లో విశాఖపట్నం వెళ్తున్న ఓ మహిళ తీవ్రమైన కడుపు నొప్పికి గురయ్యారు. దీంతో ఆమెను అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో దించేసి స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి.

విశాఖపట్నానికి చెందిన ఎ.స్వర్ణలత పుట్టిన ఊరు అనపర్తికి వెళ్లి తిరిగి సోమవారం విశాఖకు వెళ్తుండగా మార్గమధ్యలో ఆమె తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. ట్రైన్ అనకాపల్లి వచ్చేసరికి తోటి ప్రయాణికులు స్వర్ణలతను స్టేషన్‌లో దించేసి రైల్వే సిబ్బందికి ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది 108 అంబులెన్స్ ఫోన్ చేయగా ప్రాథమిక వైద్యం అనంతరం.. అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. స్వర్ణలతతో పాటు ఆమె పిల్లలు నిహారిక, జస్వంత్ ఉన్నారు. ఆమె భర్తకు సమాచారాన్ని చేరవేశారు.

మంత్రి గంటా ఇంట్లో న్యూ ఇయర్ సందడి



మంత్రి గంటాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

విశాఖపట్నం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు స్వగృహం సోమవారం అధికారులు, అభిమానులతో కిటకిటలాడింది. ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో ఆయన 11 గంటల వరకు వారితోనే గడిపారు. ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎస్‌ఏ రెహమాన్, వుడా వీసీ బసంత్‌కుమార్, సీయూపీ భవానీ శంకర్, ఈఓ వసంతరాయుడు, మధురవాడ ఏసీపీ నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కాశీ విశ్వనాథం, కేదారి లక్ష్మి, విద్యా శాఖాధికారులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే పంచకర్లకు శుభాకాంక్షలు

ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుకు నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని సీతమ్మధారలోని ఆయన ఇంటికి వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కాంగ్రెస్‌కు ప్రజల నుంచి ఆదరణ

● ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు బాలరాజు



పి.బాలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మహిళా నాయకులు

నర్సీపట్నం టౌన్, జనవరి 1: కాంగ్రెస్‌పై ప్రజలకు రోజురోజుకీ నమ్మకం పెరుగుతోందని మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షుడు పి.బాలరాజు అన్నారు. సోమవారం నర్సీపట్నంలోని శారదా నగర్‌లో గల పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని మాజీ సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఏఎంసీ చైర్మన్‌లు.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కొత్తసంవత్సరంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజా సమస్యలపై మరింత పోరాటం చేస్తుందన్నారు.

టీడీపీ పాలనతో విసుగెత్తిపోయిన ప్రజలు మళ్లీ కాంగ్రెస్‌వైపే చూస్తున్నారని భవిష్యత్‌లో తమ పార్టీకి మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మీసాల సుబ్బన్న, వంతల సుబ్బారావు, వారా నూకరాజు, నాగరాజుతో పాటు పాడేరు, కొయ్యూరు మండలాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు




కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జేసీ సృజన, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, ఎస్పీ రాహుల్ దేవ్ (కుడి నుంచి)



విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కలెక్టర్ బంగ్లాలో పలువురు అధికారులు ప్రవీణ్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లాకు చెందిన పలువురు అధికారులతో పాటు అనధికారులు కూడా ఉన్నారు. దీంతో ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కలెక్టర్ బంగ్లా వద్ద సందడి వాతావరణం నెలకొంది. జాయింట్ కలెక్టర్ సృజన, వుడా వీసీ బసంత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా జేసీ-2 డాక్టర్ సిరి, డీఆర్‌వో చంద్రశేఖర్‌రెడ్డి, పరిపాలనాధికారి సూర్యప్రకాశరావు, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ అధికారులు గోపాలకృష్ణ, బాబ్జీరావు, ఆర్డీవో వెంకటేశ్వరరావు, సింహాచలం దేవస్థానం ఈవో రామచంద్రమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మెహర్‌ప్రసాద్, డీపీవో కృష్ణకుమారి, పౌర సరఫరాల శాఖ అధికారులు నిర్మలాబాయి, సువార్తవాణి తదితరులు కలెక్టర్‌ను కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సావిత్రీబాయి పూలే జయంతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు

ఎంవీపీకాలనీ, జనవరి 1: ఈ నెల మూడున జరగనున్న సావిత్రీబాయి పూలే జయంతికి సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ, ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినట్టు మంత్రి పేర్కొన్నారు. మూడున ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ భవన్‌లో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమం ఏయూ పరిశోధకుల ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ లేబర్ కమిషనర్ వరహాల రెడ్డి, ఏయూపరిశోధకులు పితాని ప్రసాద్, శ్యాం సుందరనాయుడు, సీహెచ్ ఆశాకిరణ్, వై.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్‌లకు గడువు పెంపు

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ(వుడా) పరిధిలో ముందస్తు అనుమతి లేకుండా లేఅవుట్లు వేసిన వారు వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు గడవును ఈ ఏడాది మార్చి వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

భూ క్రమబద్ధీకరణ పథకానికి(ఎల్‌ఆర్‌ఎస్) ప్రభుత్వం మే, 2013లో తొలుత అనుమతి ఇచ్చింది. అప్పటి నుంచి గడువు పెంచుకుంటూ వస్తోంది. గత డిసెంబరుతో గడువు ముగిసిపోగా ఇప్పుడు మరో మూడు నెలలు పెంచింది. అలాగే బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమును కూడా మార్చి వరకు పెంచింది. ఈ రెండింటికి గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ గడువు వర్తిస్తుంది. వాటిలో కొన్ని దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నందున, వారు కొన్ని పత్రాలు సమర్పించడానికి గడువు కోసం ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందని వుడా వీసీ బసంత్‌కుమార్ తెలిపారు.

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్ధశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు

డిఎస్సీ ప్రత్యేకం
పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

సంపత్ వినాయక ఆలయంలో కలెక్టర్ పూజలు


కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో పూజలు చేస్తున్న జిల్లా కలెక్టర్

జన్మభూమి సభలకు సీఎం రాక

విశాఖపట్నం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి-మావూరు సభలకు సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 11వ తేదీ వరకు సభలు జరగనున్న నేపథ్యంలో సీఎం ఏరోజు జిల్లాకు వస్తారనేది ఇంకా నిర్ణయించలేదన్నారు. సీఎం ఒక్కరోజు పర్యటనలో నగర పరిధిలో ఒకటి, గ్రామీణ మండలంలో మరొక సమావేశానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఏయే గ్రామాల్లో సభలకు హాజరవుతారనేది ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు.

జన్మభూమి సభల్లో రుణ మేళాలు

జిల్లాలో 14,600 యూనిట్ల చర్యలు

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి), జనవరి 1: జిల్లాలో జన్మభూమి-మావూరు కార్యక్రమాల సందర్భంగా పెద్దఎత్తున్న రుణమేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం నుంచి జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి జరగబోయే జన్మభూమి- మావూరు సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. షెడ్యూల్ ప్రకారం 11వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలను నోడల్ అధికారులు నిర్వహించాలని ఆదేశించారు. 925 గ్రామ పంచాయతీలు, 2,965 గ్రామాలు, 190 వార్డుల్లో కార్యక్రమాలు జరగాలన్నారు. సభల్లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న 21 వేల మందికి రేషన్ కార్డులు, ప్రతి నియోజవర్గానికి 2 వేల చొప్పున పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జన్మభూమి సభల్లో సుమారు 40 వేల ఇళ్లకు క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. జనవరి 11న జిల్లాలో 14,600 యూనిట్ల స్థాపనకు రుణాల మంజూరు చేస్తామన్నారు. సభల వద్ద అర్జీల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రోజూ అందే వినతులను అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామాలవారీగా విలేజ్ ప్రొఫైల్స్ తయారు చేయాలని ఆదేశించారు. సభల వద్ద వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యసిబ్బందిని కోరారు. సమావేశంలో జన్మభూమి-మావూరు స్పెషల్ ఆఫీసర్ వై.వి.అనురాధ, ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి, జేసీ సృజన పాల్గొన్నారు.


అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఎలమంచిలి విద్యార్థులు

ఎలమంచిలి జనవరి 1: అంతర్ విశ్వవిద్యాలయాల హాకీ పోటీలకు ఎలమంచిలి పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరక్టర్ ఎండీవీడీ.ప్రసాద్ తెలిపారు. పురుషుల విభాగంలో జె.గణేష్, బాలికల విభాగంలో జె.దేవి, పి.దేవి, ఎస్.యామిని, ఎం.వరలక్ష్మి, టి.విజయ మాధవి ఆంధ్రా యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. బాలురు జట్టు కర్ణాటక రాష్ట్రంలోని బెంగులూరు యూనివర్సిటీలోనూ, బాలికల జట్టు చెన్నైలోని అన్నామల్లై యూనివర్సిటీలో ఈ నెలాఖరును నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె.మాల్యాద్రి, పీడీ ప్రసాద్ అభినందించారు.

పవర్ లిఫ్టింగ్‌లో శ్రీశరణ్యకు స్వర్ణం

అనకాపల్లి టౌన్, జనవరి 1: విశాఖలోని బుల్లయ్య కాలేజిలో ఇటీవల జరిగిన ఆంధ్రాయూనివర్సిటీ ఇంటర్ కళాశాలల పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో ఎస్ఎస్ఎస్ హెల్త్ కేర్ జిమ్‌నకు చెందిన బి.శ్రీశరణ్య బంగార పతకం దక్కించుకుంది. 47 కిలోల విభాగంలో ఆమె ప్రతిభను కనబరిచి బంగార పతకంతో పాటు ఆంధ్రాయూనివర్సిటీ స్ట్రాంగ్ ఉమెన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమెను కోచ్ బి.బద్రినాథ్ అభినందించారు.


కోచ్‌తో విజేత శ్రీశరణ్య

రజకుల సంక్షేమానికి కృషి

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు

చోడవరం, జనవరి 1: రజకుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి జొన్నాడ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లాకు చెందిన రజక సంఘం నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానన్నారు. రజకుల ఐక్యతకు గ్రామీణ ప్రాంతంలో మండలాల వారీగా రజకుల వివరాలను సేకరించడంతో పాటుగా వారికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామాల్లో దోబీఘాట్‌ల నిర్మాణం ఇతర సహాయ సహకారాలను ప్రభుత్వపరంగా సాధించేందుకు సంఘటితంగా కలిసి పనిచేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు సంఘం ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకోటేశ్వరరావు, లక్ష్మణరావు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు చెపుతున్న నాయకులు

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.45
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.10
వంకాయలు(తెల్లవి)	రూ.40
వంకాయలు(నల్లవి)	రూ.40
బీరకాయలు	రూ.50
బెండకాయలు	రూ.40
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.50
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.13
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.35
చిక్కుడు	రూ.40
గోరుచిక్కుడు	రూ.40
బరబాటీ	రూ.30
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.70
మినపపప్పు	రూ.65
శనగ పప్పు	రూ.65
పంచదార	రూ.40
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.32
చింతపండు	రూ.180
మైదా	రూ.26

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.70
సన్‌ఫ్లవర్	రూ.85
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	380
విజయనగరం	384
శ్రీకాకుళం	384

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	102.00	97.00
విత్ స్కిన్	144.00	166.00
స్కిన్ లెస్	168.00	176.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	-----	-----
రెండో రకం	-----	-----
మూడో రకం	-----	-----

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి
2. నివాసం
3. అప్పు
4. క్షామం
5. తటాకం
6. భారం



పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్ధమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను చేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం చేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....


సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!



దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంబై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు



తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.100 : ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
శ్రీనివాసమ్: ఫిబ్రవరి 26, 27, 28 ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు : మార్చి 3వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24వ తేదీ ఖాళీ ఉంది

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం

APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333

పెరిగిన చలి.. తగ్గిన మంచు

మన్యంలో తాజా వాతావరణం

లంబసింగిలో 5, చింతపల్లిలో 6 డిగ్రీలు నమోదు

చింతపల్లి, జనవరి 1: విశాఖ మన్యంలో చలి తీవ్రత పెరిగినప్పటికీ మంచు ఉధృతి తగ్గింది. ఏజెన్సీ వ్యాప్తంగా ఒకటిరెండు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగినప్పటికీ పదిహేను రోజులుగా ఏక సంఖ్యలోనే నమోదవుతున్నాయి. సోమవారం లంబసింగిలో 5, చింతపల్లిలో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజంతా చలి తీవ్రత అధికంగానే ఉంది. ఉదయం, సాయంత్రం మంచు ఉధృతి బాగా తగ్గించి. రెండు రోజుల కిందట వరకూ ఉదయం, సాయంత్రం గిరిజన గ్రామాలు, రహదారులు శ్వేత వర్ణపు మంచు దుప్పటి కప్పుకుని ఉండేవి. దీంతో కాస్తంతా దూరంగానున్న వ్యక్తికూడా స్పష్టంగా కనిపించని పరిస్థితి. ప్రస్తుతం శీతల గాలులు అధికంగా వీస్తున్నప్పటికీ మంచు ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. దీంతో లంబసింగికి దూరాబారం నుంచి విచ్చేస్తున్న సందర్శకులు కాస్త నిరాశ చెందుతున్నారు.



లంబసింగిలో ఉదయం వాకింగ్ చేస్తున్న పర్యాటకులు

పుణ్యకోటి వాహనంపై పుండరీకాక్షుడు

- ఉపమాకలో ధనుర్మాసోత్సవాలు
- రోజుకో వాహనంపై స్వామి

ఉపమాక (నక్కపల్లి), జనవరి 1: ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి తిరువీధి సేవ పుణ్యకోటి వాహనంపై వైభవోపేతంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి పట్టుపీతాంబరాలతో పుణ్యకోటి వాహనంపై, పల్లకీలో గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ఆలయంలో ప్రధానార్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, అర్చకుడు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పూజా కార్యక్రమాలు, నిత్యహోమాలు, నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మాడవీధుల్లో స్వామి వారి ఊరేగింపు జరిగింది. అశ్వవాహనంపై స్వామి దర్శనమిచ్చారు. ఆలయ అధికారులు, శ్రీనివాసా సేవా సమితి ప్రతినిధులు కొప్పిశెట్టి సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.



చాపరాయి, అంజోడలో అపరిశుభ్రత



డుంబ్రిగుడ, జనవరి 1: మండలంలో ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా వున్న చాపరాయి, అంజోడ సిల్క్ ఫార్మ్, కొల్లాపుట్టు జలతరంగిణి వద్ద చెత్తాచెదారం వ్యర్థాలు పెరిగిపోతున్నారు. పర్యాటక శాఖ, స్థానిక పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో చెత్త సమస్య తీవ్రతరం అవుతున్నది. ఆయా ప్రదేశాల సందర్శనకు వచ్చే పర్యాటకులు తమ వెంట ఆహార పదార్థాలను తెచ్చుకుంటున్నారు. ఆయా ప్రదేశాల వద్ద వీటిని ఆరగించి, వ్యర్థాలను ఎక్కడికక్కడ పడేస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు, తదితర వ్యర్థాలతో ఆయా ప్రదేశాలు అందవిహీనంగా మారుతున్నాయి. చాపరాయిలో ఒక్క కుండీని మాత్రమే ఏర్పాటు చేశారు. దీనిలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడంలేదు. కుండీ నిండిపోయి వ్యర్థాలు చుట్టుపక్కల పేరుకుపోయాయి. ఇతర ప్రదేశాల వద్ద కుడా చెత్త పేరుకుపోయి, దుర్వాసన వస్తున్నది.

అంజోడ సిల్క్ ఫారం పరిస్థితి మరింత దారుణంగా వుంది. అందమైన ఈ ప్రదేశంలో ఎక్కడ చూసిన చెత్తాచెదారం కనిపిస్తున్నది. మందుబాబుల విచ్చలవిడితనం ఎక్కువైంది. ఖాళీ మద్యం సీసాలు, పగలగొట్టిన సీసాల పెంకులతో అధ్వానంగా వుంది. వర్షాకాలంలో చెత్తాచెదారం కుళ్లిపోయి కంపు కొడుతున్నది. మట్టిలో కలవని ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు అలాగే వుండిపోతున్నాయి. పర్యాటక ప్రదేశాల్లో పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని పర్యాటకులు కోరుతున్నారు.

వ్యర్థాలతో నిండిన అంజోడ సిల్క్ ఫార్మ్



పర్యాటకులు వదిలేసిన ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలు




మందుబాబుల ఆగడాలకు నిదర్శనం... ఈ చిత్రం....

పచ్చని ఒడిలో ప్లాస్టిక్ చిచ్చు

- 'అనంతగిరి' పర్యాటక ప్రదేశాల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు
- పెరిగిపోతున్న మట్టి, నీరు, గాలి కాలుష్యం

బొర్రా గుహలకు వెళ్లే దారిలో ప్లాస్టిక్ వ్యర్థాలు



అనంతగిరిరూరల్, జనవరి 1 : మండలంలో బొర్రా గుహలు, తాటిగుడ, కటిక జలపాతాలు, గాలికొండ వ్యూపాయింట్, కాఫీ తోటలు వున్న పర్యాటక ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య తీవ్రంగా వుంది. ముఖ్యంగా ములియాగుడ జంక్షన్ నుంచి బొర్రా గుహలకు వెళ్లే మార్గానికి ఇరువైపులా పలుచోట్ల చెత్తాచెదారం పేరుకుపోయింది. కొన్నిచోట్ల పంట పొలాల్లో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా వున్నాయి. వాటర్‌ప్యాకెట్లు, బాటిల్‌లు, భోజనం ప్లేట్లు, పాలిథిన్ కవర్లు... ఇలా అన్ని రకాల వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా కనిపిస్తున్నాయి. వీటిని నివారించకపోవడంతో పర్యాటక ప్రదేశాల అందాలను దెబ్బతీస్తున్నాయని స్థానికులు అభిప్రాపడుతున్నారు. ప్రస్తుతం పొలాలు పంటలు లేకుండా ఖాళీగా వుండడంతో పర్యాటకులు ఆయా ప్రాంతాల్లోని చెట్ల కింద, ఆరు బయట భోజనాలు చేస్తున్నారు. అనంతరం వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నారు. ఇవి పొలాల్లో పేరుకుపోయి, వ్యవసాయానికి ఇబ్బంది పడుతున్నట్టు గిరిజన రైతులు వాపోతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు గెడ్డల్లో చేరడంతో తాగునీరు కలుషితం అవుతున్నది. కొన్నిచోట్ల అతిగా పేరుకుపోయిన వ్యర్థాలను దహనం చేస్తుండడంతో వాయు కాలుష్యం ఏర్పడుతున్నది. మొత్తం మీద పర్యాటక ప్రదేశాల్లో పెరిగిపోతున్న వ్యర్థాల కారణంగా నేల, నీరు, వాతావరణం కాలుషితం అవుతున్నాయి. పర్యాటక శాఖ, పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి పర్యాటక ప్రదేశాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.



తాజంగి రిజర్వాయర్ ఐరిగేషన్ అతిథి గృహం సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం

- ఎక్కడపడితే అక్కడ కుప్పలుతెప్పలుగా వ్యర్థాలు
- కాలుష్య కాసారంగా మారుతున్న వైనం
- ప్లాస్టిక్ వ్యర్థాలతో పంట పొలాలు నిర్జీవంగా మారే ప్రమాదం
- ఆహార వ్యర్థాలతో పశువులకూ ముప్పు
- శృతిమించుతున్న మందుబాబుల ఆగడాలు
- బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం.... అక్కడే సీసాలు పారవేత

ఆంధ్రజ్యోతి పరిశీలన

పర్యాటక ప్రదేశాలకు.. ప్లాస్టిక్ ముప్పు

సందర్శనీయ ప్రాంతాల్లో పేరుకుపోతున్న చెత్తాచెదారం

లంబసింగి (చింతపల్లి) జనవరి 1: ఆంధ్ర కశ్మీర్ లంబసింగి, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాస్టిక్ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. ఇటీవల కాలంలో పర్యాటకుల రాక చాలా అధికమైంది. ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా అంతేస్థాయిలో పేరుకుపోతున్నాయి. లంబసింగి-తాజంగి రహదారికి ఇరువైపులా, తాజంగి రిజర్వాయర్ చుట్టుపక్కల, పంట పొలాలు, ఖాళీ స్థలాల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం, ఖాళీ మద్యం సీసాలు కనిపిస్తున్నాయి. పలుచోట్ల మద్యం సీసాల గాజు పెంకులు వున్నాయి. ప్రకృతి అందాలకు నిలయమైన లంబసింగిలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను నియంత్రించకపోతే పరిస్థితి చేయి దాటిపోతుందని, డంపింగ్ యార్డులా మారుతుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని నివారించి, లంబసింగిని సుందర ప్రదేశంగా రూపొందించాలని, ఇందుకు అవసరమైతే కఠిన నిబంధనలను సైతం అమలు చేయాలని కోరుతూ, ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తున్నారు.

స్థానికులకు వ్యర్థాల ముప్పు

ప్లాస్టిక్ వ్యర్థాలు అత్యంత ప్రమాదకరమని, ఇవి మట్టిలో కలిసిపోవాలంటే లక్ష సంవత్సరాలకుపైగా పడుతుందని పర్యావరణ వేత్తలు తరచూ హెచ్చరిస్తూనే వున్నారు. కానీ ప్లాస్టిక్, పాలిథిన్ వినియోగం తగ్గకపోగా, నానాటికీ పెరిగిపోతున్నది. పర్యావరణానికి ఇది అత్యంత ప్రమాదకరం. పర్యాటక ప్రదేశాలు, యాత్రా స్థలాల సందర్శనకు వెళ్లేవారిలో అత్యధిక శాతం మంది ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. ఆయా ప్రదేశాల వద్ద చెత్త కుండీలు, డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడికక్కడ పడవేస్తున్నారు. లంబసింగి-తాజంగి రహదారికి ఇరువైపులా, పంటపొలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తుండడంతో స్థానికుల పలురకాల ఇబ్బందులకు గురవుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు గాలికి కొట్టుకుపోయి, కిలోమీటర్లదూరం వ్యాపిస్తున్నాయి. పొలాల్లో పేరుకుపోయి, పంట సాగుకి అవరోధంగా మారుతున్నాయి. పరిస్థితి ఇదేవిధంగా వుంటే తమ భూములు పంటలు పండకుండా నిర్జీవంగా మారే ప్రమాదం వుందని గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక ప్లాస్టిక్ కవర్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను మిగిలి వున్న ప్లాస్టిక్ ఇక ప్లాస్టికేతర వస్తువులు(ముఖ్యంగా ఆహార పదార్థాలు) కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీనివల్ల అంటువ్యాధులబారిన పడే అవకావశం వుందని వైద్యులు చెబుతున్నారు.

పశువులకూ ప్రమాదమే

పర్యాకులు తాము తినగా మిగిలిన ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో వుంచి, అక్కడే పడేస్తున్నారు. వీటిని పశువులు ప్లాస్టిక్ కవర్లతో సహా తినేస్తున్నాయి. ప్లాస్టిక్ జీర్ణంకాక, కడుపులో పేరుకుపోయి, విషంగా మారి చనిపోతున్నాయి. ఏజెన్సీల్లో ఖరీఫ్ తరువాత పశువులను పొలాల్లో విడిచిపెట్టడం ఆనవాయితీ. పర్యాటక ప్రదేశాలకు చుట్టుపక్కల సంచరించే పశువులకు ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి ముప్పు వుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



తాజంగి రిజర్వాయర్ సమీపంలో చెత్త

ఇవే ప్లాస్టిక్ వ్యర్థాలు...

అన్ని రకాల క్యారీ బ్యాగులు, తాగునీటి సీసాలు, తాగునీటి గ్లాసులు, టీ కప్పులు, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ/పెరుగు ప్యాకెట్లు, భోజనం/అల్పాహారం కోసం వాడే ప్లేట్లు, చిరుతిండ్ల(ఫ్యాస్ట్ ఫుడ్స్) ప్యాకెట్లు, వీటితోపాటు మద్యం గాజు సీసాలు.



ఆంధ్ర కశ్మీర్ లంబసింగి(ఫైల్)

ప్లాస్టిక్ నియంత్రణకు ఏం చేయాలి....

- అన్ని పర్యాటక ప్రదేశాల్లో స్థానిక పంచాయతీకి చెందిన కొంతమంది యువకులతో కమ్యూనిటీ పోలీసింగ్ ఆఫీసర్స్(సీపీవో)ను ఏర్పాటు చేయాలి. వీరికి స్థానికంగానే ఉపాధి లభించేలా పలు చర్యలు చేపట్టాలి. పర్యాటక ప్రదేశాల్లో పరిశుభ్రత బాధ్యతను వీరికి అప్పగించాలి. ప్రతి పర్యాటకుడి నుంచి నామమాత్రపు యూజర్ చార్జీలను వసూలు చేయాలి. ఈ సొమ్ముతో పర్యాటక ప్రదేశాల్లో చెత్త కుండీలను ఏర్పాటు చేయాలి. కొంత సొమ్మును సీపీవోలకు గౌరవ వేతనంగా ఇవ్వాలి.
- పర్యాటకులు ప్లాస్టిక్, ఇతర అన్ని రకాల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్తకుండీల్లోనే వేసేలా సీపీవోలు చూడాలి. ఈ విషయంలో పర్యాటకులకు అవగాహన కల్పించాలి. అందరికీ తెలియజేసేలా మైక్‌లు, పోస్టర్ల ద్వారా ప్రచారం చేయాలి.
- అల్పాహారం, భోజన హోటళ్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాల వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలి.
- పర్యాటక ప్రదేశాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో అన్ని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర దుకాణాలు, రోడ్డుపక్క చిరువ్యాపారుల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేయించాలి. వినియోగదారులు వ్యర్థాలను వీటిల్లోనే వేసేలా ఆయా వ్యాపారులు చూడాలి. డస్ట్‌బిన్ ఏర్పాటు చేయని షాపు నిర్వాహకులకు జరిమానా విధించాలి. అయినా మార్పురాకపోతే షాపుని సీజ్ చేయాలి. ఈ చర్యలను ఐటీడీఏ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ శాఖలు సంయుక్తంగా చేపట్టాలి.
- బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేసినా, మద్యం సేవించినా వెంటనే అపరాధ రుసుం విధించే అధికారాన్ని సీపీవోలకు అప్పగించాలి. వీరు గీత దాటకుండా ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షిస్తుండాలి.

ఇతర సమస్యలు

- పర్యాటక ప్రదేశాల వద్ద మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడతో పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళల సమస్య వర్ణనాతీతం. దీనిని నివారించడానికి అన్ని పర్యాటక ప్రదేశాల వద్ద సరిపడ మరుగుదొడ్లు, మూత్రశాలలను నిర్మించాలి. వీటిని వినియోగించే వారి నుంచి నామమాత్రపు రుసుం వసూలు చేయాలి.
- పర్యాటక ప్రదేశాల వద్ద రక్షిత తాగునీటిని తక్కువ ధరకు అందించేలా ఆర్‌వో ప్లాంట్‌లను ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ బాధ్యతను సీపీవోలకు అప్పగించాలి.
- పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తున్న వారిలో 90 శాతం మంది సొంత లేదా అద్దె వాహనాల్లో వస్తున్నారు. పర్యాటక సీజన్‌లో వేల సంఖ్యలో వాహనాలు వస్తుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోతున్నది. దీనివల్ల పర్యాటకులతోపాటు ఆ మార్గంలో ప్రయాణించే వారు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను నివారించడానికి పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి చేసి, వాహనదారుల నుంచి కొద్దిపాటి రుసుము వసూలు చేయాలి. వీటి నిర్వహణను కూడా సీపీవోలకు అప్పగించాలి.

లంబసింగి, తాజంగిలను ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతాం



పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగిలను ఆదర్శనీయంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, వ్యర్థాలను పడేయడాన్ని నియంత్రించేందుకు పీసీవోలను నియమిస్తున్నాం. లంబసింగిలో ఐపీ సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తున్నాం. మందుబాబుల ఆగడాలను నియంత్రించడానికి ప్రత్యేకంగా పోలీసులను ఏర్పాటు చేస్తాం. పర్యాటక ప్రదేశాల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పేందుకు ఐటీడీఏ సహకారంతో ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తాం.

- పి.అనిల్, డీఎస్పీ, చింతపల్లి

వ్యర్థాల వల్ల ఆరోగ్య సమస్యలు



పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్, ఆహారవ్యర్థాల వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. ప్రధానంగా ఆహార పదార్థాలు కుళ్లిపోయి, దుర్వాసన వస్తుంది. ఈగలు, దోమలు పెరుగుతాయి. అతిసార, జీర్ణ సంబంధ సమస్య ఏర్పడతాయి. అంటురోగాలు ప్రబలే ప్రమాదం వుంది. వర్షం పడితే నీటి వనరులు కలుషితమవుతాయి. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జనను నియంత్రించేందుకు మరుగుదొడ్లు ఏర్పాటుచేయాలి.

- మహేశ్వరరావు, డీసీఎస్, చింతపల్లి సీహెచ్‌సీ

ఆంధ్రా ఊటీలో అమలుకాని నిషేధం

- యథేచ్ఛగా ప్లాస్టిక్, పాలిథిన్ వస్తువుల అమ్మకం
- ఎక్కడిక్కడ పేరుకుపోతున్న వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు
- 'స్వచ్ఛ భారత్'కు దూరంగా సీఎం దత్తత పంచాయతీ



అరకులోయ మెయిన్‌రోడ్డులో గిరిజన మ్యూజియం ప్రవేశ ద్వారానికి సమీపంలో పేరుకుపోయిన చెత్త

అరకులోయ, జనవరి 1: ఆంధ్రా ఊటీగా ప్రసిద్ధి చెంది, దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షిస్తున్న అరకులోయ అందాలను, ప్లాస్టిక్ వ్యర్థాలు దెబ్బతీస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దత్తత పంచాయతీలోని అరకులోయలో పారిశుధ్యం అధ్వానంగా వుంది. పట్టణంలోని ప్రధాన రహదారి, విశాఖ నుంచి వచ్చే మార్గం, పదామ్నపురం వెళ్లే రహదారి, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, చాపరాయి వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున ప్లాస్టిక్, పాలథిన్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయాయి. అరకులోయ మెయిన్ రోడ్డులో నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్నప్పటికీ ఎక్కడా డస్ట్‌బిన్‌లు లేకపోవడంతో వ్యర్థాలను రోడ్డుపైనే వేస్తున్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థలు ఒక్కటి కూడా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయలేదు. దీంతో స్వచ్ఛ అరకులోయ అనేది నినాదానికే పరిమితం అయ్యింది. ప్లాస్టిక్ వినియోగంపై పంచాయతీ అధికారులు నిషేధం విధించినప్పటికీ ఒక్క శాతం కూడా అమలు కావడంలేదు.

అమలుకాని ఆదేశాలు

అరకులోయను ప్లాస్టిక్‌రహిత పట్టణంగా తీర్చి దిద్దడానికి ప్రతి దుకాణానికి హెచ్చరిక నోటీసులు జారీ చేశారు. మూడు నెలలు క్రితం ఎమ్మెల్యే సర్వేశ్వరరావు... మండల అధికారులు, వర్తకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, పాలథిన్ వినియోగించరాదని, ప్లాస్టిక్‌ను నిషేధించాలని, ఎవరు విక్రయించినా, వినియోగించినా అపరాధ రుసుం విధించాలని నిర్ణయించారు. విక్రయించిన వారికి రూ.500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా వేస్తామన్నారు. ప్రతి దుకాణం వద్ద చెత్తడబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. దుకాణం ముందు చెత్తఉంటే రూ.500 జరిమానా వేయాలని నిర్ణయించారు. అనంతరం పట్టణంలో బ్యానర్లను ఏర్పాటు చేశారు. ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కానీ వాస్తవ రూపంలోకి వచ్చే సరికి షరా మామూలే. పర్యవేక్షణ లేకపోవడం, కేసులు నమోదు చేయకపోవడంతో పాలథిన్ కవర్ల యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. వీధుల్లో ఎప్పుడు చూసినా చెత్తాచెదారం దర్శనమిస్తున్నది. మద్యం షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య సంస్థల వారు చెత్తాచెదారాన్ని ఊరు బయటకు తీసుకెళ్లి రోడ్డు పక్కన డంప్ చేస్తున్నారు. డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నది. పట్టణవాసుకు దోమల బెడద పెరిగిపోయింది.

70 మందికి జరిమానాలు విధించాం



అరకులోయ పట్టణంలో పాలిథిన్, ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం అమల్లో ఉంది. దీనిని ఉల్లంఘించి పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు విక్రయించే వారిపై దాడులు జరిపాం. సుమారు 70 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు వసూలు చేశాం. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు చాటుమాటుగా అమ్ముతున్నారు. ఆకస్మింగా దాడులు నిర్వహించి, కఠిన చర్యలు తీసుకుంటాం. - **అచ్యుతరావు,** పంచాయతీ కార్యదర్శి

కొత్తపల్లికి చెత్తముప్పు

- జలపాతం వద్ద పేరుకుపోతున్న వ్యర్థాలు
- చెత్త కుండీలను ఏర్పాటు చేయాలని పలువురి సూచన



కొత్తపల్లి జలపాతం వద్ద చెత్తాచెదారం

కొత్తపల్లి (జి.మాడుగుల), జనవరి 1: పర్యాటక ప్రదేశంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కొత్తపల్లి జలపాతం పరిసరాల్లో చెత్తచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య చాపకింద నీరులా పెరుగుతున్నది. చాలా మంది పర్యాటకులు ఆహార పదార్థాలను ప్యాకింగ్ చేసుకుని, ఇక్కడకు వచ్చి భోజనం చేస్తుంటారు. ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు, గ్లాసులు, ఇతర వ్యర్థాలను వేయడానికి చెత్తకుండీలు లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్నారు. మెయిన్ రోడ్డు నుంచి జలపాతాల గేటు వరకు సుమారు 200 మీటర్ల మేర ఇరువైపులా చెత్తాచెదారం కనిపిస్తున్నది. చెత్త సమస్య తీవ్రతరం కాకముందే ఇక్కడ చెత్త కుండీలను ఏర్పాటు చేయాలని, వీటిని నిత్యం శుభ్రం చేయించాలని, ఈ బాధ్యతను పంచాతీయ అధికారులు చేపట్టాలని పర్యాటకులు సూచిస్తున్నారు. ప్రవేశ రుసుము ద్వారా వస్తున్న ఆదాయం నుంచి కొంతమొత్తాన్ని జలపాతం వద్ద పరిశుభ్రతకు వినియోగించాలని అంటున్నారు.

పాడేరు
నియోజకవర్గం
పాడేరు - చింతపల్లి - గూడెంకొత్తవీధి - కొయ్యూరు - జి.మాడుగుల

ఎంపీడీవోగా రెహ్మాన్ బాధ్యతల స్వీకారం

చింతపల్లి జనవరి 1: ఎంపీడీవోగా రెహ్మాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొయ్యూరులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రెహ్మాన్‌కు ఎంపీడీవోగా ఎఫ్‌ఏసీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఎంపీడీవోకు కార్యదర్శికులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


ఎంపీడీవోను కలిసిన ఉద్యోగులు

వార్తలు


ముగ్గులు వేస్తున్న మహిళలు

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

కొయ్యూరు, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించి మండల కేంద్రంలో సోమవారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించింది. మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహిళలకు ఈ పోటీలకు తరలి వచ్చారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు ముగ్గులు వేశారు. అలాగే నృత్య, పాటల పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు నరేష్, సీపీఐ నాయకులు దేముడు, బి.రమేష్, డి.కనకరాజు, కాకర స్వామినాయుడు, పి.సత్యనారాయణ, గిరిజన సమాఖ్య నేత గోకిరి చిన్నారావు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చడం సరికాదు

పాడేరు, జనవరి 1: మత్స్యకారులను గిరిజనుల జాబితాలో చేర్చాలనే ప్రభుత్వ యోచన సరికాదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స అన్నారు. ఎన్నో సమస్యలతో అన్ని రంగాల్లోనూ వెనుకబాటుకు గురైన గిరిజనలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు, అందుకు భిన్నంగా ఇతర కులాలను గిరిజనుల్లో చేర్పించి అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించి గిరిజనులను ఆందోళనకు గురి చేశారన్నారు. ఇటువంటి చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ముంచంగిపుట్టు, జనవరి 1: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రామక్రిష్ట డిమాండ్ చేశారు. ఆ సంఘం నూతన 2018 డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేయాలని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ వర్తింపజేయాలని, గిరిజన ప్రాంతంలో ఏకోపాధ్యాయ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.


పాడేరులో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు


చింతపల్లిలో బాలలతో కేక్ కట్ చేయిస్తున్న సీఐ


సీలేరులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంబరాలు... ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పాడేరు, జనవరి 1: రెవెన్యూ డివిజన్ కేంద్రం పాడేరులో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్థ రాత్రి నుంచి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి క్యాంప్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎమ్మెల్యే కేకును కట్ చేశారు. అలాగే సోమవారం ఉదయం ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసే వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని వీధుల్లో మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ రంగులతో ముగ్గులు వేశారు. అలాగే యువకులు సైతం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. దీంతో పట్టణంలో నూతన సంవత్సర వేళ సందడి వాతావరణం నెలకొంది.

సీలేరులో...

సీలేరు, జనవరి 1: సీలేరులో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2017 సంత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవ్సరానికి స్వాగతం పలికేందుకు సీలేరులో మార్కెట్ సెంటర్ క్రాస్ రోడ్డులో యువతీ, యువకులు ఆదివారం సాయంత్రం నుంచే వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. అలాగే చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించి భక్తి గీతాలను ఆలపించారు. అలాగే జెన్‌కో కార్యాలయాల్లో కేక్‌లను కట్ చేసి నూతన సంత్సర వేడుకలను జరుపుకున్నారు. ధారకొండ, దుప్పిలవాడల్లోనూ కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

చింతపల్లిలో...

చింతపల్లి జనవరి 1: మండలంలో నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. బాలల సంరక్షణ కేంద్రంలో పోలీసులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అంతర్ల బాలల సంరక్షణ కేంద్రంలో గిరిజన చిన్నారులు నివాసముంటూ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కేంద్రంలో చింతపల్లి సీఐ చంద్రశేఖరరావు కేక్ కట్‌చేసి విద్యార్థులకి, నిర్వాహకులకి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు మిఠాయిలు, కేక్‌లను పోలీసులు పంపిణీ చేశారు.

ఆంధ్రకశ్మీర్ లంబసింగిలో బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు

మందుబాటులకు చెక్ పెట్టిన చింతపల్లి పోలీసులు... 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

లంబసింగి (చింతపల్లి) జనవరి 1: ఆంధ్రకశ్మీర్ లంబసింగిలో చింతపల్లి పోలీసులు మందుబాటులకు చెక్ పెడుతున్నారు. సోమవారం సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో పర్యాటకులకు బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే...

గత నెల 27న 'లంబసింగిలో మందుబాటుల వీరంగం' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన పాడేరు ఐటీడీఏ రవి పట్టన్‌శెట్టి, చింతపల్లి డీఎస్పీ పి.అనిల్ మందుబాబులను నియంత్రించేందుకు వినూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా లంబసింగిలో మందుబాబుల కారణంగా పర్యాటకులు, స్థానికులకు అసౌకర్యం కలగకుండా బ్రీత్ ఎన్‌లైజర్ టెస్టులు నిర్వహించాలని నిర్ణయించారు. జనవరి ఒకటిన లంబసింగికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి రావడంతో మద్యం సేవించి వాహనాలను నడిపే వారికి కట్టడి చేసేందుకు బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహించారు. దీనిపై చింతపల్లి పోలీసులు కూడా లంబసింగి, తాజంగి ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ


బ్రీత్ ఎనలైజర్ పరీక్షిస్తున్న సీఐ

స్థానిక మాట్లాడుతూ... వీకెండ్ శని, ఆది, సోమవారాల్లో విధిగా బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే అవసరమైన అన్ని రోజులు బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు నిర్వహించి లంబసింగిలో స్వేచ్ఛయుతమైన వాతావరణం కల్పిస్తామని ఆయన చెప్పారు.

జన్మభూమి అర్జీలపై స్పందించండి

ఎంపీడీవో మధుమోహన్‌కుమార్

పాడేరు రూరల్, జనవరి 1: జన్మభూమి కార్యక్రమంలో వచ్చే అర్జీలపై వెంటనే స్పందించాలని ఎంపీడీవో ఉబ్బేటి మధుమోహన్‌కుమార్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత జన్మభూమి కార్యక్రమంలో ప్రజల సమస్యలపై తీసుకున్న అర్జీల్లో పరిష్కారం కానివి ఉంటే అందుకు కారణాలను వివరించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే ఈ జన్మభూమి కార్యక్రమంలో తీసుకున్న అర్జీలను ఆన్‌లైన్‌లో పొందుపర్చి వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కార్యాలయ సూపరిటెండెంట్ వల్లూరు నగేష్ కార్యదర్శులకు పలు సూచనలను అందించారు.

బాలసదనానికి యువకుల వితరణ స్ఫూర్తిదాయకం

పాడేరు, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా బాల సదనంలోని బాలలకు అవసరమైన సరుకులను అందించి, తమ వితరణను చాటుకోవడం అభినందనీయమని బాల సదనం ఇన్‌చార్జి, హుకుంపేట సీడీపీవో నాగమణి అన్నారు. గిరిజన సాధికారత, అభివృద్ధి వెల్ఫేర్ సొసైటీకి చెందిన యువకులు 60 మంది బాలల కోసం స్వీట్లు, దుప్పట్లు, బియ్యం, నోట్ పుస్తకాలను సోమవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా సీడీపీవో నాగమణి వారికి అభినందనలు తెలిపారు. నూతన సంవత్సర వేళ అనాథ బాలలకు ఆనందం పంచాలనే లక్ష్యంతోనే ఈ చిరుసాయాన్ని చేశామని యువకులు చెండా అయ్యప్ప, కొర్రా కోటేశ్వరరావు, దన్నేటిపలాసి రాంబాబు అన్నారు. అందరి సహకారంతో ఇటువంటి బాలలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు గొల్లోరి నీలకంఠం, రేగం అనిల్‌కుమార్, వంతాల చిన్నారావు, తదతరులు పాల్గొన్నారు.


బాలలకు వివిధ సామగ్రిని అందిస్తున్న సీడీపీవో నాగమణి, గిరి యువకులు

కాలమాన పట్టికను విధిగా అమలు చేయాలి: ఎంఈవో

చింతపల్లి, జనవరి 1: ఉపాధ్యాయులు విద్యా కాలమాన పట్టికను విధిగా అమలు చేయాలని ఎంఈవో పనసల ప్రసాద్ తెలిపారు. ఉపాధ్యాయుల పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీలను సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యూవీ గిరి ఆధ్వర్యంలో ఎంఈవో ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... పబ్లిక్, ఆప్షనల్ సెలవుల వివరాలు క్యాలెండర్లలో వున్నాయన్నారు. విద్యా క్యాలండర్ అనుగుణంగా పాఠశాల బోధన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గం

మాడుగుల - దేవరాపల్లి - కె.కోటపాడు - చీడికాడ

ఎంపీ ముత్తంశెట్టికి పలువురి శుభాకాంక్షలు

దేవరాపల్లి, జనవరి 1 : అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు స్థానిక ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సోమవారం అనకాపల్లి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వరదపురెడ్డి లలితానాయుడు, చల్లా తాతయ్యలు, బండారు దేముడునాయుడు, సీహెచ్.నరసింగరావు తదితరులున్నారు.



ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న భాస్కరరావు

సంక్షిప్తం



మంత్రి అయ్యన్నకు గవిరెడ్డి శుభాకాంక్షలు

చీడికాడ, జనవరి 1: రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకి సోమవారం మధ్యాహ్నం మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, ఎంపీపీ కుచ్చు కళావతి, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మతోపాటు పలువురు నాయకులున్నారు.

మాజీ ఎంపీ సబ్బం హరికి.....

అనకాపల్లి పార్లమెంట్ మాజీ సభ్యుడు సబ్బం హరికి చీడికాడ జడ్పీటీసీ మాజీ సభ్యుడు జి.సత్యనారాయణరాజు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కోనాం శివారు గిరి గ్రామాల గిరిజనులున్నారు.



యూటీఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

రోలుగుంట, జనవరి 1: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రోలుగుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ 2018 డైరీని, కేలండర్‌ను నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంఈవో ఎం.కిరణ్మయి సోమవారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. డైరీలో ఉపాధ్యాయుల సమాచారం, మండల, పాఠశాలల, వివిధ శాఖల అధికారుల సమాచారాలు ఉంటాయని ఆ సంఘం అధ్యక్షుడు బి.అప్పారావు తెలిపారు.

వీఆర్ఏల సర్వీసును క్రమబద్ధీకరించాలి

రోలుగుంట, జనవరి 1 : రాష్ట్రవ్యాప్తంగా 2012-2014 వరకు ఏపీపీఎస్సీ ద్వారా నేరుగా నియమించిన 4500 మంది వీఆర్ఏల సర్వీసును క్రమద్ధీకరించాలని, వారికి పే్‌స్కేల్ అమలు చేయాలని కోరుతూ ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వి.శ్రీధర్ ఆర్ అండ్ బీ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు నర్సీపట్నంలో వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏలకు అన్ని అర్హతలూ ఉన్నాయని, ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళనలో భాగంగా తమ సర్వీసును కూడా క్రమబద్ధీకరించి కనీసవేతనం అందజేయాలని కోరారు.



రోడ్లపైనే మురుగునీరు

వాకపల్లిలో అధ్వానంగా పారిశుధ్యం

వాకపల్లి (దేవరాపల్లి), జనవరి 1: మండలంలోని వాకపల్లిలో పారిశుధ్య నిర్వహణ ఘోరంగా ఉంది. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామని పదేపదే చెప్పే అధికారుల మాటలను పారిశుధ్య లోపం సవాలు చేస్తోంది. వాకపల్లిలో ఎక్కడ చూసినా రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తుంటుంది. స్వచ్ భారత్, పరిసరాల పరిశుభ్రత అంటూ మాట్లాడేవారికి ఇక్కడి పరిస్థితికి కనిపించకపోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. ప్రతివారమూ పల్లెనిద్ర, మనవూరు అంటూ పర్యటించే అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు గురించి ఏమాత్రమూ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్డు పైన కుళాయిల కోసం రోడ్డు పైనే పైపులైన్ వేశారు. ఆనీటితోపాటు గ్రామంలో వివిధ వీధుల్లో కాలువలు నిండిపోయి మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దేవరాపల్లి నుంచి, చీడికాడ, మాడుగుల వెళ్లడానికి అతి దగ్గర రహదారి కావడంతో ప్రతిరోజు ఆ రోడ్డు గుండా వాహనాలు తిరుగుతుంటాయి. నీరు రోడ్డు పైనే పారడంతో పాటు రెండు ఇళ్ల మధ్య మురుగు నీరు నిలిచి పోతుండడంతో స్థానికులు దుర్వాసన భరించలేకపోతున్నారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు



ఇళ్ల మధ్య నిలిచిన మురుగునీరు

అందరి సహకారంతో అభివృద్ధి

మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు



రామానాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నటీడీపీ నాయకులు

అప్పలరాజుపురం (చీడికాడ), జనవరి 1: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నూతన సంవత్సరంలో మాడుగుల నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని అప్పలరాజుపురంలో గల ఆయన నివాసానికి సోమవారం నాలుగు మండలాల టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

ఎంపీపీ కుచ్చు కళావతి, దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గాలి రవికుమార్, మాజీ ఎంపీపీలు పోతల పాత్రినాయుడు, రావాడ సింహాద్రినాయుడు, పోతల రమణమ్మ, కోనాం జలాశయం ఛైర్మన్ గండి ముసలినాయుడు, ఎంపీడీవో ఆర్‌ఎం.గ్లాడ్స్, తహసీల్దార్ పి.భాగ్యవతి, నాలుగు మండలాల పోలీస్ అధికారులు, సీడీసీ ఛైర్మన్ మజ్జి కుళ్లనాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు యర్రా అప్పారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు..

ఎమ్మెల్యే బూడికి పలువురి శుభాకాంక్షలు

దేవరాపల్లి, జనవరి 1: మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడుకు నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు స్వగ్రామం తారువ వెళ్లి సోమవారం తెలిపారు. మండల కేంద్రం దేవరాపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి నూతన సంవత్సర కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గవిరెడ్డి రామానాయుడును స్వగ్రామం అప్పలరాజపురం వెళ్లి నియోజకవర్గం అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మికి మండల స్థాయి అధికారులు వెల్లి కలసి శుభాకాంక్షలు తెలిపారు.

సమష్టిగా విజయసాధనకు కృషి చేయాలి

ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు

మాడుగుల, జనవరి 1: అందరూ సమష్టిగా పని చేస్తే సాధించలేనిది లేదని ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు అన్నారు. సోమవారం ఆయన మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావులను కలసిన నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నవంబర్ నుంచి తాను మాడుగుల నియోజకవర్గంలో పర్యటించి పలు గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నానని మంత్రికి, ఎంపీకి వివరించారు. అనంతరం మాడుగుల నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పైలాను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెను వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి అయ్యన్నను కలిసిన పైలా ప్రసాదరావు

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం

చోడవరం టౌన్, జనవరి 1: చోడవరం, మాడుగులలోని ఫొటో గ్రాఫర్స్ సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని చోడవరం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగరాల సురేష్ కోరారు.. స్థానిక స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ఏడు మండలాలకు చెందిన ఫొటో గ్రాఫర్లతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ద్వారా చేపట్టబోయే సేవా కార్యక్రమాలతో పాటు పలు సమస్యలపై చర్చించారు. సంఘం కార్యదర్శి జూరెడ్డి కల్యాణ్, సంయుక్త కార్యదర్శి కుప్పిలి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చీడికాడ, జనవరి 1 : చీడికాడ మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు ఎంతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రులు చింతకాయల అయన్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు జడ్పీటీసీ సభ్యురాలు పి.సత్యవతి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెతో పాటు జడ్పీటీసీ మాజీ సభ్యుడు జి.సత్యనారాయణరాజు, పీవీజీ కుమార్ తదితరులున్నారు. టీడీసీ సాంస్కృతిక రాష్ట్ర విభాగం మాజీ అధ్యక్షుడు కురచా నరసింహనాయుడుకు టీడీపీ, వైసీపీ నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షుడు యర్రా అప్పారావు, పరువాడ రామారావు, దేముడునాయుడు, టీడీపీనేతలు రెడ్డి సన్యాసినాయుడు, దొగ్గ అన్నంనాయుడు, కొల్లి సూరినాయుడు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

చోడవరం
నియోజకవర్గం

సంక్రాంతి కానుకల పంపిణీ

జుత్తాడ (చోడవరం రూరల్), జనవరి 1: మండలంలోని జుత్తాడలో చంద్రన్న సంక్రాంతి కానుకలను సోమవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మళ్ల అప్పలసత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు మళ్ల చినప్పడు, స్కూల్ కమిటీ ఛైర్మన్ పీలా గణేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దొడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



ఎమ్మెల్యే రాజుకు చలపతిరావు పరామర్శ

చోడవరం: ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే రాజు మాతృమూర్తి సావిత్రమ్మ మృతిపై తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ఆర్క్ ప్రసాద్ తదితరులున్నారు.

వీఆర్ఏల సర్వీసును క్రమబద్ధీకరించాలి

రోలుగుంట, జనవరి 1 : రాష్ట్రవ్యాప్తంగా 2012-2014 వరకు ఏపీ పీఎస్సీ ద్వారా నేరుగా నియమించిన 4500 మంది వీఆర్ఏల సర్వీసును క్రమద్ధీకరించాలని, వారికి పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వి.శ్రీధర్ ఆర్ అండ్ బి శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు నర్సీపట్నంలో వినతిపత్రం అందజేశారు. వీఆర్ఏలకు అన్ని అర్హతలూ ఉన్నాయని, ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళనలో భాగంగా తమ సర్వీసును కూడా క్రమబద్ధీకరించి కనీస వేతనం అందజేయాలని కోరారు. మంత్రిని కలిసినవారిలో ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి, కోశాధికారి రొంగల రామకృష్ణ, కేవై నాయుడు ఉన్నారు.



టీచర్స్ టెలిఫోన్ డైరెక్టరీ ఆవిష్కరణ

చోడవరం టౌన్, జనవరి 1: పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీలో గల ది చోడవరం మండల టీచర్స్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్‌లో టీచర్స్ టెలిఫోన్ డైరెక్టరీ, పీఆర్‌టీయూ కేలెండర్‌ను ఎంఈవో పి.అచ్యుతరావు సోమవారం ఆవిష్కరించారు. సొసైటీ అధ్యక్షుడు వి.గోవిందరావు, కార్యదర్శి ఎం.మహాలక్ష్మినాయుడు, ఉపాధ్యక్షుడు పైడిరాజు, సభ్యులు వి.లక్ష్మి, బి.శ్యామల, ఎంవీ స్వామి, డి.సువర్ణబాయి, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో



మాట్లాడుతున్న రవికుమార్...హాజరైన క్లబ్ సభ్యులు

వాసవీ క్లబ్ ద్వారా సేవల విస్తరణ

జిల్లా గవర్నర్ రవికుమార్

చోడవరం టౌన్: జనవరి 1: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా మరిన్ని సేవలు విస్తరించనున్నట్లు విశాఖ జిల్లా వి 208ఏ గవర్నర్ ఎం.రవికుమార్ అన్నారు.

పట్టణంలోని యలమర్తి సుబ్బారావు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్లబ్ ద్వారా అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించనున్నామని అన్నారు. దీనికి సంస్థ సభ్యులంతా సహకరించాలని కోరారు. అనంతరం వైశ్యులలో సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు. వీరితో పాటు 8మంది వైద్య ప్రముఖులను సన్మానించారు. విశాఖ ఉత్సవ్ యోగా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించిన బంగారు కృష్ణను అభినందించారు. అనంతరం కార్యవర్గం ఎన్నిక జరిపారు. అధ్యక్షుడిగా ఎస్వీ మాధవ (మధు), ప్రధాన కార్యదర్శిగా కల్లూరు వీర్రాజు (కేవీఆర్) నియమితులయ్యారు.

ఉపాధ్యక్షులుగా సాక రమేష్, పసుమర్తి భగవాన్, సంయుక్త కార్యదర్శిగా కె.అప్పల నరసింహం, కోశాధికారిగా వైవీ రమణమూర్తి, డైరెక్టర్లుగా ఆర్వీ బంగారు కృష్ణ, పీఎస్ శకుంతలరావు, పి.రాజేష్, ఉప్పల సాంబమూర్తి, కేవీ సుబ్బారావు, నున్న నాగేశ్వరరావు, పుట్టా నరేష్, కె.పిఆర్. కిశోర్, పి.జగదీశ్వరరావు, ఎస్వీ.వాసు, పి.శ్రీనివాసరావు, కె.భాస్కరరావు, పి.గణేష్ ఎన్నికయ్యారు. మాజీ గవర్నర్ కలగర్ల శేషగిరిరావు, రీజనల్ ఛైర్మన్ పి.సునీల్ కుమార్, ఎం రాము, కె.మహేశ్వరరావు, కె.వీర్రాజు, కేదారిశెట్టి గుప్త తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీలలో రవి విద్యార్థుల ప్రతిభ



విజేతలతో పాఠశాల కరస్పాండెంట్ మురళి

చోడవరం టౌన్, జనవరి 1: విశాఖ ఉత్సవ్‌లో భాగంగా జరిగిన యోగా పోటీలలో చోడవరం రవి కాన్వెంట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ బంటు మురళి తెలిపారు. 8 నుంచి 11 సంవత్సరాల బాలుర విభాగంలో జి.లయవర్దన్ ప్రథమ స్థానం, డి.రాంచరణ్‌సాయి తృతీయ స్థానం సాధించగా, బాలికల విభాగంలో డి.వెన్నెలశ్రీ ప్రథమ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా యోగా గురువు పుల్లేటి సతీష్‌ను, విద్యార్థులను ఏవో శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పోలవరం ద్వారా రైతుల సాకారం : ఎమ్మెల్సీ చలపతిరావు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు

చోడవరం టౌన్, జనవరి 1: సమాజసేవకు ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా అంకితం కావాలని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. పట్టణంలోని ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన సమా ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంస్థ డైరెక్టర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రైతుల కల సాకారమవుతుందని అన్నారు. దీనిని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం తన 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చినఅప్పన్నపాలెం, వీరవిల్లి అగ్రహారం గ్రామాలకు చెందిన మహిళలకు చీరలు అందజేశారు. ఈ సమావేశంలో చోడవరం ఫారెస్టు రేంజ్ అధికారి రాంనరేష్ బర్లంగి, ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ బ్రాంచి మేనేజర్ రమణమూర్తి, అల్లు తాతంనాయుడు, దేముడు మాస్టారు, గుడిమెట్ల సత్యనారాయణ, ప్రేమసమాజం రాజు, సుబ్బరాజు, ఏడమ్స్ వెంకటరావు, సంస్థ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

సాధికారత మిత్రలకు ముగిసిన శిక్షణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

రోలుగుంట, జనవరి 1: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించడం, వారి సమస్యలను తెలుసుకుని నేరుగా ప్రభుత్వాధికారులకు తెలియజేయడం కోసం నియమించిన సాధికారత మిత్రలకు ఐదురోజులపాటు నిర్వహించిన శిక్షణ ఆదివారం ముగిసింది.

డ్వాక్రా గ్రూపుల్లో 8వ తరగతి వరకు చదువుకుని చురుగ్గా పాల్గొనే మహిళలను సాధికారత మిత్రలుగా ఎంపిక చేశారు. వీరికి 35 కుటుంబాల బాధ్యతలను అప్పగించారు. రోలుగుంట మండలంలోని మొత్తం 1092 వెలుగు సంఘాలు ఉన్నాయి. వీటిలో 102 ఎస్సీ, 40 ఎస్టీ, 878 బీసీ సంఘాలతోపాటు 72 ఇతర సంఘాలు ఉన్నాయి. మొత్తం 12403 మంది సభ్యులు ఉన్నారు. వీటిని 552 క్లస్టర్లుగా విభజించి 35 కుటుంబాలకు ఒక్కరు చొప్పున సాధికారత మిత్రలకు రోజుకు నాలుగు గ్రామాలకు చెందిన 100 మంది సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

వీఆర్ఆర్ పేటలో ఘనంగా శౌర్య దినోత్సవం

విజయరామరాజుపేట (బుచ్చెయ్యపేట) జనవరి 1 : 1818లో జనవరి1 జరిగిన భీమ్-కారేగావ్ యుద్ధంలో గెలిచిన మహర్ సైనికుల స్మృత్యర్థం సోమవారం రాత్రి విజయరామరాజుపేట అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా శౌర్యదినోత్సవం నిర్వహించింది. ముందుగా ర్యాలీ నిర్వహించారు. యువజన సంఘాధ్యక్షుడు నేతల భోగేష్ మాట్లాడుతూ, నాటి భీమ్-కారేగేవ్ యుద్ధంలో పీష్వా



ర్యాలీ నిర్వహిస్తున్న యువజన సంఘ సభ్యులు

సైనికులపై 500 మంది మహార్ సైనికులు పోరాడి గెలిచి, మాలల గుండెల్లో మహాధైర్యాన్ని నింపారని అన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం

చోడవరం టౌన్, జనవరి 1: చోడవరం, మాడుగులలోని ఫొటో గ్రాఫర్స్ సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని చోడవరం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగరాల సురేష్ కోరారు.. స్థానిక స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో ఏడు మండలాలకు చెందిన ఫొటో గ్రాఫర్లతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ద్వారా చేపట్టబోయే సేవా కార్యక్రమాలతో పాటు పలు సమ



సమావేశంలో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

స్యలపై చర్చించారు. సంఘం కార్యదర్శి జూరెడ్డి కల్యాణ్, సంయుక్త కార్యదర్శి కుప్పిలి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గం

నర్సీపట్నం - గొలుగొండ - నాతవరం - మాకవరపాలెం

పేదలకు దుప్పట్లు పంపిణీ

గిడుతూరు(మాకవరపాలెం), జనవరి 1: అభశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్టు సంస్థ అధ్యక్షుడు మిడతాన వెంకట రమణ సోమవారం తెలిపారు. ఎటువంటి ఆధారం లేని 30 మంది పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చినబాబు, సంస్థ సభ్యుడు నాయుడు పాల్గొన్నారు.



దుప్పట్లును పంపిణీ చేస్తున్న దృశ్యం

సంక్షిప్తం

నేడు మూడు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు

గొలుగొండ, జనవరి 1: మండలంలో మంగళవారంనాడు ఏఎల్‌పురం, సీహెచ్. నాగాపురం, కృష్ణాదేవిపేట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంవీ సువర్ణరాజు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు బృందాలు గ్రామసభలు నిర్వహించి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. లబ్ధిదార్లు సద్వినియోగపర్చుకోవాలన్నారు.

మాకవరపాలెంలో..

మండలంలోని మూడు గ్రామాల్లో జన్మభూమి సభలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్టు ఎంపీడీవో ఉదయశ్రీ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నేటి నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 2వ తేదీన జి.గంగవరంలో ఎంపీడీవో బృందం, శెట్టిపాలెంలో తహసీల్దార్ టీమ్, పెద్దిపాలెంలో ఈవోపీఆర్డీ బృందం, జన్మభూమి సభల్లో పాల్గొంటాయని తెలిపారు.

ఆధునిక సేవలతో 108 వాహనం


108 వాహనం ప్రారంభం

మాకవరపాలెం, జనవరి 1: అత్యంత ఆధునిక పరికరాలతో 108 వాహనం మండలానికి మంజూరైందని జోనల్ మేనేజరు లోకేష్‌కుమార్ తెలిపారు. రెండు నెలలుగా 108 లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం మాకవరపాలెం పీహెచ్‌సీ వద్ద 108 వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతి వికాస్ గ్రూపు కంపెనీ సహకారంతో ఈ వాహనం మంజూరు అయిందన్నారు. ప్రస్తుతం వాహనంలో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు, ఈసీజీ, బీపీ, వెంటిలేటరు, ఏసీ వంటి పరికరాలు ఉన్నాయన్నారు.

చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోండి

వజ్రగడ (మాకవరపాలెం), జనవరి1: ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న కానుకలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి కమిటీ సభ్యుడు అప్పలనాయుడు తెలిపారు. సోమవారం సంక్రాంతి కానులను ఆయన పంపిణీ చేశారు. బెల్లం,పంచదార, నెయ్యి, కందిపప్పు, నూనెలను అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు టి.గోవింద్ పాల్గొన్నారు.



మంత్రి అయ్యన్నపాత్రుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీవో సూర్యారావు, తహసీల్దార్ వీవీ రమణ


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధాశారద, వైద్యులు


మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు


సందడిగా నూతన సంవత్సర వేడుకలు

నర్సీపట్నం టౌన్, జనవరి 1: రాష్ట్ర ఆర్‌అండ్‌బీశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం 8 గంటల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు, జిల్లాఅధికారులు, ఎంఎల్‌ఏలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి బారులు తీరారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నూకాంబిక దేవస్థానం చైర్మన్ మళ్ల సురేంద్రలు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేసి తినిపించారు. అలాగే నర్సీపట్నం ఆర్డీవో కె.సూర్యారావు, తహసీల్దార్‌లు వీవీరమణ, కనకారావు, అంబేడ్కర్, పంచాయతీరాజ్ ఈఈ సంపత్‌కుమార్, నర్సీపట్నం డీఎఫ్‌వో డాక్టర్.జి.శేఖర్ బాబు, నర్సీపట్నం టౌన్ సీఐ సింహాద్రినాయుడు, రూరల్ సీఐ రేవతమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సీపట్నం ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ సుధాశారద, వైద్యులు, సిబ్బంది కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. అలాగే ఎంపీపీలు సుకల రమణమ్మ, సింగంపల్లి సన్యాసిదేముడు, సుర్ల లక్ష్మీనారాయణలు శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోపీనాథ్, ఏపీటీఎఫ్ నాయకులు ప్రకాశరావు, నర్సీపట్నం బార్‌అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడులను కౌన్సిలర్‌లు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణాదేవిపేటలో..

నూతన సంవత్సర వేడుకలను సోమవారం గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఏఎల్‌పురం, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, లింగంపేట, కొంగశింగి, సీహెచ్ నాగాపురం గ్రామాల్లో ఇంటి ముందర రంగుల రంగవళ్లులు వేశారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఉద్యోగులు, చిన్నారులు, విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కృష్ణాదేవిపేట పోలీస్‌స్టేషన్, అంగన్‌వాడీ కేంద్రాల్లో, శరభన్నపాలెం జంక్షన్ వద్ద కొయ్యూరు సీఐ పీవీ ఉదయకుమార్, ఎస్ఐ రమేష్, స్థానిక జడ్పీటీసీ సభ్యుడు తారక వేణుగోపాల్, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


మాకవరపాలెం:పైడిపాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు


గొలుగొండ: ఎంపీపీ లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


కృష్ణాదేవిపేటలో కేక్ కట్ చేస్తున్న సీఐ ఉదయకుమార్, ఎస్ఐ రమేష్

గొలుగొండలో..

మండలంలో పలు గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికార్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఒకరినొకరు అభినందించుకున్నారు. పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. నర్సీపట్నం ఏఎంసీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడుకు మండలంలోని అధికారులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణకు పలువురు దేశం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

మాకవరపాలెంలో..

మండలంలోని పైడిపాలలో అబ్దుల్ కలాం యూత్ అధ్యక్షుడు పి.ప్రసాద్ ఆధ్వరంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రుత్తల జ్యోతి కేక్‌ను కట్ చేశారు.అనంతరం విద్యార్థినులు సామాజిక అంశాల్ని ప్రతిబింబించే స్కిట్‌లు, నృత్య ప్రదర్శనలు అలరించాయి. అలాగే మాకవరపాలెం అవంతి కాలేజిలోని, తామరం, కొండలఅగ్రహారం గ్రామాల్లో నూతన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ విజయ్‌కుమార్ ముందస్తు చర్యలు తీసుకున్నారు.

నాతవరంలో..

మండలంలో నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సన్యాసిదేముడు, జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణలకు ఉపాధ్యాయ సంఘాల నేతలు సుర్ల రామ్మూర్తి, కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు.

నాతవరంలో బీజేపీ నాయకులు పేరూరి బుల్లిదొర, ఎల్.విక్రమ్‌లు కార్యకర్తలకు స్వీట్లు పంచి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అలాగే రామన్నపాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్తినులు రంగవల్లికలు తీర్చిదిద్దారు. బాలురు థింసా నృత్యంతో ఆకట్టుకున్నారు. ఎంఈవోకు ఉపాధ్యాయులంతా శుభాకాంక్షలు తెలిపారు.

నర్సీపట్నం అర్బన్‌లో..

మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మంత్రి అయ్యన్న తనయుడు రాజేష్ తొమ్మిది గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుకల రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో జయమాధవి, కార్యాలయ సిబ్బంది ఎంపీపీ సుకల రమణమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

నర్సీపట్నం రూరల్‌లో..

నర్సీపట్నం పరిసర గ్రామీణప్రాంతాలలో నూతన సంవత్సర వేడుకలు హోరెత్తించాయి. ఆదివారం రాత్రి నుంచే ప్రతి ఇంటి ముంగిటా రంగవల్లులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికాయి. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచి కుటుంబ సమేతంగా ఆలయాలను దర్శించుకుని నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. యువకులు, ఆత్మీయులు, అధికారులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ కేకులు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.


నాతవరం: ఎంపీపీ సన్యాసిదేముడికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపాధ్యాయులు


నర్సీపట్నం అర్బన్: ఎంపీపీ రమణమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది


నర్సీపట్నం రూరల్ : మెడాల్ ల్యాబ్‌లో కేక్ కట్‌చేస్తున్న యువకులు

పాయకరావుపేట నియోజకవర్గం

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

పాయకరావుపేట, జనవరి 1: పాయకరావుపేట మండలంలో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి 7వ తేదీ వరకు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉదయం నక్కపల్లిలో రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు నియోజకవర్గస్థాయి కార్యక్రమం ప్రారంభించనుండగా, మధ్యాహ్నం రెండు గంటలకు వెంకటనగరం, కండిపూడి గ్రామాల్లో జన్మభూమి జరుగుతుంది.

సంక్షిప్తం



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

చర్చిలో చీరల పంపిణీ

కోటవురట్ల, జనవరి 1: కొత్త సంవత్సరం పురస్కరించుకుని పలు చర్చిల్లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. తంగేడు బేతస్థ ప్రార్థన మందిరంలో పాస్టరు ఎస్.ఎలీషా ఆనంద్, సత్యాడ దాసు ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు వృద్ధులకు వస్త్రాలను అందజేశారు.



ఎమ్మెల్యేకు సమస్య వివరిస్తున్న మహిళ

భర్త నుంచి రక్షణ కల్పించండి

ఎమ్మెల్యేకు మహిళ వినతి

పాయకరావుపేట, జనవరి 1: రోజూ తాగివచ్చి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న తన భర్త నుంచి రక్షణ కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వంగలపూడి అనిత వద్ద మాసాహెబ్‌పేటకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.కనకరత్నం కోరారు. సోమవారం పాయకరావుపేట వచ్చిన ఎమ్మెల్యే వి.అనితను ఆమె కలిశారు. తన భర్త చక్రరావు గత కొంతకాలంగా తాగి వచ్చి తనను, తన పిల్లలకు కొడుతూ వేధిస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై గ్రామ పెద్దల వద్ద పలుమార్లు పంచాయతీ పెట్టినా మార్పు రాలేదన్నారు. ఆదివారం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి కోడి గుడ్లన్నీ ధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో వస్తువులన్నీ ధ్వంసం చేశాడని కన్నీటి పర్యంతమయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వి.అనిత బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ ఎల్.రామకృష్ణకు సూచించారు. చక్రరావును కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎస్ఐ తెలిపారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

కోనవానిపాలెం(ఎస్.రాయవరం), జనవరి1: మండలంలోని తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో సోమవారం చంద్రన్న సంక్రాంతి సరుకుల పంపిణీ ప్రారంభమైంది. గ్రామంలో వున్న 220 కుటుంబాలకు రేషన్‌డిపో వద్ద జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కోన అప్పలరాజు వీటిని అందజేశారు.

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే అనిత
- రాజకీయనేతల ఇళ్లలో సందడి

పాయకరావుపేట, జనవరి 1: పాయకరావుపేట నియోజకవర్గంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంగలపూడి అనిత కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆమెకు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు పట్టణంలోని పాండురంగస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, యాళ్ళ వరహాలబాబు, మజ్జూరి నారాయణరావు, బొంది కాశీవిశ్వనాథం, బోయిడి శ్రీను, దేవవరపు వెంకట్రావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, ఉరుకుట్ల వెంకటరమణ, పల్లా విలియం కేరి, సూరా సుబ్రహ్మణ్యం, చిక్కాల శ్రీను, చించెలపు ప్రదీప్, కట్టా శ్రీను, దేవవరపు గోవిందు, గీసాల పద్మ, దేవాది మంగాదేవి, ఎం.రామాకుమారి పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోట నగేష్‌ను గజమాల, పూల కిరీటంతో అభిమానులు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ అంగులూరి లక్ష్మిశివకుమారి తోట నగేష్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీను, పెంకే శ్రీను, బోయిడి రాజబాబు, అల్లు అప్పారావు, అక్కిరెడ్డి వరహాలు, ఇంజరపు సూరిబాబు, ఐ.ఎన్.మూర్తి, గారా చంటి, కువల కుమార్, వామాల శ్రీను, ముక్కుడుపల్లి నాగరాజు పాల్గొన్నారు. పాయకరావుపేట



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిత

సర్పంచ్ ధనిశెట్టి నాగమణి, మండల వైసీపీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ అల్లాడ శివకుమార్ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పెంటకోటలో జడ్పీ ఫ్లోర్ లీడర్, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చిక్కాల రామారావు స్వగృహంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా వేడుకలు నిర్వహించారు. గుంటపల్లి గ్రామంలో గెడ్డం చలపతిరావు ఫౌండేషన్ అధ్యక్షుడు, టీడీపీ నాయకుడు గెడ్డం బుజ్జి స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు గెడ్డం బుజ్జిని



కొత్తసంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిత

గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గెడ్డం కన్నబాబు, పల్లి దుర్గారావు, జగ్గన్నదొర తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో

నక్కపల్లి, జనవరి 1: నక్కపల్లి మండలంలోని వివిధ రాజకీయపార్టీ నాయకుల శిబిరాల్లో కొత్త సంవత్సర సందడి నెలకొంది. సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తలు వీసం రామకృష్ణ నివాసం వద్ద జరిగిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు, సర్పంచ్ ఎరుపిల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వెలగా ఈశ్వరరావు, లొడగల చంద్రరావు, మాజీ సర్పంచ్ మీసాల బాబులు, ఎల్లేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్ అభిమానులు నియోజకవర్గం నేత గెడ్డం బుజ్జిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సేవాదళ్ సభ్యులు గణేష్, సతీష్, భాను, సత్య, రవి, స్వామి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ఎస్‌వీ సత్యనారాయణ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. టీడీపీకి చెందిన మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, కొప్పిశెట్టి బుజ్జి, హరిబాబు, దేవవరపు శివ, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు కురందాసు నూకరాజు, వెలగా శ్రీనివాసరావు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



రామకృష్ణకు శుభాకాంక్షలు చెబుతున్న వెసీపీ నేతలు



గెడ్డ బుజ్జిని గజమాలతో శుభాకాంక్షలు చెప్పిన అభిమానులు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వెలవెల

- కొత్త సంవత్సర వేడుకల ప్రభావం
- తొలి రోజు బోణీ లేదు

నక్కపల్లి, జనవరి1: రిజిస్ట్రేషన్లపై కొత్త సంవత్సర వేడుకల ప్రభావం పడింది. నిత్యం రద్దీగా వుండే నక్కపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెలవెలబోయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగకపోవడం విశేషం. సగటున రోజుకు నక్కపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 10 నుంచి 15 రిజిస్ట్రేషన్లు జరిగేవి. డిసెంబర్ నెలకు సంబంధించి 380 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా, రూ.1.15 కోట్ల ఆదాయం ఈ శాఖకు చేకూరింది. కొత్త సంవత్సరం వేడుకలు, మౌఢ్యమి కారణంగా రిజిస్ట్రేషన్లు జరగడం లేదు.



ఖాళీగా ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయం

గ్రామస్థాయి నుంచి సంఘం బలోపేతం

- భవన నిర్మాణ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు నర్సింహమూర్తి

పాయకరావుపేట, జనవరి 1: గ్రామస్థాయి నుంచి భవన నిర్మాణ కార్మిక సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని మండల కమిటీ అధ్యక్షుడు పెదపూడి నర్సింహమూర్తి తెలిపారు. సోమవారం పాయకరావుపేటలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యత్వం ముమ్మరంగా చేపట్టడంతోపాటు గ్రామస్థాయి కమిటీల నియామకం ద్వారా బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకున్న కార్మికుల కుటుంబ సభ్యుల వివాహ కానుకగా రూ.20 వేలు, ప్రసూతి సాయంగా రూ.20 వేలు చొప్పున రెండు కాన్పులకు, కార్మికుల సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తూ మరణానికి రూ.5లక్షలు సాయం అందజేస్తుందన్నారు. వీటితోపాటుగా 60 సంవత్సరాలు దాటిన కార్మికుడికి పెన్షన్ లాంటి పథకాలు అమలవుతాయన్నారు. అనంతరం పాయకరావుపేట గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా రామోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గంటా మరిటేష్, ప్రధాన కార్యదర్శిగా వనముల అప్పారావు, కార్యదర్శిగా సాదిరెడ్డి శ్రీను, సంయుక్త కార్యదర్శిగా సర్వసిద్ధి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిట్టూరి నాగేశ్వరరావు, కోశాధికారిగా జొన్నకూటి గంగాధర్ ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొప్పోజు సత్తిబాబు, తూరుభట్ల సన్యాసిరావు, ఆదం వెంకటేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్దాంతపు అమ్మోజీరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పోజు శ్రీను, రామోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురి అరెస్టు

ఎస్.రాయవరం, జనవరి 1: మండలంలోని గోకులపాడు సమీపంలో పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడులు చేశారు. దీంతో పేకాటరాయుళ్ళు పరుగులు తీశారు. పేకాడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ.19,760లు స్వాధీనం చేసుకున్నామని ఎస్.రాయవరం ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

పెదగుమ్ములూరు(ఎస్.రాయవరం), జనవరి1: మండలంలోని పెదగుమ్ములూరు గ్రామంలో ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సోదరుడు నవీన్‌రాజుకు పలువురు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను ఎంపీపీ వినోద్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు బి.జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి జి. సునీల్, ఎంపీటీసీ సభ్యుడు కర్రి అప్పారావు పాల్గొన్నారు. గోకులపాడు గ్రామంలో నక్కావారి కుటుంబానికి చెందిన యువకులు ప్రసాద్, తాతాలు, చిరంజీవి, శ్రీనివాస్ పేదలు, వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు.

ఎలమంచిలి నియోజకవర్గం

ఎలమంచిలి - అచ్యుతాపురం - మునగపాక - రాంబిల్లి

పేదలకు కంబళ్ల పంపిణీ

హరిపాలెం(అచ్యుతాపురం రూరల్), జనవరి 1: మండలంలోని హరిపాలెంలో సోమవారం పేదలకు కంబళ్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దాడి సీతారాం అనే డాక్‌యార్డ్ కార్మిక సంఘం నాయకుడు వర్థంతి సందర్భంగా ఆయన కుమారులు గ్రామంలో గల 200 మంది పేదలకు కంబళ్లను పంపిణీ చేశారు.


పేదలకు కంబళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ


బెల్టులు, ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో కోచ్ సత్యన్నారాయణ

ఎలమంచిలి: పట్టణంలో గత వారం నిర్వహించిన తైక్వాండో క్రీడలో బెల్టు గ్రేడింగ్ ప్రతిభా పాటవాల్లో విద్యార్థులకు సోమవారం ప్రశంసా పత్రాలతో పాటు బెల్టులను అందచేసినట్టు తైక్వాండో జిల్లా సంయుక్త కార్యదర్శి సత్యన్నారాయణ తెలిపారు. సుమారు 54 మంది క్రీడాకారులకు ఈ ప్రశంసా పత్రాలతో పాటు బెల్టులను అందజేసినట్టు తెలిపారు. వీరిలో ఆరుగురు ప్రత్యేక బెల్టులకు అర్హత సాధించారని తెలిపారు. ఆత్మరక్షణ కోసం తర్ఫీదు పొందే విద్యార్థినీ విద్యార్థులకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎంపీపీ అనిత

రాంబిల్లి: మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఎంపీపీ కె. అనిత అన్నారు. సోమవారం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీపీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజా ప్రతినిధులకు మంచి పేరు తీసుకువస్తుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని సహకారంతో పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. ప్రజా ప్రతినిధులకు అందుబాటులో వుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరువ చేస్తానన్నారు. పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన,మౌలిక సదుపాయాల కల్పనకు మరింత కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆమె మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ క్యాలెండర్‌లను ఉపాధ్యాయులతో కలిసి ఎంపీపీ అనిత దంపతులు ఆవిష్కరించారు.

అనంతరం లోవపాలెంకు చెందిన టీడీపీ మండల ఉపాధ్యక్షుడు దంపతులు చెల్లూరి దేముడు,ధనలక్ష్మి తన తల్లి స్వర్గీయ బంగారమ్మ జ్ఞాపకార్థం పేద వృద్ధులు 500 మందికి కొండవారపాలెంలో ఎంపీపీ అనిత చేతుల మీదుగా పండ్లను అందజేశారు. పంచాయతీ మాజీ సర్పంచ్ రంగాల రాజులు, ఉపసర్పంచ్ ఎం.శ్రీనివాసరావు,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకోవాలి

హెచ్‌సీ ఎల్.భాస్కరరావు


భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న హెచ్‌సీ భాస్కరరావు

రాంబిల్లి,జనవరి 1: భవన నిర్మాణ కార్మికులు ఐకమత్యంగా వుండి సమస్యలను పరిష్కరించుకోవాలని స్థానిక హెచ్‌సీ ఎల్.భాస్కరరావు అన్నారు. మండల కేంద్రం రాంబిల్లిలో సోమవారం శ్రీదుర్గాంబిక భవన నిర్మాణ సంక్షేమ సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. చట్టాలను గౌరవిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ సంక్షేమ సేవా సంఘం ద్వారా తమ తోటి పనివారైన పేదలకు సహాయ పడడం అభినందనీయమన్నారు.వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ జి.విజయబాబు సంఘం నియమ నిబంధనలు,సేవా కార్యక్రమాలు, తదితర అంశాలను వివరించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసిన పేద వృద్ధులు పలువురికి ఈ సంఘం తరుపున ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా సమన్వయకర్త వి.అప్పారావు,ఆర్‌వైఎస్ కార్యదర్శి ఎస్. నూకరాజు, సీఐటీయూ మండల కార్యదర్శి జి.దేముడునాయుడు,శ్రీదుర్గాంబిక భవన నిర్మాణ సంక్షేమ సేవా సంఘం మండల నాయకులు రాంబాబు,పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి మరింత కృషి

ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల


ఎమ్మెల్యే రమేష్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ అనిత దంపతులు

రాంబిల్లి, జనవరి 1: నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమానికి మరింతగా కృషిచేస్తానని ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. న్యూఇయర్ సందర్భంగా విశాఖలోని ఆయన నివాసంలో రాంబిల్లి టీడీపీ మండల నాయకులు, పలుశాఖల అధికారులు ఎమ్మెల్యే రమేష్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఎలమంచిలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. ఎంపీపీ దంపతులు అనిత,తిరుపతిరావు,పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసీసభ్యులు,అధికారులు పాల్గొన్నారు. అచ్యుతాపురంలో వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ నాయకులు ప్రగడ నాగేశ్వరావును స్థానిక వైసీపీ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావుకు రాంబిల్లి మండల ప్రజలు వైసీపీ నేతలు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే రాజుకు ఎమ్మెల్సీ చలపతిరావు పరామర్శ


చోడవరం ఎమ్మెల్యే రాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ చలపతిరావు

ఎలమంచిలి, జనవరి 1: చోడవరం ఎమ్మెల్యే రాజును సోమవారం ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పరామర్శించినట్టు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే తల్లి మృతి చెందడంతో చోడవరంలో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించినట్టు పప్పల చలపతిరావు తెలిపారు.

ఇంటింటా అలరించిన రంగవల్లులు


ఎలమంచిలి కొత్తపేటలో అలరించిన రంగవల్లులు

ఎలమంచిలి, జనవరి 1 : హిందూ సంస్కృతీ సంప్రదాయాలకు అలవాలమైన రంగవల్లులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఇళ్ల ముందు అలరించాయి. పట్టణంలోని కొత్తపేట, తులసీనగర్, స్టేట్ బ్యాంకు కాలనీ తదితర అన్ని చోట్ల ఇళ్ల ముందు మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

చర్చిల్లో న్యూ ఇయర్ వేడుకలు

రాంబిల్లి: మండలంలోని పలుగ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు న్యూ ఇయర్ వేడుకలు చేశారు. అప్పన్నపాలెం, వెలుచూరు, కృష్ణంపాలెం, రాంబిల్లి, లాలంకోడూరు, వాడనర్సాపురం, కొత్తపట్నం, రాజుకోడూరు, కొత్తూరు, దిమిలి తదితర గ్రామాల్లోని చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు.ముందు రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి న్యూ ఇయర్ ప్రారంభం వరకు క్రైస్తవులు చర్చిల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వెంటనే ఆటపాటలతో సందడి చేశారు. కేక్‌ను కట్ చేశారు.

ఘనంగా చలపతిరావు జన్మదిన వేడుకలు


చలపతిరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రంగనాయకులు


కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో అనాథల మధ్య పుట్టిన రోజు జరుపుకుంటున్న ఎమ్మెల్సీ

రాంబిల్లి: ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు జన్మదిన వేడుకలు దిమిలిలోని ఆయన స్వగృహంలో సోమవారం ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య పప్పల చలపతిరావు పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు కేక్‌ను కట్‌చేసి, కుటుంబ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులు కె.అనిత,తిరుపతిరావు, ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.రంగనాయకులు,పలువురు నాయకులు, కార్యకర్తలు,సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పప్పల చలపతిరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనాథ ఆశ్రమంలో ...

ఎలమంచిలి, జనవరి 1: ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు జన్మదిన వేడుకలను సోమవారం కొక్కిరాపల్లి ప్రేమసమాజంలోని అనాథ పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అనాథల మధ్య కేక్ కట్‌చేసి వారందరికీ కేకు, స్వీట్లు పంచారు. అనాథల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆత్మ సంతృప్తి నిస్తుందని పప్పల చలపతిరావు అన్నారు. అనంతరం ప్రేమ సమాజంలోని వారందరికీ రకరకాల పిండి వంటలను వడ్డించి సౌభ్రాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు అభిమానులు, రవి, తదితర నేతలు తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు


కొండకర్ల బాప్టిస్ట్ చర్చిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న పెద్దలు

కొండకర్ల(అచ్యుతాపురం రూరల్), జనవరి 1: మండలంలోని పలు చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని కొండకర్ల, హరిపాలెం, యర్రవరం, చీమలాపల్లి, ఆవసోమవరం, సానికాలువ, ఇరువాడ, పెదపాడు తదితర గ్రామాల్లో గల ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా పలువురు పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. సండేస్కూల్ పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కొండకర్ల ఎంపీటీసీ సభ్యురాలు సుధాలత, పెద్దలు గుడివాడ జయకుమార్, రవికుమార్, పాస్టర్‌లు సరోజిని దేవదాస్, రమేష్ దయానిధి, చిరంజీవి, ఏలియా దర్శన్, సమర్పణ్‌రావు, అబ్రహాము, స్టీవెన్, తిమోతి పాల్గొన్నారు.

అనకాపల్లి
నియోజకవర్గం

టీడీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

అనకాపల్లిటౌన్, జనవరి 1 : ఇక్కడి తెలుగుదేశం పార్టీ నాయకులు రూపొందించిన క్యాలెండర్‌ను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు ఆవిష్కరించారు. నాయకులు సత్యనారాయణ, జగదీష్, మల్లేశ్వరరావు, గణేష్ పాల్గొన్నారు.



సంక్షిప్తం



విజేతలకు బహుమతులు

కొత్తూరు, జనవరి 1 : ఇక్కడి స్టేట్ బ్యాంక్ క్వార్టర్స్‌లో ఆదివారం రాత్రి ఎస్‌బీఐ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లల ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు విశ్రాత అధ్యాపకుడు కె.కోటారావు బహుమతులను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కిల్లాడ రాము, పప్పల రామకృష్ణ, శ్రీనివాస్, మూర్తి, రాజేష్, స్వామి, వల్లి, లావణ్య, సునీత తదితరు పాల్గొన్నారు.

'జ్వలితాస్త్రాలు' ఆవిష్కరణ

నెహ్రూచౌక్, జనవరి 1: శాఖా గ్రంథాలయంలో ఆదివారం రాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ తొమ్మిదో వార్షికోత్సవం జరిగింది. లక్కోజు రాజా గణేష్ రచించిన జ్వలితాస్త్రాలు కవితా సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో తమ కథలకు బహుమతులు గెలుచుకున్న బొడ్డేడ బలరామస్వామి, సాయిబాబా, రాయవరపు సరస్వతిలను సత్కరించారు. సంస్థ కన్వీనర్ డాక్టర్ యిమ్మిడిశెట్టి చక్రపాణి, గ్రంథాలయాధికారిణి సాయిదేవి, పి.అమరజ్యోతి, డాక్టర్ భువన్, ధన్వంతరి, భమిడిపాటి కాళిదాసు, బల్లా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



బీఆర్టీ కాలనీలో శునకాల బెడద

కొత్తూరు : పిసినికాడ పంచాయతీ శివారు బీఆర్టీ కాలనీలో శునకాలు హడలెత్తిస్తున్నాయి. గుంపులుగా సంచరిస్తూ భయపెడుతున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా కనిపించిన వారిని వెంబడిస్తున్నాయి. దీంతో జనం రోడ్డుపై తిరగాలంటేనే హడలిపోతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించాలని నివాసితులు కోరుతున్నారు.

నేటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

కొత్తూరు, జనవరి 1 : ఏఎంఏఎల్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మండలంలోని సత్యనారాయణపురంలో మంగళవారం నుంచి వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రత, ఇంటింటా సర్వే తదితర సేవా కార్యక్రమాలను విద్యార్థులు చేపడతారని ప్రోగ్రాం ఆఫీసర్ వాసుదేవరావు తెలిపారు.

రంగవల్లులతో నూతన సంవత్సరానికి ఆహ్వానం



దుర్గాలాడ్జి వీధిలో వేసిన ముగ్గు

నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ అనకాపల్లి, కశింకోట మండలాల్లోని తమ తమ ఇళ్ల వద్ద మహిళలు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ఏడు గంటల నుంచే ఇంటింటా సందడి ఆరంభమైంది. సోమవారం వీటిని అంతా ఆసక్తిగా తిలకించారు. - అనకాపల్లి



రామాపురం ట్యాంక్ వీధిలో రంగవల్లులు







అనకాపల్లి పట్టణంలో అందమైన ముగ్గులు

ముగిసిన ఖాదరీబాబా ఉరుసు ఉత్సవం



దీపారాధనతో పాటు ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మహిళలు



కశింకోట, జనవరి1 : ఇక్కడి జామియా మసీదులో చిరాగి (దీపారాధన)తో ఖాదరీ బాబా70 ఉరుసు ఉత్సవం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు ఇస్లాం శాస్త్రాలను చదివిన్పించారు. ఖురాన్ పఠనం చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి వారికోసం నిర్వాహకులు భోజన వసతులు ఏర్పాటు చేశారు. సయ్యద్ ఆలీ, సయ్యద్ జాఫర్ ఆలీ, సయ్యద్ జిలానీ, ఆస్గర్ ఆలీ, అధ్యక్షుడు చిక్కం సుద్గురురావు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి కార్యక్రమాలు

ఏర్పాట్లు చేపట్టిన అధికారులు

గ్రామాల్లో వినతుల స్వీకరణ

కొత్తూరు (అనకాపల్లి)/ కశింకోట, జనవరి 1: అనకాపల్లి మండలంలోని మంగళవారం నుంచి పది రోజుల పాటు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పి. వెంకటరమణ తెలిపారు. ఇందులో భాగంగా తొలిరోజు అక్కిరెడ్డిపాలెం, భట్లపూడి, గోపాలపురం పంచాయతీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. తనతో పాటు తహసీల్దార్, ఈవోఆర్డీలు మూడు బృందాలుగా ఏర్పడి సభలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తామని వివరించారు.

కశింకోట మండలంలో..

జన్మభూమి- మాఊరు కార్యక్రమం ఈ నెల రెండు నుంచి పదకొండవ తేదీవరకు జరుగుతుందని ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, తహసీల్దార్ కె.జ్ఞానవేణి చెప్పారు. తొలిరోజు చెరకాం, జి.భీమవరం, గొబ్బూరులలో గ్రామ సభలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు హాజరు కావాలన్నారు.



కొణతాల విజయాలపై పాటల సీడీ ఆవిష్కరణ

అనకాపల్లి, జనవరి 1 : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ చేసిన అభివృద్ధి పనులపై పాటల రూపంలో రూపొందించిన సీడీని సోమవారం ఆవిష్కరించారు. గవరపాలెం సంతబయల వద్ద గల కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్‌లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంత్రిగా ఉన్న సమయంలో కొణతాల చేసిన అభివృద్ధిని పాటల సీడీ తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రీజ్ పాయింట్ రాము, కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు), డీవీ కృష్ణారావు, మలసాల కిశోర్, డాక్టర్ జి.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో న్యూ ఇయర్ వేడుకలు



వస్త్రాలు పంపిణీ చేస్తున్న జానకిరామరాజు







రత్నాకర్‌కు అభిమానుల సత్కారం, ఎంపీకి ఆర్టీవో ఖాన్ శుభాకాంక్షలు, బర్మాకాలనీలో మన్నా చర్చిలో వేడుక

పాడేరు

నియోజకవర్గం

మన్యంలో తగ్గిన ఉష్ణోగ్రతలు

పాడేరు, జనవరి 1: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు వచ్చాయి. దీంతో ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. సోమవారం పాడేరులో 12 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ఆకాశం మేఘావృతం కావడంతో చలి తీవ్రత తగ్గింది.



పాడేరులో మేఘావృతమైన ఆకాశం

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే

పాడేరు, జనవరి 1: సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. తన క్యాంప్ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పల్లెల్లో సమస్యలను



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరి

అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ కార్యక్రమం వేదిక అవుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కార్యక్రమాన్ని సంపూర్ణంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రొబ్బి రాము, మత్స్యరాజు, చిరంజీవి, పిన్నయ్యదొర పాల్గొన్నారు.

సీపీవోలపై గిరిజన యువత ఆసక్తి

తీవ్రంగా పెరిగిన పోటీ

ఎంపికకు అధికారుల అయోమయం

తాజంగి (చింతపల్లి), జనవరి 1: పర్యాటక ప్రాంతాల్లో సీపీవోగా పని చేసేందుకు యువత ఆసక్తి చూపుతోంది. ఈ పోస్టుల కోసం తాజంగి, లంబసింగి నిరుద్యోగ యువత భారీగా పోటీపడుతున్నారు. ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి, చింతపల్లి డీఎస్పీ పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపర్చడంతో పాటు ట్రాఫిక్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నియంత్రించేందుకు లంబసింగి, తాజంగి సర్పంచ్‌లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కమిటీలో సభ్యులందరినీ సీపీవోలుగా నియమించాలనేది పోలీసుల లక్ష్యం. దీంతో రెండు రోజుల క్రితం పది మంది ఉత్సాహవంతమైన యువకులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని వివరాలు అందజేయాలని డీఎస్పీ రెండు పంచాయతీల సర్పంచ్‌లు రఘునాథ్, రామస్వామికి తెలిపారు. దీంతో తాజంగి, లంబసింగి సర్పంచ్‌లు గ్రామ సభ ఏర్పాటు చేశారు.

లంబసింగిలో కమిటీలో సభ్యులుగా చేరేందుకు 30 మంది యువకులు ముందుకు వచ్చారు. అయితే తాజంగిలో దాదాపు 71 మంది యువకులు కమిటీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. తాజంగి పంచాయతీ కేంద్రం దాదాపు 11 వీధులు కలిగిన అతి పెద్ద గ్రామం. దీంతో ఇక్కడ యువకులు కూడా అధికంగానేవున్నారు. అయితే తొలి విడతగా పది మందితో కమిటీని ఏర్పాటు చేయాలని డీఎస్పీ చెప్పడంతో ఎవరి ఎంపిక చేయాలో తెలియక పంచాయతీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అయితే స్వచ్ఛందంగా పని చేసేందుకు యువకులు ఆసక్తి చూపుతుండడంతో తాజంగి పంచాయతీ నుంచి దాదాపు 60 మందిని కమిటీలో చేర్చుకోవచ్చునని సమాచారం.

ఆశ్రమాల్లో సౌకర్యాలపై ప్రచారం చేయండి

చింతపల్లి, జనవరి 1: గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రచారం చేయాలని ఏటీడబ్ల్యూవో చంద్రశేఖరావు సూచించారు. మండల కేంద్రంలో ఎంఈవో పనసల ప్రసాద్‌తో కలిసి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యూవోలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో ఆదివాసీ విద్యార్థులకు కార్పొరేటు స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. తాజాగా విద్యార్థులకి బూట్లు(షూ), స్వెటర్లు,



మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో

మంకీక్యాప్‌లు కూడా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఒక్కొక్క విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి రూ.60 నుంచి రూ.80 వేలు ఖర్చు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యాజ్యోతి కార్యక్రమంలో భాగంగా ప్రతీ విద్యార్థికి రూ.మూడు వేల నగదును కూడా అందజేస్తుందన్నారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలుచేస్తున్న కార్యక్రమాలను పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించే జన్మభూమి సదస్సుల్లో ప్రధానోపాధ్యాయులు విధిగా పాల్గొని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జేపి కొండలరావు, హెచ్‌డబ్ల్యూవో సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి వినాయకరావు పాల్గొన్నారు.

'మన్యంలో బీజేపీ బలోపేతమే ప్రధాన లక్ష్యం'

కొయ్యూరు, జనవరి 1: మన్యంలో పార్టీని మరింత చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ గిరిజన మోర్చా ప్రతినిధి లోకుల గాంధీ అన్నారు. కొండగోకిరి గ్రామంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు కె.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థలు, సార్వత్రిక ఎన్నికల కాలం సమీపిస్తున్నందున గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ఇప్పట్నుంచే పాటుపడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.అరవిందరాజు,



పార్టీ జెండాను ఎగురవేస్తున్న లోకుల గాంధీ

శివరామరాజు, నాయకులు సతీష్, అరిమెల రాజు, కూడా నూకరాజు, మురుకుర్తి సతీష్, కర్రయ్య, ఎల్లంకి నారాయణమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వార్తలు



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఉపాధ్యాయుల కృషితోనే చక్కని సమాజం

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే

పాడేరు, జనవరి 1: ఉపాధ్యాయుల కృషితోనే చక్కని సమాజ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2018 డైరీ, క్యాలెండర్‌ను సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉపాధ్యాయుల మెరుగైన కృషి వల్లే సమాజంలో ఉన్నతమైన వ్యక్తులు తయారవుతారన్నారు. ఎవరి ఏ స్థాయిలో ఉన్నా అందుకు ఉపాధ్యాయుల కృషి కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నేతలు జగన్మోహన్, శ్యామ్‌సుందర్, బాబూరావు, దొర, గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.



విజేతతో ఉపాధ్యాయులు

చెస్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

కొయ్యూరు, జనవరి 1: పాడేరులో జరిగిన సైన్స్ ఫెస్టివల్‌లో చిట్టింపాడు ఆశ్రమ విద్యార్థి చెస్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. పదో తరగతి చదువుతున్న కొదమ నాగరాజు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. నాగరాజు, అతనికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను ఏటీడబ్ల్యూవో శ్రీనివాస్, ఎంఈవో బోడంనాయుడు, ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణ, జేవీ.గిరిబాబు అభినందించారు.

బోయలను ఎస్టీలో చేర్చొద్దని జన్మభూమిలో తీర్మానం

జి.మాడుగుల, జనవరి 1: బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ జన్మభూమి సభలో తీర్మానం చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు దీనబంధు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, బోయవాల్మీకులను ఎస్టీల్లో చేరిస్తే, అసలైన గిరిజనులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అలాగే కొండకుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఆయన వెంట మండల కార్యదర్శి సాగిన ధర్మన్నపడాల్ ఉన్నారు.

కొనసాగుతున్న హెల్త్ అసిస్టెంట్ల దీక్షలు

పాడేరు, జనవరి 1: సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌పై ఐటీడీఏ ఎదుట హెల్త్ అసిస్టెంట్లు చేపడుతున్న నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం నాటికి ఈ దీక్షలు 13వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు మాట్లాడుతూ, పల్లెలను సందర్శిస్తూ గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్న వారిపై అధికారులు వివక్ష చూపడం దారుణమన్నారు. నూతన సంవత్సరం రోజు సైతం దీక్షలు చేపట్టాల్సిన దుస్థితి దాపురించిందని వాపోయారు. పల్లెల్లో గిరిజనుల ప్రాణాలను కాపాడుతున్న తమను ఏడాది పాటు కొనసాఇగించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సీహెచ్.నాగరాజు, బాలయ్య, సుందరరావు, నర్సయ్య, మద్దతుదారులు పాల్గొన్నారు.

3035 కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం

చింతపల్లి జనవరి 1: ఐదో విడత జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో పాడేరు డివిజన్ పరిధిలో 3035 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. నాలుగు విడతలో అర్హులందరికీ పూర్తి స్థాయిలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా దరఖాస్తుచేసుకున్న వారందరికీ నూతన కార్డులను అదజేయనుంది. జిల్లాలో దాదాపు 13 వేల మంది లబ్ధిదారులు తెల్లరేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న అర్హులైన లబ్ధిదారులను రెవెన్యూ అధికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 3,035 రేషన్ కార్డులను జన్మభూమి మన ఊరు కార్యక్రమాల్లో లబ్ధిదారులకు అందజేయనున్నారు. చింతపల్లికి గరిష్ఠంగా 589 మంజూరయ్యాయని, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేస్తున్నామని తహసీల్దార్ ఉమామహేశ్వరరావు తెలిపారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

చింతపల్లి డిసెంబర్ 1: మండల కేంద్రంలోని రామాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అనకాపల్లికి చెందిన సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం.సత్తిబాబు, పి.బేతాళుడు, జోగేశ్వరరావు, సాయి, బి.రమేష్, శాంతి ప్రసాద్, కొండమ్మ పాల్గొన్నారు.

385 జాబ్ కార్డుల పంపిణీ

ఖండివరం(చీడికాడ), జనవరి1: మండలంలోని ఖండివరం గ్రామంలో ఖండివరం సర్పంచ్ సింగంపల్లి ముత్యాలునాయుడు 385 జాబ్ కార్డులను సోమవారం ఉపాధి కూలీలకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ నాయకులు యాళ్ల అమ్మతల్లినాయుడు, బండారు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.


జాబ్‌కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నేటి నుంచి జన్మభూమి- మాఊరు

మాడుగుల/మాడుగులరూరల్, జనవరి 1: జన్మభూమి- మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. గతంలో నాలుగు విడతలు జరిగిన జన్మభూమి కార్యక్రమం కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా నిర్వహించి మమ అనిపించుకున్నారు. ఈ ఏడాది పండగలా జన్మభూమి కార్యక్రమం జరగాలని, అధికారులు హాజరై ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ తరుణంలో ఈనెల 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజాసమస్యలు పరిష్కరించే విధంగా అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరవుతారా, కారా గత నాలుగవ విడతల మాదిరిగా తూతూ మంత్రంగా కొన్ని శాఖలకు చెందిన అధికారులే హాజరవుతారా అన్న విషయంపై ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ఎదురు చూస్తున్నారు.

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం

నాలుగు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం జరుగనుంది. మండలంలోని తాటిపర్తి, ఎమ్. కోడూరు గ్రామాల్లో ఉదయం పది గంట నుంచి ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం జరుగనుంది. అలాగే మధ్యాహ్నం


నూతన సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న రామానాయుడు

రెండు గంటల నుంచి శంకరం, డి. గొటివాడ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై గత జన్మభూమిలో పెట్టుకున్న ఆర్జీలకు సంబంధించిన సమస్యలు పరిస్కరించారా లేదా అన్న అంశంపై అధికారులను అడిగి తెలుసుకోవాల్సి వుంది. అలా పరిస్కారం కానట్టయితే 1100 టోల్ ఫ్రీ నంబర్‌కి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు వెల్లడించారు. మండలంలో తొమ్మిది రోజుల పాటు జరిగే జన్మభూమి కార్యక్రమానికి ప్రజలు హాజరై అందించిన ఆర్జీలతో పాటు వారి సమస్యలపై సమాధానం ఇచ్చి తీర్చాల్సిన అవసరం సంబంధిత అన్నిశాఖల అధికారులపై వుందని స్థానిక ఎంపీడీవో ఎస్. డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదో విడత కార్యక్రమానికి అన్నిశాఖలకు చెందిన అధికారులు తూచ తప్పక హాజరు కావాలని, కార్యక్రమానికి వచ్చిన ప్రజలు సందేహాలు, సమస్యలపై వివరణ ఇవ్వాలని కోరారు. ఈవిషయంపై టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. హాజరు కాని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారన్నారు.

జన్మభూమి గ్రామసభలు

దేవరాపల్లి: మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో ఈనెల 2నుంచి 11వ తేదీ వరకు ఐదో విడత జన్మభూమి గ్రామసభలు రెండు బృందాలు ఆధ్వర్యంలో జరుగుతాయని మండల ప్రత్యేక అధికారి జి.మహాలక్ష్మి తెలిపారు. బృందం ఒకటి ఎంపీడీవో డి.చంద్రశేఖరు, రెండో బృందానికి తహసీల్దార్ వైఎస్.నాగరాజు వ్యవహరిస్తారన్నారు. రెండవ తేదీన కాశీపురం, నాగయ్యపేట, చిననందిపల్లి, 3వ తేదీన రైవాడ, తామరబ్బ, చింతలపూడి, 4న మారేపల్లి, వెంకటరాజపురం, వాకపల్లి, 5న తెనుగుపూడి, గర్నింగి, వాలాబు, 6న బి.కింతాడ, కలిగొట్ల, పెదనందిపల్లి, 7న ఎ.కొత్తపల్లి, కె.ఎం.పాలెం, 8న తిమిరాం, ఎం.అలమండ, ఎన్.జి.నగరం, 9న వేచలం, కొత్తపెంట, ములకలాపల్లి, 10న మామిడిపల్లి, తారువ, ముషిడిపల్లి, 11న దేవరాపల్లి ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సమావేశాలు ఉదయం, మధ్యాహ్నం బృందాలు పాల్గొంటాయన్నారు.

జన్మభూమి - మా ఊరు పండుగలా నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు

అప్పలరాజుపురం(చీడికాడ), జనవరి 1: ఈనెల 2 నుంచి గ్రామాల్లో జరిగే జన్మభూమి -మా ఊరు కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కోరారు. సోమవారం అప్పలరాజుపురం పార్టీ కార్యాలయంలో టీడీపీకి సంబంధించిన క్యాలెండర్‌ను నాలుగు మండలాల పార్టీ మండల అధ్యక్ష, పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో మూడున్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. (

గామాల్లోకి వచ్చిన అధికారులకు సహకరించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించాలని కోరారు. గాలి వరలక్ష్మి, మజ్జి మల్లునాయుడు, కొరుపోలుజయరాం, బండారు రామారావు, మజ్జి రామారావు, పేరపు కొండబాబు, గవిరెడ్డి జగన్నాథం, లాలం శివకుమార్, వంటాకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి

ఎస్‌ఐ ఎం.వి.రమణ


పిల్లలకు కేక్ తినిపిస్తున్న ఎస్ఐ రమణ

పాతవలస(కె.కోటపాడు),జనవరి1: అనాథ పిల్లలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కె.కోటపాడు ఎస్ఐ ఎం.వి.రమణ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని పాతవలస గ్రామంలో శ్రీకల్పవల్లి అనాథ ఆశ్రమం పిల్లలకు ఉచితంగా 50కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఆనాథ ఆశ్రమం నిర్వహణకు సామాజిక బాధ్యతతో చేయూతనివ్వాలని కోరారు. తాను ఇక్కడ పనిచేసినంత కాలం నెలనెలా అనాథ ఆశ్రమానికి ఆర్థిక సాయాన్ని అందిస్తానని తెలిపారు. అనాథ ఆశ్రమంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పిల్లలు ఆశ్రమంలో సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అక్కడ పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. అనాథ ఆశ్రమం నిర్వాహకులు రాజేంద్రకుమార్, కానిస్టేబుల్ శివ, శ్రీరావాలమ్మ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు కన్నూరు సూర్యనారాయణ, సామాజిక కార్యకర్త కుబిరెడ్డి రాధాకృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఇళ్ల ముందు అందంగా వేసిన రంగుల ముగ్గులు


మంత్రి అయ్యన్న శుభాకాంక్షలు తెలుపుతున్న 'గవిరెడ్డి'

మాడుగుల/మాడుగుల రూరల్, జనవరి 1: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి 11 గంటల నుంచి మహిళలు అర్ధరాత్రి 12 గంటల వరకు వారి వారి ఇళ్ల ముంగిట రంగులతో ముగ్గులు వేశారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు తినిపించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది కూడా తమ అధికారులకు, ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛాలు, పండ్లు, స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు

ప్రజా ప్రతినిధులు తమ తమ పార్టీ నాయకులకు పుష్పగుచ్ఛాలు, బొకేలు, స్వీట్లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రహదారులు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడికి సోమవారం టీడీపీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు


కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న దేవరాపల్లి అధికారులు

తెలిపారు. సోమవారం నర్సీపట్నంలో గల అయ్యన్నపాత్రుడి ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి గవిరెడ్డి రామానాయుడు, మాడుగుల మండల టీడీపీ అధ్యక్షుడు మజ్జి రామారావు, కార్యదర్శి నందారపు సన్యాశిరావు, రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు, ఎంపీటీసీ సభ్యుడు ఉండూరు దేముడు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

దేవరాపల్లి, జనవరి 1: మండలంలోని అన్ని శాఖల అధికారులు ఉన్నతాధికారులకు కింది స్థాయి సిబ్బంది శుభాకాంక్షలు తెలపడంతో పాటు అధికారులు ఒక శాఖ మరోశాఖ అభినందనలు తెలుపుకున్నారు. ఆస్పత్రిలో కేకు కట్ చేశారు. వీఆర్‌ఏలు రైవాడ అతిథి గృహం వద్ద కేకు కట్ చేశారు. తెనుగుపూడి గురుకుల కళాశాల, కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించుకున్నారు.

కె.కోటపాడులో...

కె.కోటపాడు, జనవరి1: మండలంలోని నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ప్రతి గ్రామంలో యువకులు అర్ధరాత్రి వరకూ నిరీక్షించి కేక్‌లు కట్ చేసి, మిఠాయిలను పంచిపెట్టారు. మహిళలు ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులతో కొత్త సంవత్సరాన్ని ఉత్సాహంగా ఆహ్వానించారు. గ్రీటింగ్స్‌తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్తం

నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు

కె.కోటపాడు,జనవరి1: మండలంలోని నాలుగు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సీహెచ్.సుబ్బలక్ష్మి తెలిపారు. పొతనవలసలో ఎంపీడీవో బృందం, చౌడువాడలో తహసీల్దార్ బృందం, పాతవలస, గొట్లాం గ్రామాల్లో ఈవోపీఆర్‌డీ బృందాలు జన్మభూమి సభలు నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా జన్మభూమి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థులకు సేవ చేయడం అదృష్టం


విద్యార్థులకు బల్లలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

పెదగోగాడ(చీడికాడ),జనవరి 1: సొంత గ్రామంలో పూర్వ పాఠశాలలకు సేవ చేయడం ఓ అదృష్టంగా భావిస్తున్నామని పాఠశాల పూర్వ విద్యార్థులు సిరికి దేవానంద్ కొంచ అచ్చిబాబు, బొడ్డు లోవరాజు(చిట్టి) అన్నారు. మండలంలోని పెదగోగాడ పాఠశాలకు తమ సొంత నిధులతో ఆరు బల్లలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత గ్రామంలో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగామన్నారు. అలాగే వారానికి మూడు రోజుల చొప్పున విద్యార్థులకు ఏడాదిపాటు స్నాక్స్ అందిస్తామని తెలిపారు.

యూటీఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ



రోలుగుంట, జనవరి 1: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రోలుగుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ 2018 డైరీని, కేలండర్‌ను నర్సీపట్నం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంఈవో ఎం.కిరణ్మయి సోమవారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. డైరీలో ఉపాధ్యాయుల సమాచారం, మండల, పాఠశాలల, వివిధ శాఖల అధికారుల సమాచారాలు ఉంటాయని ఆ సంఘం అధ్యక్షుడు బి.అప్పారావు తెలిపారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	ఒక్క క్షణం
శ్రీసాయిలక్ష్మి	2 కంట్రీస్
సాయిలక్ష్మి(ఏసీ)	ఎంసీఏ
పూర్ణ	హలో

మరుపాకలో పూరిల్లు దగ్ధం

మరుపాక(రావికమతం), జనవరి 1: మండలంలోని మరుపాకకు చెందిన వడ్రంగి చుక్క శ్రీను పూరిల్లు ఆదివారం అర్ధరాత్రి దగ్ధమైంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఎవరో వెలిగించిన తారాజువ్వ పడి మంటలు ఎగసి ఉంటాయని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో రూ.లక్ష విలువైన ఫర్నిచర్, వృత్తి సామగ్రి కాలి బూడిదయ్యాయి.





గోవాడ షుగర్స్ చైర్మన్ మల్లునాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం



స్వయంభూ గౌరీశ్వరాలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

చోడవరం: నూతన సంవత్సరం వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాతృమూర్తి ఇటీవల మరణించడంతో ఆయన నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు, మాజీ ఎమ్మెల్యే మిలట్రీనాయుడులను ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణంలోని వెలమవీధిలో గోవాడ షుగర్స్ చైర్మన్ గూనూరు మల్లునాయుడు ఇంట నూతన సంవత్సర సందడి నెలకొంది. ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు ఉద్యోగులతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు మల్లునాయుడిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ గూనూరు కొండతల్లికి మండల పరిషత్ ఉద్యోగులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

రావికమతంలో....

రావికమతం, జనవరి 1: నూతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. గ్రామాల్లో యువకులు కేరింతలు కొడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల ముంగిళ్లలో రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. రావికమతం, కొత్తకోట ఎస్ఐలు బి.రామకృష్ణ, డి.శేఖరం ఆధ్వర్యంలో రావికమతం ప్రధాన కూడలిలో బందోబస్తు నిర్వహించారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు హోటళ్లు ఆఫర్లు ప్రకటించాయి. పండ్లు, స్వీట్ల దుకాణాలు కిటకిటలాడాయి. ఎంపీపీ దంగేటి రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణి, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు తదితరులకు మండల అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్, డైరీని ఎంపీపీ దంగేటి రామకృష్ణ ఆవిష్కరించారు.

బుచ్చెయ్యపేటలో....

బుచ్చెయ్యపేట, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ చొడే కొండమ్మ, వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావులకుసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవోకు టి.కొండలరావు, మండల పరిషత్ సిబ్బంది, ఎంపీడీవోకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కేవీవీ శివకు వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది, ఎంఈవో కెఏ.సత్యనారాయణకి ఉపాధ్యాయులు, కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ ఈశ్వరరావుకు స్టేషన్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావులకు పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. పీసీసీ రాష్ట్ర కార్యదర్శి దొండా రాంబాబుకు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కరణం ధర్మశ్రీలకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

చోడవరం టౌన్, జనవరి 1: ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో కార్యసిద్ధి విఘ్నేశ్వరుని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కో ఆపరేటివ్ కాలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రం, కేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల వెంకటేశ్వరస్వామి, పీఎస్.పేట లక్ష్మీగణపతి, జుత్తాడ వెంకటేశ్వరస్వామి, గోవాడ శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు దర్శనం కోసం బారులు తీరారు.

రూ.2.5 లక్షలతో బీఎన్ రోడ్డుకు మరమ్మతులు



రావికమతం, జనవరి 1: ఎట్టకేలకు బీఎన్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. వడ్డాది 72వ కిలోమీటరు రాయి నుంచి రావికమతం మండలం టి.అర్జాపురం 90వ కిలోమీటరు రాయి వరకూ 18 కిలోమీటర్ల మేర రోడ్డు పొడవుగా గోతులు పడి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. ఈ రహదారి గుండానే చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు, మంత్రి అయ్యన్నపాత్రుడు కూడా తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంపై వెల్లువెత్తిన విమర్శలకు స్పందించిన ప్రభుత్వం రూ.2.5 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో మరమ్మతులు చేపట్టారు.

ఆంగ్ల పరిజ్ఞానంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు

రావికమతం, జనవరి 1: ఆంగ్ల పరిజ్ఞానంపై విద్యార్థులకు మండల కేంద్రం జడ్పీ హైస్కూల్‌లో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల వారికి ఐదు గ్రూపులుగా ఆయా పాఠ్యాంశాల్లో పోటీలు జరిపారు. ఎ, డి, ఇ గ్రూపులు విజేతగా నిలిచాయి. హెచ్ఎం రామలక్ష్మి బహుమతులందజేశారు. ఉపాధ్యాయులు కె.వెంకటరావు, కె.మహలక్ష్మినాయుడు, ఆర్.నాగేశ్వరరావు, విజయశ్రీ పాల్గొన్నారు.

జన్మభూమి విజయవంతంలో ఉపాధ్యాయులు కీలకం

ఎంపీడీవో జయప్రకాశరావు



మాట్లాడుతున్న ఎంపీడీవో జయప్రకాశరావు

రావికమతం, జనవరి 1: జన్మభూమి మా ఊరు కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఉపాధ్యాయులంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని ఎంపీడీవో జయప్రకాశరావు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు గ్రామీణ వాతావరణం ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రంగవల్లుల పోటీలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 7న చేపట్టనున్న 5కె రన్ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, ఔత్సాహికులు పాల్గొనే విధంగా వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ దిశగా వారికి ముందుగానే అవగాహన కల్పించాలని ఆయన కోరారు. జన్మభూమి గ్రామసభలకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంఈవో కె.అప్పారావు, సీఆర్పీలు పాల్గొన్నారు.



హాజరైన ప్రధానోపాధ్యాయులు

సంక్షిప్తం



విద్యార్థులకు యూనిఫారం పంపిణీ

చినపాచిల (రావికమతం), జనవరి 1: మెరుగైన విద్యతోపాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని చినపాచిల ఎంపీటీసీ సభ్యుడు సాసుబిల్లి నూకరాజు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చినపాచిల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఆయన సోమవారం యూనిఫారం అందజేశారు. ఉపసర్పంచ్ కోమటి శంకరరావు, ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌భాస్కరరావు, స్కూల్‌కమిటీ మాజీ చైర్మన్ నక్కా మహలక్ష్మినాయుడు, పాల సంఘం అధ్యక్షుడు ఆదాడ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

రోలుగుంట, జనవరి 1 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రోలుగుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ 2018 డైరీని, కేలండర్‌ను నర్సీపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఎంఈవో ఎం.కిరణ్మయి సోమవారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. డైరీలో ఉపాధ్యాయుల సమాచారం, మండల, పాఠశాలల, వివిధ శాఖల అధికారుల సమాచారాలు ఉంటాయని ఆ సంఘం అధ్యక్షుడు బి.అప్పారావు తెలిపారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి

రోలుగుంట, జనవరి 1: మండలంలోని కుసర్లపూడి, జేపీ అగ్రహారం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు సభలు జరుగుతాయని ఎంపీటీవో కె.శచీదేవి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఈ సభలు జరుగుతాయని, ఆయా గ్రామాల్లో అభివృద్ధి పథకాల అమలు నివేదికలు, గతంలో అందిన వినతుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులు వివరిస్తారని ఆమె పేర్కొన్నారు.

చోడవరం మండలంలో...

చోడవరం రూరల్, జనవరి 1: మండలంలోని గంధవరం, అడ్దూరు, భోగాపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జీవీ చిట్టిరాజు తెలిపారు. తహసీల్దార్, ఎంపీడీవోలతో కూడిన రెండు బృందాలు సభల్లో పాల్గొంటాయని, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

నర్సీపట్నం నియోజకవర్గం

ఏపీటీఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ



నర్సీపట్నం రూరల్, జనవరి 1: ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన సంవత్సరం డైరీ, క్యాలండర్‌ను ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నేతలు వరహాలదొర, దాసు, అప్పారావు, ఆర్.ప్రకాశరావు, సత్యారావు, ఎల్‌వై పాత్రుడు పాల్గొన్నారు.

ప్రథమ ఓడీఎఫ్ మండలంగా నర్సీపట్నం

మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం టౌన్, జనవరి 1: జిల్లాలో బహిరంగ మల విసర్జన లేని (ఓడీఎఫ్) తొలి మండలంగా నర్సీపట్నం రూపొందడం వల్ల పట్ల రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి సీహెచ్ అయ్యన్నపాత్రుడు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఫలితంగా ఈ ఘనత సాధించారని అధికారులను ప్రశంసించారు. సహకరించిన నాయకులు, ప్రజలను ఆయన అభినందించారు. మండలంలోని గ్రామాలలో రెండేళ్లలో 3,650 ఇళ్లకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించామన్నారు. మండలంలో వెల్లివిరిసిన స్ఫూర్తి జిల్లా ప్రజలందరికీ అర్థం కావాలన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తే భవిష్యత్‌లో విశాఖ జిల్లా సైతం ఓడీఎఫ్‌గా రూపొందుతుందన్నారు.

బాలుడి చికిత్సకు రూ.5లక్షలు మంజూరు

పుట్టుకతోనే వినికిడి శక్తి కోల్పోయిన బాలునికి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.5లక్షలు మంజూరు పత్రాన్ని రాష్ట్ర ఆర్‌అండ్‌బీశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు సోమవారం అందజేశారు. బలిఘట్టంకు చెందిన గవిరెడ్డి దేముడు కుమారుడు పునీత్‌ఈశ్వర్‌కు చెవులు పనిచేయక వినిపించేది కాదు. బాలుడిని విశాఖలోని అపోలో ఆస్పత్రిలో చూపించగా, చికిత్స చేసినట్టయితే బాగవుతుందని డాక్టర్లు తెలియజేశారు. చికిత్సకు రూ.5 లక్షలు అవసరమవుతుందన్నారు. బాలుడి తండ్రి దేముడు స్థానిక నాయకుల ద్వారా మంత్రిని కలిసి విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేశారు. అక్కడి నుంచి మంజూరైన రూ.5లక్షల 20వేలకు సంబంధించి మంజూరుపత్రాలు రావడంతో వాటిని మంత్రి అయ్యన్న బాధిత బాలుడి తండ్రికి అందజేశారు.



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అభినందిస్తున్న మంత్రి అయ్యన్న



(1ఎన్‌పీ2)

బాలుడి చికిత్సకు రూ.5లక్షలు మంజూరుపత్రం అందజేస్తున్న అయ్యన్న

ఇరువర్గాల గొడవతో మూలకు చేరిన నీటి పథకం

ఆరు నెలలుగా ఇదే పరిస్థితి

తాగు నీటికి గ్రామస్థుల ఇబ్బంది

గొలుగొండ, జనవరి 1: ఇరువర్గాల వివాదాలతో తాగు నీటి పథకం ఆరు నెలలుగా మూలకు చేరింది. దీంతో గ్రామంలో ప్రజానీకం తాగునీటికి ఇబ్బంది పడుతున్నది. మండలంలో పాకలపాడు పంచాయతీలో శివారు వెంకట్రాంపురంలో 20 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి పథకాన్ని రూ.ఐదు లక్షలతో నిర్మించారు. అయితే నీటి పథకం పైపులైన్ల ఏర్పాటు అస్తవ్యస్తంగా ఉండడంతో ఇక్కడ ఉన్న 45 కుటుంబాల్లో 20 కుటుంబాలకు తాగునీరు అందడం లేదు. దీంతో వీరు నీటి పథకం వేయనీయకుండా అడ్డుకున్నారు. ఫలితంగా ఆరు నెలలుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీనిపై గ్రామ సర్పంచ్ కామిరెడ్డి రామన్న వద్ద ప్రస్తావించగా ఆరు నెలలుగా తాగు నీటి పథకం ద్వారా నీటిని సరఫరా నిలిపివేయడం వాస్తవమేనన్నారు. గ్రామంలో తాగు నీటి పథకం నిర్వహణ బాధ్యత ఒకరికి అప్పగిస్తే.. రెండో వర్గం తాగు నీటి మోటారుకు తాళం కప్పను పగలుకొట్టారన్నారు. దీంతో పూర్తిగా తాగు నీరు సరఫరా నిలిపివేశామన్నారు. ఈ సమస్యను రాష్ట్ర మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకు వెళితే.. మరో తాగు నీటి పథకం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసే విధంగా అధికారులను ఆదేశించారు.



మరమ్మతులకు నోచుకోని తాగు నీటి పథకం

వీఆర్‌ఏలకు పదోన్నతి కల్పించాలని మంత్రికి వినతి

నాతవరం, జనవరి1: రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర డైరెక్ట్ రిక్రూట్ వీఆర్‌ఏల సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎ.శ్రీధర్ ఆర్‌అండ్‌బీశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ పోస్టుల ఖాళీలను భర్తీచేయాలన్నారు. 2012-14లో రాష్ట్రవ్యాప్తంగా ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 4,600 మంది వీఆర్‌ఏలు నియమితులయ్యారన్నారు. వీరిలో చాలామందికి కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు విద్యార్హతలు ఉన్నాయని, వీరికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం కోశాధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అయ్యన్నకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

తంగేడు రాజుల కటౌట్‌లు చించివేత

నాతవరం, జనవరి 1 : నాతవరంలో రెండురోజుల క్రితం మాజీ మంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు బంధువులు రాజాసాగి నారాయణమూర్తిరాజు, దత్తుడు ఏర్పాటుచేసిన కటౌట్‌లను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. నాతవరం ఆర్టీసీ బస్టాండ్‌లోనూ, నాతవరం కో-ఆపరేటివ్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన కటౌట్లను చించివేయడంపై అభిమానులు కలత చెందుతున్నారు. డిసెంబర్ 31న రాత్రి మందు బాబులంతా సూర్యనారాయణరాజు ఫొటోలతో ఉన్న కటౌట్‌లు చించినవారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



నాతవరంలో చించేసిన రాజాసాగి కుటుంబీకుల కటౌట్‌లు

గతుకుల రోడ్డుతో అవే అవస్థలు

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు



శిథిలావస్థకు చిట్టంపాడు-జోగంపేట రోడ్డు

గొలుగొండ, జనవరి 1: జోగంపేట నుంచి చిట్టంపాడు గ్రామాలకు వెళ్లే రోడ్డు గతుకులమయంగా తయారవడంతో అనే అవస్థలు పడుతున్నామని వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో జోగంపేట నుంచి ఉగ్గంపేట వయా కొయ్యూరు మండలం చిట్టంపాడు మీదుగా డౌనూరు వెళ్లేందుకు ఐదేళ్ల క్రితం రైడ్ పథకంలో ఏర్పాట్లు చేసింది. రెండేళ్లుగా తాగునీటికి రోడ్డు గతుకులమయంగా మారింది. ఆ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు ప్రయాణించాలంటే సాగించాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం



పెద్దబొడ్డేపల్లిలో చంద్రన్న కానుకలు తీసుకువెళుతున్న మహిళ

చంద్రన్న కానుకల పంపిణీ ప్రారంభం

నర్సీపట్నం అర్బన్, జనవరి 1: నర్సీపట్నం మున్సిపాలిటీ, మండల పరిధిలోని రేషన్‌షాపులలో సోమవారం నుంచి చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ ప్రారంభమైంది. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి రూ.226 విలువ చేసే కిలో గోధుమపిండి, అర కిలో కందిపప్పు, శనగపప్పు, బెల్లం, పామాయిల్, వంద గ్రాముల నెయ్యిలను ప్రభుత్వం ఉచితంగా అందజేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేడు మంత్రి అయ్యన్న పర్యటన

నాతవరం, జనవరి 1: మండలంలోని డి.యర్రవరంలో మంగళవారంరాష్ట్ర ఆర్‌అండ్‌బీశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు పర్యటిస్తారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. వల్లాపేట, ఎం.బెన్నవరం, మర్రిపాలెం పంచాయతీలలో జరిగే జన్మభూమి గ్రామసభల్లో పాల్గొంటారన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తేవాలని కోరారు.

సమాచారంతో టీచర్లు సిద్ధంగా ఉండాలి

నాతవరం, జనవరి 1: జన్మభూమి కార్యక్రమానికి ఆయా పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఎంఈవో అమృత్‌కుమార్ కోరారు. సోమవారం ఆయన ఎంఆర్సీ భవనంలో హెచ్‌ఎంలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించి జన్మభూమికి వచ్చే అధికారులకు ఏ సమాచారం అడిగినా ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

కొందరికే సేవాభావం

నాతవరం, జనవరి 1: డబ్బు చాలామంది దగ్గర ఉన్నప్పటికీ సేవాభావం కొందరికే ఉంటుందని క్రీస్తు సంఘం చర్చి ఫాదర్ నానిబాబు అన్నారు. సోమవారం నాతవరంలో తూతిక రమణ అనే వ్యక్తి తన తల్లి గంగయ్యమ్మ జ్ఞాపకార్థం అందజేసిన దుప్పట్లను పాస్టర్ 20 మంది పేదలకు పంపిణీ చేశారు.

సినిమా గైడ్

శ్రీకన్య - ఎంసీఏ
కన్య - జమాంజీ-2
కన్యమినీ -ప్రాజెక్ట్‌జెడ్
సాయిశ్రీకన్య - ఒక్క క్షణం
రాజుమూవీమ్యాక్స్ -హలో
బంగార్రాజు - 2కంట్రీస్

చంద్రన్న కానుకలు సద్వినియోగం చేసుకోవాలి

పాయకరావుపేట, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చంద్రన్న కానుకలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని పాల్తేరు సర్పంచ్ కడింపల్లి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం గ్రామంలో చంద్రన్న కానుకల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్‌తోపాటు ఎంపీటీసీ సభ్యుడు దాసరి అప్పారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకటరమణ, జన్మభూమి కమిటీ సభ్యురాలు కట్టా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మాసాహెబ్‌పేటలో కూడా పంపిణీ చేశారు.

జన్మభూమి షెడ్యూల్‌లో మార్పులు

కోటవురట్ల, జనవరి1: మండలంలో ఐదో విడత జన్మభూమి గ్రామసభలు మంగళవారం ప్రారంభంకానున్నాయి. వీటి కోసం అధికారులు ప్రకటించి షెడ్యూల్ మార్పులు చేశారు. మంగళవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకూ జన్మభూమి సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.కల్యాణి తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2న అన్నవరం, చినబొడ్డేపల్లి, 3న నీలిగుంట, బోడపాలెం, బీకేపల్లి, రామచంద్రపాలెం, 4న లింగాపురం, తంగేడు, పీకేపల్లి, ఆక్సాహెబ్‌పేట, 5న పందూరు, జల్లూరు, సుంకపూర్, 6న గొట్టివాడ, చౌడువాడ, రామచంద్రపురం, 8న టి.జగ్గంపేట, యండపల్లి, కోటవురట్ల, 9న కె.వెంకటాపురం, కొడవటిపూడి, పాములవాక, 10న కైలాసపట్నం, రాజుపేట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. మండల స్థాయి అధికారులు రెండు బృందాలుగా నిర్వహిస్తారని తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రజలను ఆమె కోరారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

గుంటపల్లి(పాయకరావుపేట), జనవరి 1: మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం బ్యాడ్జీలు, గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సీహెచ్.బి.రమణమూర్తి మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పుత్రేవు శ్రీనివాస్, రావాడ చిరంజీవి, డ్రాయింగ్ టీచర్ గోవిందు తదితరులు రూ.12వేల సాయంతో కొనుగోలు చేసిన బ్యాడ్జీలు, గుర్తింపు కార్డులను పాఠశాలలోని 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపాద సత్యనారాయణమూర్తి, ఎస్.వి.శాస్త్రి, వి.ఎస్.ఆర్.డి.ప్రసాద్, నానాజీ, రవిబాబు, యోహాన్, ఉమాదేవి, పద్మావతి, శ్యామ్, దొర, రాజు, భాస్కర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాల్సిన బాధ్యత కార్యదర్శులదే

» ఎంపీడీఓ ఉమామహేవ్వరరావు

నక్కపల్లి, జనవరి1 : జన్మభూమి -మా ఊరు సభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై వుందని ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, జన్మభూమి సభల నిర్వహించాల్సిన తీరుపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో జన్మభూమి సభలకు అందరూ హాజరయ్యేలా ముందుగానే సమాచారం చెప్పాలన్నారు. సీఎం లైవ్ ప్రోగ్రామ్ అందరూ తిలకించేలా ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేయాలన్నారు. రోజుకో అంశంపై జన్మభూమి సభ వుంటుందన్నారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ పీఎస్ కుమార్, ఎంఈవో డీవీడీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సీతామహలక్ష్మి, నాగ ప్రభు, రజనిపాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు ఎట్టకేలకు సొంత గూడు

» నేడు నక్కపల్లిలో కొత్త భవనం ప్రారంభం

నక్కపల్లి, జనవరి1 : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి ఎట్టకేలకు సొంత భవనం సమకూరింది. మంగళవారం నక్కపల్లిలో రూ.53 లక్షలతో నిర్మించిన ఐసీడీఎస్ భవనాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభించనున్నారు. రెండున్నర దశాబ్దాల నుంచి అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ కొత్త భవనంలోకి మారనుంది. నక్కపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలా పరిధిలో 227 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇప్పటి వరకు భవనం లేకపోవడంతో ఐసీడీఎస్ సిబ్బందితోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు ఇబ్బందులు పడేవారు. ప్రతినెలా నిర్వహించే సమావేశాలకు ఎన్నో అవస్థలు పడేవారు. గత ఏడాది భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. నక్కపల్లి జాతీయ రహదారికి ఆనుకుని వున్న వారపుసంత వద్ద అన్నిసదుపాయాలతో కొత్త భవనాన్ని నిర్మించారు. సీడీపీవో కార్యాలయం, అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశ మందిరంతో పాటు, ఇతర గదులను కూడా నిర్మించారు. నక్కపల్లిలో కొత్తగా నిర్మించిన ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కొత్త భవనాన్ని మంగళవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.


నూతనంగా నిర్మించిన భవనం

మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

» సభస్థలాన్ని ప్రత్యేక అధికారిణి పుష్పవాణి పరిశీలన

నక్కపల్లి, జనవరి1 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించేందుకు ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు పర్యటన ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత పర్యవేక్షణలో సభా ఏర్పాట్లు చేపట్టారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, అధికారులు తరలిరానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు విశాలమైన సభావేదికను నిర్మిస్తున్నారు. పలు ప్రభుత్వశాఖలకు సంబంధించి స్టాల్స్‌ను కూడా మైదానంలో ఏర్పాటు చేస్తున్నారు. చాలా కాలం తర్వాత ఆయన మంత్రి హోదాలో నక్కపల్లి వస్తుండడంతో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని అటు అధికారులు, ఇటు టీడీపీ శ్రేణులు శ్రమిసున్నారు. సోమవారం నియోజకవర్గం ప్రత్యేకాధికారిణి పుష్పవాణి, ఎంపీడీవో పిడుగు ఉమా మహేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ పీఎస్ కుమార్, ఉపాధి పథకం ఏపీవో నానిబాబు,మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, టీడీపీ మండలశాఖ మాజీ అధ్యక్షుడు దేవవరపు శివ ఏర్పాట్లు పరిశీలించారు.


వేదిక ఏర్పాట్లు పరిశీలిస్తున్న పుష్పవాణి,

'పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి'

పాయకరావుపేట, జనవరి 1: పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. సోమవారం పాయకరావుపేట ఆయన స్వగృహంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 18 మంది ముస్లిం విద్యార్థులకు దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశారు. సుమారు 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజరపు సూరిబాబు, పెంకే శ్రీను, అక్కిరెడ్డి వరహాలు, యల్లపు నూకరాజు, కె.హరిబాబు, బళ్ళ దొంగబాబు, ఐ.ఎన్.మూర్తి, చంటి పాల్గొన్నారు.




ఉపమాకలో భక్తుల రద్దీ

ఆలయాలు కిటకిట

నక్కపల్లి, జనవరి1 : కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలు సోమవారం కిటకిటలాడాయి. మండలంలోని ప్రసిద్ధ చెందిన ఉపమాక క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానం, శివాలయాలను భక్తులు దర్శించుకున్నారు. కొత్త సంవత్సరం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నక్కపల్లి దుర్గాదేవి ఆలయం, చినదొడ్డిగల్లు సాయిబాబ, రామాలయం, గొడిచెర్ల శివాలయం, ఉద్దండపురంఆంజనేయస్వామి ఆలయం, రామాలయాలు భక్తుల తాకిడితో కళకళలాడాయి.



నర్సీపట్నంలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడికి, అనకాపల్లిలో ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు చెబుతున్న పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత

వాహనాల తనిఖీలు

కోటవురట్ల, జనవరి1: కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా వాహనాలను పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపరాదు అంటూ పోలీసులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి మూడు గంటల వరకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్రవాహనాలు నుంచి కారుల వరకు తనిఖీలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మందుబాబు అప్రమత్తం కావడంతో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

వార్తలు


చీరలు అందజేస్తున్న తాతబాబు

పేదలకు చీరల పంపిణీ

సారిపల్లివానిపాలెం(నక్కపల్లి), జనవరి 1 : మండలంలోని సారిపల్లివానిపాలెం ఏసు ప్రార్థనా మందిరంలో 50 మంది మహిళలకు ఆ గ్రామ పెద్ద, నక్కపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ యలమంచిలి తాతబాబు పంపిణీ చేశారు. నిరుపేదలకు సహాయం చేయాలన్న ఆలోచనతో తన సొంత డబ్బులతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఫాస్టర్ పి.కిరణ్‌కుమార్, వైసీపీ నాయకుడు శీరం నర్సింహమూర్తి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజారమేష్, కాసుబాబు, జోగ అప్పారావు, యలమంచిలి మణికంఠయాదవ్, దేవర దుర్గారావు, కిల్లాడ దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలండర్ ఆవిష్కరణ

నక్కపల్లి, జనవరి1 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఎంఈవో డీవీడీ ప్రసాద్, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు తోడపు వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి ప్రగడ శివాజీ, జిల్లా కౌన్సిలర్ డీవీ సన్యాసిరావు, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజీబాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సాంబరాజు, రమేష్, ప్రసాద్, సత్యనారాయణ, నూకరాజు, నాగేశ్వరరావు, వీసీహెచ్ రమణ పాల్గొన్నారు.

కోటవురట్లలో...


కాలండర్ ఆవిష్కరిస్తున్న కాశీనాయుడు

కోటవురట్ల, జనవరి1: ఏపీటీఎఫ్ క్యాలండర్‌ను టీడీపీ మండలాధ్యక్షుడు లాలం కాశీనాయుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగీత్‌రాజ్, లచ్చిబాబు, సత్తిబాబు, సాంబ, జేవీ ప్రసాద్, ఆర్.ప్రసన్నకుమార్, జాన్, కృష్ణ తదరులు పాల్గొన్నారు. పీఆర్‌టీయూ క్యాలండర్‌ను మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారి కృష్ణ, అబ్దుల్లా, ఆర్.ప్రతాప్‌కుమార్, డేవిడ్, రాజు పాల్గొన్నారు.

సినిమా గైడ్

గౌతమ్ : టు కంట్రీస్
సూర్యమహల్: ఒక్క క్షణం
సాయిమహల్: హలో
లక్ష్మీ ఏసీ థియేటర్ : ఎంసీఏ

ఎలమంచిలి నియోజకవర్గం

పేదలను ఆదుకోవడమే క్రీస్తు సందేశం

మోసయ్యపేట (అచ్యుతాపురం), జనవరి 1: పేదలను ఆదుకోవడమే క్రీస్తు సందేశమని మోసయ్యపేటలోని ఫిలదెల్ఫియా చర్చ్ ఫాదర్ ప్రభాకరరావు అన్నారు. సోమవారం ఆయన పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకోవడం వంటి విలువలతో కూడిన బోధనలు చేయడం వల్లే దైవత్వం లభిస్తుందని ఏసుక్రీస్తు బోధించారన్నారు.


డీసీసీబీ చైర్మన్ సుకుమారవర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం


జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం


వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం


విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలియజేస్తున్న మునగపాక నాయకులు

ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

ఎలమంచిలి, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను ఎలమంచిలి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోను ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆనందించారు. స్నేహితులు, బంధువుల మధ్య ఈ వేడుకలను కేక్ కట్ చేసి ఈ ఏడాదిలో అంతా మంచి చేకూరాలని కోరారు. పలు కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సమష్టిగా జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున అభిమానులు నేతలు, ఉన్నతాధికారులకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును పార్టీ మండల అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవి, సర్పంచ్ లోవరాజు, పలువురు నేతలు, కాపు, తూర్పు కాపు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావును స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను తదితర నేతలతో పాటు, ఏఎంసీ డైరెక్టర్ మునగపాక నానాజీ, సుందరపు బాబ్జీ, కాంట్రాక్టర్ దౌలూరి పెంటయ్య, పలువురు కౌన్సిలర్లు, కార్యకర్తలు కలిశారు. టీడీపీ నేత సుందరపు విజయ్‌కుమార్‌ను సర్పంచ్ లవుడు లోవరాజు, బొద్దపు శ్రీను, అన్నం బాబ్జీ, చిట్టిబాబు, తదితర నేతలంతా కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును పలువురు నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సుందరపు విజయ్‌కుమార్‌తో వేర్వేరుగా మండల పరిషత్ ముఖ్య సలహాదారుడు కొలుకులూరి విజయ్‌బాబు తదితరులంతా ఉన్నారు. అలాగే చైర్‌పర్సన్ రమాకుమారిని, కమిషనర్ వేగి సత్యన్నారాయణలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎలమంచిలి జడ్జిను బార్ అసోషియేషన్ ప్రతినిధులు, పలువురు న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సబ్‌రిజస్ట్రార్ సత్యన్నారాయణకు సిబ్బంది స్థానికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మండలంలో...

గ్రామాల్లోనూ నూతన సంవత్సర వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవిని, ఆత్మ చైర్మన్ కొలుకులూరి విజయ్‌బాబు, వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరావులను స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మునగపాకలో...

మునగపాక, జనవరి 1: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి నుంచి యువకులు ఉల్లాసంగా, ఉత్సాహంగా సందడి చేశారు. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్ చేశారు. మహిళలు తమ ఇంటి ముందు అందంగా రంగవల్లులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.


తులసీనగర్‌లో మేలు కొలుపు కార్యక్రమం చేస్తున్న భక్తులు, చైర్‌పర్సన్ రమాకుమారి


ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు

సోమవారం ఉదయం వృద్ధుల నుంచి చిన్నపిల్లల వరకు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆలయాలు, చర్చిలకు భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. కొత్తపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. పట్టణంలోని ఆంధ్రబాప్టిస్టు చర్చితో పాటు తదితర చర్చిలకు క్రైస్తవ సోదరులు చేరుకుని ప్రార్థనలు చేశారు.

నాయకులకు శుభాకాంక్షలు చెప్పడానికి పోటీ పడిన కార్యకర్తలు

మండలంలో గల మాజీ ఎంపీపీ ఆడారి మంజు, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌లను ఆయా పార్టీ వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని, భాస్కరరావు, డీసీసీబీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, మాజీ మంత్రులు కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, సుందరపు విజయ్‌కుమార్‌లకు శుభాకాంక్షలు చెప్పేందుకు తరలివెళ్లారు. ఆయా నాయకులను కలిసి తమ బృందాలతో శుభాకాంక్షలు తెలిపారు.

అచ్యుతాపురంలో...

అచ్యుతాపురం, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకరి కొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నంలో గల ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ, తెలుగుదేశం సీనియర్ నాయకుడు లాలం భాస్కరరావు ఇళ్లకు వెళ్లి మండలంలో గల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం రాత్రి ఎనిమిది గంటల నుంచి సోమవారం ఉదయం ఐదు గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుకున్న వారికి కఠిన శిక్షలుంటాయని పోలీసులు ప్రకటించడంతో అదివారం రాత్రి తొమ్మిది గంటల తరువాత రోడ్లపై ఎవరూ కనిపించలేదు. ఆదివారం రాత్రి 13 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ డి.దీనబంధు తెలిపారు. 13 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరుస్తామన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపిన మరో 30 మందిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.

నాయకులకు శుభాకాంక్షలు

అచ్యుతాపురం రూరల్, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్య నాయకులను ప్రసన్నం చేసుకోడానికి మండల నాయకులు పోటీ పడ్డారు. సోమవారం దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలపడానికి ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జడ్పీటీసీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు రాజాన రమేష్ కుమార్, మండల నాయకులు పీలా తులసీరాం, మామిడి శివ అప్పారావు, పిన్నమరాజు లక్ష్మీప్రసాద్, పందల శ్రీను తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ దంపతులను, డీసీసీబీ డైరెక్టర్ సుకుమారవర్మలకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల్లో న్యూ ఇయర్ సందడి

రాంబిల్లి, జనవరి 1 : న్యూ ఇయర్ సందర్భంగా గ్రామాల్లోని యువతీ యువకులు సందడి చేశారు. గ్రామాల్లో యువకులు గుంపులుగా చేరి ఆటపాటలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. అనంతరం కేక్‌లను కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ స్నేహితులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయాన్నే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.


ఎమ్మెల్యే పంచకర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు


విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సాంబ


విజయ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ లోవరాజు


ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న విజయ్‌బాబు

సంక్షిప్తం

ఏబీసీ చర్చి నూతన అధ్యక్షుడిగా కుమార్ ఎన్నిక

ఎలమంచిలి, జనవరి 1 : పట్టణంలో సుమారు 106 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆంధ్ర సెంటినరీ బాప్టిస్టు చర్చి నూతన అధ్యక్షుడిగా టిడిఎస్.కుమార్ ఎంపికైనట్టు తెలిపారు. సంఘ కోశాధికారిగా జి.రమేష్, సంఘ కార్యదర్శిగా జి.డి.రాజశేఖర్‌లు ఎంపికైనట్టు తెలిపారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

మునగపాక, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గల చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఉదయం నుంచి ప్రార్థనలు చేసి మధ్యాహ్నం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. మునగపాక, నాగులాపల్లి, ఉమ్మలాడ, పాటిపల్లి, గణపర్తి, టి.సిరసపల్లి, మెలిపాక, అరబుపాలెం తదితర గ్రామాల్లో గల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

విద్యతోనే వికాసం


సమావేశంలో మాట్లాడుతున్న మహర్షిసాగర్

మోసయ్యపేట(అచ్యుతాపురం),జనవరి 1: విద్యతోనే జీవితంలో వికాసం లభిస్తుందని హైదరాబాద్‌కి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షిసాగర్ అన్నారు. మోసయ్యపేటలో గల కస్తూర్బాగాంధీ పాఠశాలలో సోమవారం విద్యావికాసంపై ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కన్నా బాలికల్లో విద్యాశాతం పెరిగిందన్నారు. ప్రభుత్వం బాలికల విద్యకు ప్రోత్సాహాన్నిఅందిస్తోందన్నారు.

నేటి నుంచి జన్మభూమి

ఎలమంచిలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఏర్పాట్లు చేసినట్టు కమిషనర్ వేగి సత్యన్నారాయణ తెలిపారు. మున్సిపాలిటీలో మంగళవారం కొత్తపాలెం, పట్టణంలోని పాతవీధి, రామ్‌నగర్ కాలనీల్లో నిర్వహిస్తారని తెలిపారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురం జనవరి 1: మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమాలు జరగనున్నాయి.2న వెదురువాడ, చోడపల్లి, మార్టూరు, 3న జంగులూరు, దిబ్బపాలెం, అచ్యుతాపురం, 4న ఆవసోమవరం, మడుతూరు, 5న ఇరువాడ, హరిపాలెం, దొప్పెర్ల, 6న తిమ్మరాజుపేట, భోగాపురం, కొండకర్ల: 7న నునపర్తి, తంతడి, దోసూరు, 8న జగ్గన్నపేట, ఖాజీపాలెం, పెదపాడు, 9న ఎర్రవరం, ఉప్పవరం, ఎంజేపురం, 10న చిప్పాడ, దుప్పితూరు, పూడిమడకల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయి.

పేద మహిళలకు చీరల పంపిణీ

అనకాపల్లి టౌన్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా కొణతాల సుబ్రహ్మణ్యం ఘాట్‌లో నిరుపేదలకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొణతాల అభిమానులు పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం


కొణతాలకు అభిమానుల శుభాకాంక్షలు


మాజీ మంత్రి దాడికి గజమాలతో సత్కారం


ఎంపీకి బెల్లం అందిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్


చినరాజప్పకు నాగజగదీశ్వరరావు శుభాకాంక్షలు

శుభాకాంక్షలు

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
అనకాపల్లి, కశింకోటల్లో సందడి
ప్రజాప్రతినిధులకు సత్కారాలు

అనకాపల్లిటౌన్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలు సోమవారం పట్టణంలో అంబరాన్నంటాయి. ముఖ్యంగా గవరపాలెంలో పండగ వాతావరణం నెలకొంది. నూకాంబిక ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, సంతబయలులోని ఇంటి వద్ద మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తోటాడకు వెళ్లే రోడ్డులో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణలు ఈ వేడుకలు జరుపుకోవడంతో పాటు గవరపాలేనికి సమీపంలో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు వేడుకలు నిర్వహించుకోవడంతో ఆయా ప్రాంతాలు కోలాహలంగా మారాయి. ఎంపీ శ్రీనివాసరావు కేక్ కట్‌చేశారు. జీవీఎంసీ, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ విభాగం, ఆర్టీవో విభాగం అధికారులతో పాటు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తరలివచ్చి ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో నాయకులు పలకా సత్యనారాయణ, ముత్తంశెట్టి మహేష్, తాడి రామకృష్ణ, గుత్తా ప్రభాకర్ చౌదరి, తాకాశి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావును ఆయన నివాసంలో కలిసి బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు కోలపర్తి శ్రీను నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఇదిలావుండగా, ఎమ్మెల్యే పీలా తన సతీమణి విజయలక్ష్మితో నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈపీడీసీఎల్, రెవెన్యూ, ఎక్సైజ్, పోలీసు, జీవీఎంసీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, నియోజకవర్గంలోని ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల వెంకటరావు, కోట్ని రామకృష్ణ, మళ్ల సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సంతబయలులోని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు నివాసానికి కూడా నియోజకవర్గం నలుమూలల నుంచి అధికసంఖ్యలో అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకుడు కోటిపల్లి శ్రీను, మాజీ మంత్రి దాడి వీరభద్రరావును సత్కరించారు. అక్కడే ఉన్న దాడి తనయుడు, డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్‌ను కోటిపల్లి జేజిబాబు కుటుంబసభ్యులు సత్కరించారు. సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు జిల్లా నలుమూలల నుంచి అధికసంఖ్యలో అభిమానులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.విజయ్‌కుమార్, మలసాల కిశోర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడే ఉన్న వర్తకసంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణకు కూడా పలువురు నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. పార్కు సెంటర్‌లో నివాసముంటున్న తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు నివాసానికి కూడా పలువురు నాయకులు, కార్యకర్తలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ పట్టణశాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.


వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పీలా

ఎంపీకి ఎమ్మెల్యే అనిత శుభాకాంక్షలు

ఎంపీ ముత్తంశెట్టికి పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఇక్కడికి వచ్చి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

హోంమంత్రికి నాగజగదీష్ శుభాకాంక్షలు

హోం మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి చినరాజప్పకు సోమవారం సాయంత్రం టీడీపీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులతో ఆయన కాకినాడ వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.


అనకాపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ ముత్తంశెట్టి

అనకాపల్లి : పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎ.జాన్ మోహన్‌దాస్, సీహెచ్.సత్యానందంల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

నెహ్రూచౌక్ : స్థానిక బర్మాకాలనీ మన్నా చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ సుశీల్‌కుమార్ కేకు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మన్నా హోలీయూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

తుమ్మపాల : ఇక్కడి ఇందిరా కాలనీలోని బెత్లహేమ్ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ సుధాకర్ పేదలకు చీరలు పంపిణీ చేశారు. సునీత, ఇస్సాకో, ప్రేమ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో సంబరాలు

అనకాపల్లి రూరల్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తమ ఇంటి ముందు ఆదివారం రాత్రి అందమైన రంగవల్లులు వేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. అర్ధరాత్రి 12 గంటలకు యువత కేరింతలు కొడుతూ సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

అనకాపల్లి : పట్టణ పోలీసులకు వైసీపీ నాయకులు సోమవారం సాయంత్రం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ఎస్.విద్యాసాగర్, ఎస్ఐలు శ్రీనివాసరావు, సూర్య ప్రకాశరావులను పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

ఎంపీపీ, జడ్పీటీసీలకు పుష్పగుచ్ఛాలు


జడ్పీటీసీ కాసులమ్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కశింకోట : ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మలసాల కాసులమ్మలకు సోమవారం పెద్ద సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు బొకేలు, మిఠాయిలతో వచ్చి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఇక్కడ్నుంచి అనకాపల్లికి వెళ్లి ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పీలా, మాజీ మంత్రులు దాడి, కొణతాలలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, ఏఎంసీ చైర్మన్ కాయల మురళి, టీడీపీనాయకులు వేగి గోపీకృష్ణ, పంచదార్ల సూరిబాబు, కొణతాల వర్గీయులు మలసాల కిశోర్, చిన్ని వల్లభనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



శివాలయంలో విబూది పూజలు

కశింకోట : ఇక్కడి శివాలయంలో సోమవారం రాత్రి విబూది పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రంలో శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన విబూదితో పూజలు చేశారు. పూజారి వెలువలపల్లి శంకరం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే, ధనుర్మాసోత్సవాల్లో భాగంగా కశింకోట శ్రీనివాసధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకుడు రేజేటి చరణ్ మాట్లాడుతూ ధనుర్మాసంలో స్వామిని ఆరాధించడం వల్ల భక్తులకు సకల శుభాలు కలుగుతాయని వివరించారు.

కొత్తపేటలో చెత్త సమస్య

తుమ్మపాల : ఇక్కడి కొత్తపేటవీధిని చెత్త సమస్య వేధిస్తోంది. ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలు పూడుకుపోవడంతో పలుచోట్ల మురుగు రోడ్డుపైకి చేరుతోందన్నారు. అలాగే, మంచినీటి పైపులైను లీకవుతుండడంతో నీరు వృథాగా పోతోందని వాపోతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే ఈ సమస్యలపై స్పందించాల్సిందిగా కోరుతున్నారు.


రోడ్డుపై చెత్త (అంతర చిత్రం) రోడ్డు పైకి చేరిన మురుగు